204002

UNIVERSAL
LIBRARY
OU_204002
UNIVERSAL
LIBRARY

OUP—901—26-3-70—5,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. 728 Accession No.

Author

Title

This book should be returned on or before the date last marked below.

రెండవభాగము.

గ్రంథకర్తలు.

శేషాద్రి రమణకవులు,

శతావధానులు.

పబ్లిషర్సు:

వేంకటరామ్ అండ్ కో.,

హెడ్డాఫీసు:—ఏలూరు.

1931.

సర్వస్వామ్య సంకలితము.] [వెల 0—12—0.

ఏలూరు

వేంకటరామ్ కంపెనీవారి

రామా పవర్ ప్రెస్సునందు

ఈచూర వేంకట్రావుచే

ముద్రింపఁబడియె.

విషయసూచిక

1. మాధవవర్మ
2. విష్ణువర్ధనుఁడు
3. రుద్రదేవ చక్రవర్తి
4. కన్నమదాసుఁడు
5. వేమారెడ్డి
6. హరిహరరాయలు—బుక్కరాయలు,
7. అనపోతనాయఁడు
8. సాళ్వ నరసింహరాజు.
9. సోమనాద్రిరెడ్డి
10. విజయరామరాజు

తొలిపలుకు.

శ్రీ శేషాద్రిరమణకవులు రచియించిన ఆంధ్రవీరుల చరిత్రమును జూచితిమి. అటువంటి సుప్రసిద్ధ కవీశ్వరులు వ్రాసిన గ్రంథములకు పీఠిక వ్రాయు నధికారము మాకేమాత్రమును లేదు. నిరర్గళధారగ వారు బాడించు చరితావాహిని తరతరములబాలురకు బాలికలకు జ్ఞానప్రదాయిని యగుగాక యని పరమేశ్వరుని ప్రార్థింతుము. ఆంధ్రదేశ చరిత్రమును గథలమూలముగ బాలకులకు సుబోధమగునట్లు గావింపనెంచిన యుద్యమమెంతయు శ్లాఘనీయము. అట్టియుద్యమమును సాగించుటకు దోడ్పడినందులకు వేంకటరామ్ కంపెనీవారిని యాంధ్రదేశమెన్నటికిని మఱువలేదు. మనవారికి ఆత్మచరిత్ర జ్ఞాన మత్యల్పముగ నున్నది. ఇప్పటి S.S.L.C. చదువులో హిందూదేశచరిత్ర పఠనమునకు ఆంధ్రచరిత్ర పఠనమునకు వలయునంత యవకాశము లేదు. మన చరిత్రజ్ఞానము లేకుండ B.A. పరీక్షలో నుత్తీర్ణులగుటకు వీలు లేర్పడి యున్నవి. ఇట్టి సందర్భమున మనచరిత్రకు సంబంధించిన కథల చదివియైన దానిజ్ఞానమును సంపాదించ గలుగుటకు ఈలాటిపుస్తకము లాధారములు కాగలవు. ఇవి IV, V & V1 ఫారములలో Non-detailed పఠనీయగ్రంథములుగ నేర్పఱచుట కెంతయు ననుకూలములుగ నున్నవి. వీనిని పాఠశాలలప్రధానోపాధ్యాయులు, S.S.L.C, Board వారు నామోదించి కవుల యుద్యమమును కంపెనీవారియుత్సాహమును సాగింతురుగాతమని యెంచుచున్నాము.

హిందూహైస్కూలు,
బందరు,
1927.

వారణాసి శ్రీనివాసరావు,
ఎం. ఏ. (ఆనర్సు) ఎల్. టి.

పీఠిక.

సుహృదయులారా !

ఆంధ్రవీరు లను పేరుతోఁ జరిత్రవిషయికమగు వీర కథలతోఁ బ్రథమ భాగము కొన్ని మాసముల క్రిందటఁ బ్రచురించి యుంటిమి. విద్యాభిమానులా గ్రంథమును మిగుల నాదరించి సదభిప్రాయముల నొసంగిరి. భాషావిదులగు నుపాధ్యాయులు మా యుద్యమమునెడ నభిమానించి యున్నత తరగతులకుఁ బఠనీయ గ్రంథముగా నేర్పఱచి మా కెంతయుఁ దోడ్పడిరి. ప్రజాభిమానమును గుర్తించి యీ రెండవభాగమును గూడ నుత్సాహముతోఁ బ్రచురింపఁ గలిగితిమి.

సాధారణముగాఁ జరిత్రగ్రంథములందుఁ జిరకాలము విశాలరాజ్య మేలిన రాజులచరిత్రములె విపులముగాఁ గానవచ్చుచుండును. రాజుల చరిత్రముతోఁ బాటు రాజ్యస్థాపకుల చరిత్రము గూడ మనకుఁ బఠనీయము గాన నీరెండవభాగమున రాజ్యస్థాపకుల చరిత్రమునకె యుచితస్థాన మొసంగితిమి. ఆంధ్రరాజుల చరిత్రము చాలవఱకగమ్యముగా నున్నది. పురాణగ్రంథములందలి యాంధ్రరాజవంశములకుఁ జరిత్రములందలి యాంధ్రరాజులకు సంబంధములు కలుపఁబడుటకుఁ దీవ్రయత్నములు జరుగుచున్నవి. ఆంధ్రవాఙ్మయమునందును శాసనలిపియందును, పూర్వచరిత్రములందును అపూర్వాంశములు పరిశోధకులు కనిపెట్టుచున్నారు. ప్రత్యేక వ్యక్తిత్వము

నిలువఁబెట్టుకొనుటకు సహస్రభంగుల సర్వతోముఖముల ఆంధ్రులు యత్నించుచున్నారు. ఈ శుభావసరమునఁ గళాశాలలందును ఉన్నత తరగతులందును జదువుకొను బాలుర కాంధ్రదేశాభిమానము ఆంధ్రభాషాభిమానము గావించుట కుపకరించుననియే యీ చరిత్రగ్రంథములు వ్రాయ నారంభించితిమి. ప్రమాణ గ్రంథముల నుండియు శాసనముల నుండియు నిందుదాహరింపఁబడిన వీరచరిత్రములకు విషయసంగ్రహణము గావించితిమి. మొదటినుండి మే మభిమానముతోఁ జేయు పరిశోధనము శాసనపఠనము గూడ నీ గ్రంథరచనమున కెంతయు సహాయకారి యయ్యెను. కాకతీయ రుద్రదేవుఁడు, అనపోతనాయఁడు, సోమనాద్రిరెడ్డి మున్నగు వీరుల చరిత్రములకు వలయుఁ జరిత్రాంశములు కొన్ని మేము చేయుచున్న నిజామురాష్ట్ర పరిశోధనమున లభించినవి. రెడ్డిరాణీ పత్రికలో శ్రీ సురపురపు ప్రతాపరెడ్డి బి.ఎ., బి.ఎల్., గారు వ్రాసిన సోమనాద్రి యను విలువగల వ్యాసమునందలి భావములు కొన్ని యిందలి సోమనాద్రి చరిత్రమునందుఁ జేర్చితిమి గాన వారికిఁ బ్రత్యేకించి కృతజ్ఞతఁ దెలుపుకొనుట యవసరము. దేశ మిపుడు పంచమ సంఘము నాదరించుచున్నది. అస్పృశ్యతానివారణమునకు, పంచమోద్ధరణమునకు మిగులఁ బాటుపడుచున్నది. పూర్వము పంచమ సోదరులొందిన యభ్యున్నతికిఁ దార్కాణముగా నిందుఁ బలనాటి వీరులలోఁ బేరొందిన కన్నమనాయని చరిత్రమును సేకరించి యీ గ్రంథమునందుఁ జేర్చితిమి.

ఆంధ్రుల పూర్వ చరిత్ర మగాధముగా నున్నది. ఉన్నంతలో నసమగ్రభాగములు మెందు. కథారూపముగా నభిరుచితోఁ బఠింప వీలగు నాదర్శ పురుషుల జీవితసారముల నీ గ్రంథమున జతపరచితిమి. ప్రథమభాగమువలె నీ ద్వితీయ భాగముగూడఁ బ్రజాదరణపాత్ర మయ్యెనేని మేము ధన్యులము. ద్వితీయ ముద్రణము నాఁటి కిందలి దోసఁగు లున్న సవరించుకొని నిర్దుష్టము గావించు కొందుము. ప్రకృతము దేశసేవగావించు విజయనగరము, గద్వాల, వెంకటగిరి, బొబ్బిలి, పిఠాపురము, మున్నగు సంస్థానములకు స్థాపకులగు రాజుల చరిత్రముగూడ నిందు సేకరించితిమి. విజయరామరాజు స్వతంత్రాభిరతులగు విజయనగర రాజులలోఁ గడమవాఁడు. ఈయన కార్యదీక్ష, స్వాతంత్ర్యతృష్ణ నిరుపమానములు. అనపోతనాయఁడు వేంకటగిరి, పిఠాపురము, జటప్రోలు, మైలవరము, బొబ్బిలి సంస్థానముల మూలపురుషుఁడు. ఈమహావీరుని జీవిత ముద్రేకకరముగ నుత్సాహకరముగా నుండును. గద్వాల సామ్రాజ్య నిర్మాతయగు సోమనాద్రి యవనరాజులకుఁ బ్రబలప్రత్యర్థి; స్వాతంత్ర్యము కాపాడుకొని దేశీయకళలఁ బోషించిన వీరచూడామణి. ఈ గ్రంథమునం దుదాహరింపఁ బడిన పదిమంది వీరులలో నీమువ్వురి రాజ్యములు మాత్రము నేఁటి కాంధ్రజాతీయతకు దృష్టాంతముగ నిలిచియున్నవి. మిగిలిన యేడ్వురచరిత్రము కేవల చరిత్ర శరణ్యముగా నున్నది.

కొలఁదికాలములో మూఁడవ భాగముకూడఁ బ్రచురింపనున్నారము. అందుఁ బెద్దాపురము, వనపర్తి, ఆత్మకూరు, బొబ్బిలి మున్నగు రాజ్యములను బాలించిన పూర్వరాజుల చరిత్రములు వ్రాయఁదలంచితిమి. ఆంధ్రవీరులకు సవిమర్శమగు తొలిపలుకు వ్రాసి గ్రంథప్రశస్తికిఁ గారకులైన బందరు హిందూహైస్కూలు ప్రధానోపాధ్యాయులగు బ్రహ్మశ్రీ వారణాసి శ్రీనివాసరావు పంతులు ఎం. ఏ., ఎల్. టి., గారియెడఁ గృతజ్ఞులము.

ఈ గ్రంథమును వ్రాయుటలో మమ్ము మిగులఁ బ్రోత్సహించుటయెగాక ముద్రించి యచిరకాలమున వ్యాప్తికి దెచ్చిన వేంకటరాం అండ్ కో, బెజవాడవారు కృతజ్ఞతాపాత్రులు.

నందిగామ,
1—8—1917.

ఇట్లు భాషాసేవకులు
శేషాద్రి రమణకవులు,
శతావధానులు.

ఆంధ్రవీరులు.

(రెండవభాగము)

మాధవవర్మ.

మాధవవర్మ యను రాజన్యుఁడు చంద్రవంశమున జనించి యనేక వీరకర్మములఁ గావించి సుప్రసిద్ధుఁడయ్యెను. ఇతఁడు చిరకాలముక్రింద నున్నవాఁడగుట చేతను జరిత్రకారుల కితని జీవితము నన్వేషింప నాధారములు లేక పోవుటవలనను నేఁటివఱ కభేద్యముగ నున్నది. ఈతని జీవితము గ్రహింపవలయు ననినచో స్థానికచరిత్రములు తక్క నితరాధారములు కానరావు.

మాధవవర్మ జీవిత చరిత్రమునకు సర్వవిధముల సంబంధించియుండు నాతనిజనకుని చరిత్రమును జ్ఞప్తికిఁ దెచ్చుకొనుట ప్రకృతము కాకపోదు. పురాణ ప్రసిద్ధములగు రాజవంశములలోఁ జంద్రవంశ మొకటి. ఆ వంశమున విజయపాలుఁడు జనించెను. ఇతఁడనేక ధర్మకార్యములు గావించి ప్రత్యర్థుల రాజ్యముల నార్జించి కందారమునఁ రాజ్యము జేయుచు మిగులఁ జేరు ప్రతిష్ఠలఁ గాంచెను. సోమరాజీతనికుమారుఁడు. ఇతఁడు పరాక్రమమున నాంధ్ర

రాజ్యాధినేతలకు సర్వవిధంబుల సాటివాఁడై ప్రత్యర్థుల ననేకుల జయించి రాజ్యము మిగుల నభివృద్ధిలోనికిఁ దెచ్చి కందారములో శత్రుజనాభేద్యముగ నొక గొప్ప కోటఁ గట్టించి తండ్రికాలముకంటెఁ దనకాలమున నైశ్వర్యము నభివృద్ధిలోనికిఁ గొనివచ్చి పరాక్రమైక జీవనుఁడై ధర్మ పరిపాలనము గావించుచుండెను. ఆంధ్ర దేశమునకుఁ జెందిన కొంత భూభాగము నీతఁడు నిరంకుశముగఁ బరిపాలించు చుండఁ దోడివారలకుఁ గన్నెఱ్ఱజనింపసాగెను. వీరవర్యుఁడగు సోమరాజు దైవమును దక్క తదన్యుని లెక్కసేయక పగ వాఁడను వాఁడు లేకుండఁ బరిపాలించు చుండెను.

సోమరాజునకు సామంతులుగ నున్న రాజులు కొంద ఱసూయాపరులై స్వతంత్రముగ వర్తింప నిచ్ఛగించి యా కాలమున బలవంతుఁడుగ నున్న కటక పరిపాలకు నాశ్రయించి సోమరాజుపైఁ గుట్రఁగట్టిరి. దురాశాపీడి తుఁడగు కటక పరిపాలకుఁడు క్రమ క్రమముగా మాటల తీయదనంబుచే సోమ భూపాలుని సామంతుల నందఱ లోఁగొని యంతఃకలహముల నభివృద్ధిఁ జేయుచుండెను. సోమరాజు కొంత కాలమునకుఁ గటకేశ్వరుని దురంత మును గ్రహించి సామంతుల నందఱ సామదానోపాయ ములచే లోఁగొని కటకేశ్వరుని వంచనోపాయములతో వంచించి యాతని విషయమునఁ గనుగలిగి మెలఁగు చుండెను. తనప్రయత్నము వ్యర్థమగుటచే నెటులేని సోమ

రాజును వంచించి వానిరాజ్యము లోఁగొనవలయునని నిశ్చయించుకొని కందారరాజ్యము నెట్టుల ముట్టడింప వీలగునాయని చిరకాలమునుండి కటకేశ్వరుఁడు తీవ్రప్రయత్నములు చేయుచుండెను. సోమరాజు చారులవలనను ఇంగితవేదులగు పరిజనుల వలనను గటకరాజు తలంపు సమగ్రముగ నెఱింగి బలంబుల నభివృద్ధిఁగావించికొని శత్రుజనభీకరముగ వర్తించుచుండెను. ఉభయులహృదయములలో నంతఃకలహము పెచ్చురిల్లి దినదినాభివృద్ధిఁ గాంచుచుండెను. సోమరాజు కటకేశ్వరుని దురంతరములు వినివిని చేయునదిలేక సమానుఁడగు నాతని నెటులేని వంచింపవలయు నని తీవ్రముగఁ బ్రయత్నము చేయుచుండెను. సామంతుల యభిప్రాయములు సరళముగ నుండకుంటచే నెటుపోయిన నెటువచ్చునోయని సోమరాజు తనకై తాను సంగ్రామమున కేఁగు ప్రయత్నమును మానుకొని ప్రత్యర్థియే యెత్తివచ్చిన యాత్మసంరక్షణముఁ గావించుకొనఁదగినంత బలమును వహించి వర్తింప సాగెను.

సోమరాజు గోవులయందు మిగుల భక్తివిశ్వాసములు గలవాఁడగుటచే సామంతుల వలనఁగూడఁ గప్పముక్రింద గోవులఁ జేకొని విశాలమగు తన కాననంబుననుంచి మిగులఁ గూరిమితోఁ దిలకించుచు సంరక్షణమునకై పెక్కండ్రు పరిపాలకుల నియోగించి ప్రేమింపసాగెను. ఆ కాలమునఁగల రాజులలోఁ బశుధనమున సోమరాజును బోలిన భూపాలకుండు లేఁడయ్యెను. గోదావరీతీరమందలి సారవంతములగు

నరణ్యములలోఁ గడుపాఱ మేసి సాయంసమయమున లేఁగ లకై యంబాయని యఱచుచు నేతెంచు గోకదంబంబును సోమరాజును నాతని ధర్మపత్నియును మిగులఁ బ్రేమతోఁ దిలకించుచుందురు. సోమరాజుసతి సిరియాలదేవి. ఈదంపతులు సంతానహీనులగుటచేఁ దమ లేఁగదూడలనే బిడ్డలుగ భావించి ప్రేమతో నిరంతరముఁ దిలకించువారు. కాలవశమున ననావృష్టి దోషముచే గోదావరి ప్రాంతముల యందలి యరణ్యములలో గోకదంబమునకుఁ జాలినంత పచ్చిక లభింపదయ్యెను. పశువుల దుస్థితికి సోమరాజు మిగుల విచారించి పుత్త్రపుత్త్రికా జననమునకు మాఱుగఁ జూచు తన ప్రేమపాత్రమగు నాలమందలను విధిలేక కందార రాజ్యమునకు సరిహద్దులలోనున్న తమయడవులలో జలము, తృణము సమృద్ధిగానున్నటుల వినియటకు సాయుధులగు భటులతోఁ గూడఁ బంపించెను. సోమదేవరాజు నాజ్ఞ శిరసావహించి పశుపరిపాలకు లా గోకదంబమును నహర్నిశలు జాగరూకతతోఁ దిలకించుచు దుష్టమృగముల వలన నెట్టి యపాయము రాకుండునటులఁ జూచుచుండిరి. అసూయా సర్వదష్టుఁడగు కటకేశ్వరుఁడు సరిహద్దులలో సోమదేవ భూపాలుని గోకదంబ మున్నటుల చారులవలన నెఱింగి సోమ రాజును సాధింప నవకాశము లభించినదని మిగుల నానందించి యొకానొక దినమున సైనికబలముతో బయలుదేరివచ్చి పశుపాలకుల నందఱ శిక్షించి వారల వృక్షమూలములకు

బంధించి గోకదంబము నంతయుఁ దన దొడ్డికి దోలించెను. కొన్నిగోవు లా సందడికి బెదరి కందారరాజ్యము త్రోవఁ బట్టెను. పశుధనము నంతయు సైనికులు కటకముఁ జేర్చికొని సరిహద్దులను దాటి మేపినందులకుఁ బ్రతిక్రియఁ గావించితి మనియు, శక్తి సామర్థ్యములున్నచో నీ యాలమందలఁ గొనిపోవచ్చుననియు సోమభూపాలునకుఁ గటకేశ్వరుం డొక సందేశమును రాయబారులచేఁ బంపించెను.

అంతకంటె ముందు గోరాజములు, తరువాత పశుపాలకులు, కందారమునకుఁ జేరినపిమ్మట సోమరాజు పశుపాలకులఁగాంచి పశువు లిటుల భిన్నభిన్నముగ రాఁగత మేమనిప్రశ్నింపఁ గలరూపు నెఱింగించిరి. కటకేశ్వరుని దురంతములిప్పటికి ఫలరూపమునకు వచ్చినవని సోమరాజు కోపదృష్టితోఁ బ్రతిక్రియ యోజింపుచుండు సమయమునకు నతనిచేఁ బంపఁబడిన రాయబారులు వచ్చి సందేశపత్రిక నొసంగిరి. సామోపాయముతో నిఁక ఫలములేదనియు సంగ్రామమునఁగాని కార్యఫలము తేలదనియు సోమరాజు నిశ్చయము గావించుకొని యా భటులకుఁ గొలదికాలములో సంగ్రామమునకువచ్చి గోకదంబముతోఁబాటు కటకేశ్వరుని గూడ బంధించి తేనున్నాడనని ప్రత్యుత్తరము వ్రాసి యొసంగి సైనికులనందఱ సమావేశపఱచి జరిగిన విషయము నంతయు నివేదించి స్వామిభక్తి పరాయణులు, శూర వర్యులునగు సైనికుల నందఱ యుద్ధమునకు సిద్ధముకండని యాజ్ఞాపించెను.

సోమరాజు నాజ్ఞ సుగ్రీవుని యాజ్ఞవంటి దగుటచే విశ్వాస పాత్రులగు నా సైనికులందఱు సంగ్రామమున కాయిత్తులైరి. శుభ ముహూర్తమున తన రాజ్యమును కీర్తివర్మయను తన మంత్రియధీనము గావించి యుచితబలములతో సోమరాజు కటకమునకు బయలు వెడల సంగ్రామ భేరి మ్రోగించెను.

కటకేశ్వరుఁడు రాయబారుల వలన సోమరాజు కదనమునకు రానున్న యంశము గ్రహించి సాటి రాజన్యులను సాయము రండని లేఖలు వ్రాసి పంపెను. పలువురు రాజులు బలములతో వచ్చి కటకేశ్వరునకు సాయపడిరి. రాను రాను కటకేశ్వరుని బల మమితమయ్యెను. సోమవర్మ సామంతులలోఁ బలువురు స్వామిద్రోహ బుద్ధితోఁ బ్రత్యర్థులై కటకేశ్వరునకు బలములతో దోడ్పడిరి. బలసంపన్నుఁడైన కటక పరిపాలకుఁడు తనస్థితికి సోమరాజుస్థితికిఁ గల వ్యత్యాసము గ్రహించి తానును వెంటనే విజయ భేరి మ్రోగింప భటుల కాజ్ఞాపించెను. నియతకాలమున నిరువురు రాజన్యులు సంగ్రామము నిశ్చయించుకొనిరి. కటకేశ్వరుని బలమంతయు దుర్గమున సురక్షితముగ నుండి సంగరము ఘోరముగఁ గావించుచుండ సోమరాజు సైన్యము విలయమునకు జంకక పగతుర యంపతాకుల లెక్కచేయక ముందునకు రాఁదొడంగెను. కొంత సేపటికి సోమరాజు సైనికు లదు గడుగునకు రక్త ప్రవాహములఁ గల్పించుచుఁ

గోటదరిసి ద్వారముల భేదింప సాగిరి. దృఢతరములగు ద్వారములు పగుల వయ్యెను. కోటలోనుండి బురుజుల మీఁదనుండి ప్రత్యర్థి సైనికులు ద్విగుణితోత్సాహముతో నాయుధములతో సోమరాజు సైనికుల నురుమాడు చుండిరి. దుర్గమున నుంటచేఁ గటకేశ్వరుని సైన్యము సురక్షితముగ నుండెను. నిలువ నీడలేక బహిరంగముగ నున్న సోమరాజు సైన్యము పలుచ బడెను. అపజయ చిహ్నములు సోమరాజునకు సారె సారెకుఁ గానరాఁ దొడంగెను. హితబృంద మంతయుఁ బ్రత్యర్థులుగా మాఱి కటకేశ్వరునకు సాయపడెదరని యాతఁడు కలనైన తలంపఁ డయ్యెను. కటకదుర్గము చెక్కుచెదర దయ్యెను. కోటలోని సైనికులు నాళయంత్రములు, బల్లెములు చేతఁగొని చుట్టును మూగియున్న కందారపు సైనికుల నందఱఁ జాల వఱకు నురుమాడిరి. కటకేశ్వరుఁడొక యున్నతమగు బురుజు నెక్కి సంగ్రామము నంతయుఁ బరీక్షించి సోమరాజు దుర్బల స్థితియు సైనికుల వినాశనము నెఱింగి వెంటనే తన సైనికుల నందఱ ద్వారములఁ దెఱచి బయటకువచ్చి హతశేషమై యున్న ప్రత్యర్థి సైనికుల ముట్టడింపుడని యాజ్ఞాపించెను. కాలయమునకుఁ దీసిపోని యా కటకేశ్వరుని భటులు కోట నుండి బయటకువచ్చి యొక్కుమ్మాటు కందార సైనికుల నురుముచేయ సంకల్పించిరి. పరిస్థితు లన్నియు విషమముగా నుండుటయు విజయము ప్రత్యర్థులయెడఁ గానవచ్చుటయుఁ

దలంచి చేయునది లేక సోమరాజు వెంటనే తన సైన్యమును ప్రత్యర్థులు ముట్టడింపక ముందె కందారమునకుం బోవ నాజ్ఞాపించి విధిలేక తానును మరలి పోయెను. సోమరాజు సైన్యము మిగుల నిరుత్సాహముతో మఱలి కందారపు త్రోవఁబట్టెను. జయాపజయములు దైవాధీనము లనుట యథార్థము. కటకేశ్వరుని సైన్యము మిగుల నుత్సాహముతో బయలువెడలి వచ్చెను. దుర్గము చుట్టును రాసులు రాసులుగఁ బీనుంగులు నిండిపోయెను. సోమరాజు నాతని సైన్యము కందారము త్రోవఁ బట్టి నటుల గ్రహించి కటకేశ్వరుఁ డానందించి విజయ కేతనము నెత్తించెను. కటకేశ్వరుఁడు విజయోత్సవముల మిగుల వైభవముతో గావించి తోడి రాజన్యుల గౌరవించి పంపుచుఁ గొలఁది కాలములోఁ గందార రాజ్యము పైకి దండు వెడల వలయు ననియు బలములతో సర్వసిద్ధముగ నుండవలయు ననియుఁ బేరు పేరు వరుసల సేనానులకుఁ దెల్పి పిలువఁ బంపి తాను సంగ్రామ ప్రయత్నములు గావించుచుండెను.

సోమరాజు హతశేషమగు స్వల్ప బలముతో మిగుల విచారముతో నిజనగరముఁ జేరెను. మంత్రులు, పౌరులు సోమభూపాలున కెదురేగి నమస్కరించి గతమునకు విచారింప బని లేదనియుఁ గటకేశ్వరుని వధింప నుపాయముల నరయుద మనియు ననేక విధములఁ దెల్పిరి. వీరపత్నియగు సిరియాల దేవి నాయకున కెదురేఁగి వికసితకుసుమదామము కంఠమున

సలంకరించి పాదములఁగడిగి శిరమునఁ జల్లుకొని "రాజన్యా! గెలుపోటులు మానుషములు కావు. ప్రయత్నమునకు మాత్రము పురుషకారము కావలయును. కంఠమునఁ బ్రాణమున్నంతవఱకు ద్వేషమును మఱువమేని విజయము సాధించుట దుష్కరకార్యము కాఁజాలదు" అని పౌరుష వాక్యములతో నాయకుని నుద్బోధించెను. సోమరాజు పరాభవ మెఱుఁగని వీరచూడామణి. ఆంధ్రదేశమును శాంతిమంతముగఁ బ్రజానుకూలముగ ధర్మబద్ధముగఁ బరిపాలించిన ధర్మరాజు. కటకముదరి గడించిన యపజయ మాతని హృదయమర్మముల భేదించెను. రాజు మందిరమున చేరిన దాది యాతని హృదయమును నిట్టిదని నిర్వచింపరాని విచారము ముట్టడించెను. బుద్ధినిలుకడఁ దొలంగెను. ఈ యాందోళనములో మునింగి సోమరాజు రాజ్యస్థితిగతులఁ బరిశీలింప మానెను. ధర్మమూర్తులగు మంత్రులే విశ్వాసముతో రాజ్యపరిపాలనము నెట్టి లోపము లేకుండ జాగరూకతతోఁ గావింపసాగిరి.

సోమరాజు చింతాజ్వరపీడితుఁడై ఆలోచనా సముద్రమున మునింగి దరితెలియక తన్నుకొనుచుండెను. కందార రాజ్యమును మునుముందుఁ బరిపాలింపఁదగిన వంశాంకురమా లేదు. ప్రత్యర్థియా! బలవంతుఁడై హృదయశల్యమువలెఁ బ్రవర్తించుచున్నాడు. ఆందోళనమున స్తబ్ధముగ నున్న యాతని హృదయము కర్తవ్యము

నిర్ణయింప నేరదయ్యెను. కటకేశ్వరు డేనాఁడెత్తివచ్చునో యను యోచన యతని హృదయమును గలఁచివేసెను. సిరియాలదేవి తన వీరోచితోపదేశములచే నాతని చిత్తవృత్తి చాలవఱకు సవరించి మఱల సంగరాభిముఖునిగావింప సహస్రభంగులఁ బ్రయత్నముచేసెను. సోమరాజా వీరపత్ని యుద్బోధనము శిరసావహించి కొంతకాలమున కమితమగు బలమును సమకూర్చుకొని కటకేశ్వరునిపైకి బయలువెడలెను. అంతకుమున్నె కందారమునకుఁ బ్రయాణమగుచున్న కటకేశ్వరుఁడు మార్గమధ్యముననె సోమభూపాలకుని బలములతోఁ బ్రతిఘటించి పోరాడెను. రెండుమాసము లుభయసైన్యములకు సమముగ సంగ్రామము జరిగెను. ఇరువాగులయందుఁ బేరునకెక్కిన వీరులనేకులు నశించిరి. కటకరాజన్యునకు నాహారవస్తువులు, ఆయుధములు, సైనికులు, కావలసినంత ధనము కటకమునుండి వచ్చుచుండెను. సోమరాజున కట్టి సహాయము లేటుస్థింప దయ్యెను. కందారము మిగుల దూరముగ నుంటచే నటనుండి మంత్రులెట్టిసహాయము నాయవస్థలో రాజన్యునకు చేయఁజాలరైరి. గ్రహచార వశమున సోమరాజు సైన్యమున కాహారవస్తువు లైపోయెను. సైన్యము పలుచబారెను. దేవుఁడు సైతము ప్రతికూలుఁడై యపజయఫలము చవిచూప నిశ్చయించెను. మఱల సోమరాజు పరాజయము నొందెను.

జలాశయమున మకరీంద్రుని బల మతిశయించి నటుల స్థానమహత్త్వముచే కటకేశ్వరుని బలము దినదినాభివృద్ధి యగుచుండెను. సోమరాజు పరాజయముతో గృహముజేరి, సంగ్రామముపై జీవితము నాధారపఱచుకొనుట లాభదాయకము గాదని యనుభవముచే గ్రహించి తన రాజ్యమునందలి ధర్మపురి, మంత్రకూటము, కాళేశ్వరము, లోనగు గ్రామములలో నున్న సర్వశాస్త్రజ్ఞు లగు బ్రాహ్మణోత్తముల రావించి వారల నందఱ నుచితవిధి గౌరవించి కటకేశ్వరుఁడు గావించిన గోధనాపహరణమును సవినయముగ విన్నవించి గోధనమును మఱలఁ గొనివచ్చి విరోధిని బంధింపఁ గల సత్పుత్రుఁ డే పుణ్యకర్మములు గావించిన జనించునో యానతిండని వేఁడుకొనెను. బ్రాహ్మణులు పెద్దయుం బ్రొద్దు యోజించి శాస్త్రములఁ బరిశీలించి తొల్లి దశరథనృపాలరాజు గావించిన పుత్రకామేష్టివంటి వ్రతరాజముదప్ప వేఱు లేదని విన్నవించిరి. రాజు మిగుల నానందించి వలయు వస్తుసంభారమునంతయు సంగ్రహించి రాజబంధువులను సామంతులను సర్వజ్ఞులగు బ్రాహ్మణోత్తములను రావించి వ్రతదీక్ష వహించి తన ధర్మపత్నితో యాగవేదిక నలంకరించెను. అగ్నిహోత్రుఁడు సుముఖుఁడై ప్రజ్వలించెను. అనుకూలగంధమై మారుతము వీచెను. భూతవ్రాతము భోజ్యపదార్థములని దీక్షను దానధర్మములకు మిగుల నానందించి స్వస్తివాచకములు గావించుచుండెను. ఇంతంత యనరాని వైభవమున వ్రతము

ముగిసెను. అనంతరము సమాగతులగు సందర్భ సభ్యత ననుసరించి సత్కరించి వారి వారి దేశములకుఁ బంపెను. దైవానుగ్రహమున సిరియాలదేవికి నెలమసలెను. పౌరులం శుభవర్తమానము గ్రహించి రాజ్యమున నెడతెగకుండ నుత్సవములు గావించిరి. సోమరాజు మితిలేని సంతసమున ననేక ధర్మకార్యములఁ గావించెను. రాజ్యమునం దంతటను శుభచిహ్నములు పిండీకృతములై విరాజిల్లెను. శుభప్రదర్శనములచే రాజన్యుఁడు పౌరులు పరాజయచింత దిగనాడి భావ్యభ్యుదయ సూచకమగు రాజకుమార జననమునకై యెదురుచూచుచుండిరి. శుభోదయమునకై యెదురుచూచుచుండుటచే రాజన్యుఁడు, పౌరులు నమాత్యాదులు కటకేశ్వరునివలన రానున్న విపత్తులను లక్ష్యముఁ జేయజాలరైరి. సమయము నెఱింగి వేఁగులవాండ్రు కందారమునకు భిక్షుకవేషముతోఁ బ్రవేశించి రాజ్య రహస్యములు గ్రహించి కటకమున కేఁగి సైనికుల విశ్రాంతియు రాజ్యమునఁ గల శుభోదంతము కందార నాయకుని కీర్తివర్తనము తమ యేలికకు నివేదించి ముట్టడి కిది మంచి సమయమని ప్రోత్సహించిరి. సంగ్రామమహూర్తమునకై యెదురుచూచుచున్న కటకేశ్వరుఁడు వేఁగుల నానందించి సైన్యముల నన్నింటి నసతికాలమున నాయితము గావించి బలములను సమకూర్చి కందారరాజ్యముపైకిఁ జతురంగ బలములతోఁ దాడివెడలెను. దురదృష్టవశమున నీ వర్తమానము సోమరాజు గ్రహింపఁ

జాలఁడయ్యెను. ఆతని బలములన్నియు ననాయత్తములై యుండెను. సంగ్రామమునకుఁ గటకరాజింత స్వల్పకాలములో నెత్తివచ్చునని యతఁడెఱుంగఁడు.

ఆకస్మికముగ నేలయీనినట్లున్న కటకేశ్వరుని సైన్యము కందారమును ముట్టడించి విజయదుందుభి మ్రోగించెను. రాజును మంత్రులును తహతహపడి చేయునది లేక పౌరులలోఁ గొందఱను నగరసంరక్షణమునకు నియోగించి సిద్ధముగ దైవవశమున హస్తగతముగ నున్న కొలఁది సైన్యమును గొని సంగరమునకుఁ బయనమైరి.

కటకేశ్వరుని బల మమితముగా నుంటవలనను సోమరాజు సంగ్రామము జరుగునని తలంచి యుండక పోవుటవల్ల నను జయాపజయములు క్షణములో బహిర్గత మయ్యెను. కటకేశ్వరుని సైనికులు విచ్చలవిడిగా విజృంభించి బురుజుల కెక్కఁ బ్రాఁకి ద్వారముల భేదించి పగతుర వధించి యనేక సాహస కార్యములు గావింప సాగిరి. సోమభూపాలునకు జయముపై నాసతొలంగెను. చేయునది లేక యంతఃపురమున కేఁగి తన ధర్మపత్నియగు సిరియాల దేవిని సందర్శించి జరుగుచున్న సంగ్రామమును గూర్చిన చరిత్రము నంతయు నివేదించి 'వీరపత్నీ! నా కడసారి యానపరిపాలింపు' మని వేఁడుకొనెను. సిరియాల దేవి భర్త్రాస్యవదనము ఖేదమోదములు తాండవింప సందర్శించి 'విధేయురాలనగు నన్ను గూర్చి వేఱె యడుగవలయునా! మీ యాజ్ఞ పరిపాలించుటకు

జీవితమునంతయు వ్యయముచేయుమను. అన తిం'డని సవినయముగ వేడుకొనెను. కొంతసేపా పుణ్యదంపతులు నిశ్శబ్దముగ నూరకుండిరి. వారి హృదయములు నిస్తరంగ నీరాకరమునలె శాంతి తరంగములతో నావరింపబడి భావనా ప్రపంచమున లీనమయ్యెను. ప్రత్యర్థు లొనరించు విజయభేరి భాంకారములు స్త్రీయు లొనరించు హాహాకారములు వారి కాసమయమున వినఁబడవయ్యెను. ఇంతలో ద్వారమునుండి యొక వీరుఁ డుచ్చైస్స్వరమున "రాజన్యా! ప్రత్యర్థులు పురమునఁ బ్రవేశించినారు. మన సైనికు లడ్డుపడుచున్నారు గాని కృతార్థులు కాజాలరు. అంతఃపుర సంరక్షణ మావశ్యకమని మనవి చేయుటకై యరుదెంచితి" నని పల్కెను. అశనిపాతమునకుఁ దీసిపోని యావాక్య మినుపురి సంకల్ప సౌధముల నధోగతము గావించెను. సోమరాజు సిరిమాలదేవిని నాదరముగా సందర్శించి 'వీరపత్నీ! నీవు వీరమాతవు కావలయును. పైవాను గ్రహమున నీ గర్భమునందొక పవిత్ర తేజము ప్రవేశించి యున్నది. భారతీయాభ్యుదయమున కది మిగులఁ దోడుపడఁ గలదని ప్రజలేకాక యస్మదాదులు గూడ విశ్వసించి యున్నారు. ప్రతిపక్షులు కోటలోఁ బ్రవేశించుటకు ముందు నీవాత్మ సంరక్షణము గావించి కొనుట విధి. అపజయము కొలఁదికాలములో మనల నావరింప నున్నది మన నోముల పంటయగు నీభ్రూణము కాపాడుకొనుట నీవిధి. ముందు నీవీ యంతఃపురమును దాఁటి విశ్వాసపాత్రులగు భృత్యులఁ

గాని దేశాంతరములు చేరుము. ఏ చెట్టుక్రింద నేని తలదాఁచు కొమ్ము, నీ గర్భమున జనించు శిశువు మన కుభయులకే గాక వంశమున కంతటికిఁ బ్రతిష్ఠ దెచ్చి పరమందుఁ బరాజయ చింతతో నరకలోకమునకుఁ జేరనున్న మన యాత్మలకు శాంతి గూర్చుటకై కటకేశ్వరుని వధింపఁ గలఁడు. ఇది వేద వేదాంగ విదులగు బ్రహ్మజ్ఞుల వాక్య'మని సోమరాజు తెలిపి యావల మాటలాడ లేక పోయెను. సిరియాల దేవి హృదయము తారుమారయ్యెను. శుభచిహ్నముగ భావించి గర్భధారణమును గూర్చి యామె యెంత యానందించెనో యిపు డంత విచారపడవలసి వచ్చెను. భర్తతో సమానముగఁ బరము జేర ననుకూలముగు సహగమనము గావించుటకు నాయమకు స్వాతంత్ర్యము లేదయ్యెను. నిరాశావృతమగు నాయమహృదయదృష్టికి బాహ్యప్రపంచ మంతయు నంధకార బంధురముగాఁ గానరాఁ దొడంగెను. మాఱు పలుకక సిరియాలదేవి కనుల నీరు గార్చుచుఁ దల నేలకు వాల్చి నిలిచెను. ప్రేమచ్ఛేదనము మిగుల కృపణకార్యము. దంపతు లా ప్రేమబంధము త్రెంచుకొన లేక చాలసేపు పరాధీన హృదయములతో వర్తించిరి. ఇంతలో ద్వారమునఁ బ్రతికూల సైనికుల యట్టహాసములు వినవచ్చుచుండెను.

సోమరాజు సానుకంపముగఁ బ్రియురాలిని సందర్శించి "యువతీమణీ! సంగర రంగమునకుఁ బోవలసిన తరుణ

మాసన్నమైనది. విజయముపై నాసలేదు. పగతురచేఁ జనిపోవుట నిశ్చయము. నీ సంతానము కొఱకుఁ బరమందున నైతము నాయాత్మ ప్రతీక్షించుచుండును. సహగమన మాచరింపకుము సుమా!" యని సంగరరంగమున కుఱుకఁ బోయెను. సిరియాలదేవి హృదయము నీరయ్యెను. ఆయమ కనుగొలఁకుల నుండి వేఁడి వేడి యశ్రుపులు రాలుచుండెను. పెదవి కంపింప సాగెను. శోకావేశభరమునఁ బ్రియుని గాఢముగఁ గౌఁగిలించుకొని మైమఱచెను. వీరకర్మమున కుఱుకనున్న సోమరాజు కూడఁ జాలసేపు స్తబ్ధుఁడై యూరకుండెను. తరువాత, నంతరాత్మచేఁ బ్రబోధితుఁడై పరవశురాలైన ధర్మపత్నిని మెల్లగ వదలి రణరంగము ప్రవేశించెను. సోమరాజు సంగరరంగమునఁ బ్రవేశించుటఁగాంచి ద్విగుణీకృతమగు సాహసముతో భటులు మంత్రులు, పౌరులు వీరావేశమున ముందునకు దుమికిరి. తిమింగిల సంచలనముచే సముద్ర మాక్షోభించు నటులఁ గటకేశ్వరుని సైన్యము సోమభూపాలుని సైన్యపుఁ దాకిడిచేఁ గలఁగిపోయెను అసంఖ్యాక పదాతి పరివేష్టితమగు కటకేశ్వరుని బలము నిలుకడతోఁ బ్రతిపక్షి సైనికుల నెదిరించి విజయము నొందుచుండెను. మృత్యుదేవత భయంకర స్వరూపముతో వీరవిహారము గావించుచుఁ గంవార సైనికుల నందఱను దన పొట్టను బెట్టుకొనెను. జయలక్ష్మి యచంచల భావముతో గటకేశ్వరుని కేతన చ్ఛాయ ననుసరించి నటించెను.

అంతఃపుర ద్వారముచెంత సోమవర్మయుఁ బ్రత్యర్థులు ఘోరసమరము గావించుచుండిరి. సిరియాలదేవి చాలసేపటికిఁ దెప్పరిల్లి భర్త్రుసందేశము పాలించుటకు సంసిద్ధురాలై పాముకుబుసము వదలినట్టుల నా గృహమునువదలి విశ్వాసపాత్రులగు నిరువురు భటులను వెంటఁగొని దొడ్డిద్రోవనుండి యాత్మసంరక్షణార్థము వెడలిపోయెను. ప్రియేశ్వరుని పగతురమధ్య వదలి యాత్మగోపనము గావించుకొనుట దురంతమని యామెయు నెఱుంగనిదికాదు. ప్రతిపదమున బాష్పములు రాల్చుచు బంధురమగు గర్భభారమున మందమందముగ నడచుచు నాముగుద పోవుచుండెను. ఆయమకు దిక్కులన్నియు నంధకారబంధురముగఁ గానబడెను. అడుగడుగునకు పాదములు తొట్రిపడుచుండెను. ఆగర్భశ్రీమంతురాలగు సిరియాలదేవి ప్రపంచము నెఱుఁగని ముగ్ధ; ఎచటకుఁబోవలయును? ఎచటఁ దలఁదాచుకొన వలయునని ఘోరమగు ప్రశ్నములు రెండామె హృదయమున బల్లెములవలె నాటుకొనెను. కటకేశ్వరుని ప్రతాపము దిగంతముల నావరించెను. కటకేశ్వరునకుఁ బ్రబలప్రత్యర్థినియగు నీ సిరియాలదేవి నెవరు చేరఁదీసి యవస్థలపాలగుట కియ్యకొందురు? అభిమానమువదలి కటకేశ్వరుని శరణుగోరుట కాయమపవిత్ర హృదయ మంగీకరించునా? సత్సంతానార్థియగు సోమరాజు మాత్రము తన ధర్మపత్ని కట్టియాజ్ఞ నొసంగలేను. సిరియాలదేవికిఁ దలదాచుకొన నెలవు

కానరాదయ్యెను. ఎఱుకురాజను పరాక్రమశాలి పరిపాలించు హనుమకొండ కేఁగిన బ్రతుకవచ్చుఁగదా యని పరిచరులను వెంటఁగొని మాతృత్రోవలబట్టి కొలఁదికాలమునకు హనుమకొండఁజేరెను.

పరిచారకు లిరువురు సిరియాలదేవి నొకపాడుపడిన దేవళము చెంతనుంచి తామెఱుకు దేవరాజు చెంతకేగి కటకేశ్వరుని దురంతము నంతయు నివేదించి గర్భభారాలస యగు సిరియాలదేవి కాశ్రయము నొసంగ వలయునని సహస్రభంగులఁ బ్రార్థించిరి. సహజభీరువగు నెఱుకురాజు కటకేశ్వరుని ఘాటికి వెఱచి తన రాజ్యమున నాయమ నుంచుకొన వీలుకాదని ఖండితముగ బోధించెను. పరిచారకులు మిగుల దైన్యముగనున్న యామె జీవితచరిత్రము నంతయు నివేదించి ప్రసూతిపర్యంతమైన నిలువ నీడ నీ రాజ్యమున నొసంగుమని వేఁడికొన విధిలేక సోమరాజు వలనఁ దానొందిన లాభముల స్మరించికొని యంతః పురములో నుండ వీలుగాదనియు గ్రామములో నెచటనేని జీవితము గడుపుకొనుచో నభ్యంతరము లేదనియు నట్టికేల కంగీకరించెను. పరిచారకులు సిరియాలదేవికి జరిగిన వృత్తాంతమునంతయు నివేదించి యామెను బ్రాహ్మణవీధికిఁ జేర్చిరి. గర్భభారమునను గమనాయాసమునను గృశించి నడువలేక నడువలేక నడచుచున్న యా సీమంతిని విప్రవాటికలోఁ బ్రవేశించి బ్రాహ్మణోత్తముల నందఱ వేఱువేఱు సందర్శించి తన

దీనచరిత్రమునంతయు నివేదించి పరిచారకురాలిగ నేని యుంచి కొని పట్టెడన్నముఁ బెట్టుఁడని సవిచారముగఁ బ్రార్థించెను. రాజువలన నెట్టిమాటవచ్చునో యని యెవరునాయమ కాశ్రయము నొసంగరైరి. కడకు మాధవశర్మయను నొక బ్రాహ్మణుఁడు దయదలంచి యాయమను దన గృహమునఁ జేర్చి గృహిణిచే నాయమ కాహారాదికములఁ గాలానుకూలముగ నొసంగఁజేయుచు మిగుల ననురాగముతో భక్తివిశ్వాసములతోఁ దానును విచారించు చుండెను.

సిరియాలదేవికష్టము లింతతో నంతరింపలేదు. 'తగిలిన కాలే తగులును, నొగిలినకొంపయే నొగులు' నన్నటుల నాయమ నాపదలు మఱల మఱలఁ జుట్టుముట్టెను. కటకేశ్వరుఁడగు బల్లహుఁడు కంబారరాజ్యము నాక్రమించి సోమరాజును దదనుచరులను బంధించి యంతఃపురము ప్రవేశించి రాజ్ఞికొఱకు వెదకెను. ఆయమ గర్భమందు దైవాంశసంభూతుఁ డభివృద్ధినొందుచున్నట్లును నాతఁడు తన కేనాఁటికైన మారకుఁడనియు వినియుంటచేఁ గరవాలముతో నాగర్భమును ఛేదింపనుంకించి యంతఃపురము నంతయు గాలించెను. ఆతనికి నిజవర్తమానము తెలియదయ్యెను. రాణివాసమునందున్న పరిచారకులు ఘోరమగు మరణమునకు నియ్యకొనిరిగాని రాజ్ఞి యుదంతము బహిర్గతము గావింపజాలరైరి. కడకుఁ బ్రాణభయము వలననో దురాశవలననో సిరియాలదేవి హనుమకొండ కేఁగినదని కొందఱుపోరులు

నివేదించిరి. విజయకేతనము స్థాపించి కొందఱు సైనికులఁ గందార రాజ్యమునందుంచి రాజ్యము జాగరూకతతో సంరక్షింప నియోగించి, తాను సపరివారముగ సిరియాలదేవి కొఱకై యన్వేషించుచు హనుమకొండకుఁ జేరి పురసమీపమున విడిసి యెఱుకరాజునకు 'మీ పురంబున సిరియాలదేవి యున్నటుల స్పష్టముగాఁ దెలిసినది పంపగుదువా! లేక సంగ్రామమునకు వత్తువా!' యని తన భటులచే బల్లహుండు వార్త పంపించెను. భయకంపితుఁడై యెఱుకరాజు మిగులఁ జంచలించి సిరియాలదేవిని నే నెఱుంగననియు రాజధాని నగరమున నెటనైన నున్న మీ పరిచారకులచే వెదకించి బంధించుకొనఁ నా యభ్యంతర మేమాత్రము లేదనియు నేనట్టి ద్రోహకార్యము గావించి యేలిక యాగ్రహమునకుఁ బాత్రుఁడఁ గాననియు బల్లహునకు వెంటనే వార్తనంపెను.

ఎఱుకరాజు నిర్దోషియనియు సిరియాలదేవికిఁ దనకైతా నాశ్రయము నొసంగి యుండఁడనియు బల్లహుఁడు నిశ్చయించెను. అంతఃపురములో నుండి సంగ్రహించి తెచ్చిన సిరియాలదేవి ప్రతిచ్ఛందము బల్లహుఁడు తన భటుల కొసంగి 'యిట్టి యాకార విశేషములు గల యువతీమణి యీపురమున నున్నది. రాజమందిరములు, రచ్చకూటములు, బాలింతల గృహములు, పఠన మందిరములు పరిశీలించి యెటనేని యున్నచో బట్టితెచ్చినయెడల గొప్ప పారితోషికము నొసంగుదు' నని బల్లహుఁ డాజ్ఞాపించెను.

ఎటుకరా జాత్మ రక్షణము నాశించి యంతకుమున్నె చనువు నొసంగిన వాఁడగుటచేఁ బ్రతిఘటింప పటముఁ గొని బల్లహుని భటులు స్వేచ్ఛగ సిరియాలదేవి కొఱకు వీధు లన్నింటిని గాలించిరి. ఎటఁగూడ వారు తలంచిన కాంతామణి కానరాదయ్యెను. తుదకు భటులు మాధవశర్మ గృహమున బ్రవేశించి యనుమానాస్పదముగనున్నదని సిరియాలదేవిని బంధించి బల్లహుని యొద్దకుఁ గొనిపోయిరి. భయకంపితురాలై సిరియాలదేవి గడగడ వడఁకుచు విలపించుచుండెను. బ్రాహ్మణవాటికలోని పిన్నపెద్దలందఱు నటఁజేరి యాతరుణి విలాసమును జూచి నిలువున నీరైరి. రాజభటులు నిర్దయులై యామెను రచ్చకీడ్చి లాగికొని పోవుచుండిరి. ఇంతలో సను స్థానవేదిక నుండి లేచి విష్ణుశర్మ ముందునకు వచ్చి రాజ భటులఁ జూచి "అక్కటక్కటా! యెందేని యీ యన్యాయము కలదా! ఈయమ నా పుత్త్రి. గర్భవతి యగుటచే మొన్ననే కొని వచ్చితిమి. బలవంతముగ లాగుకొని పోవు చుంటిరా? మీకు న్యాయము వలదా?" యని కఠినముగ మందలించెను. నివ్వెఱపోయి చూచుచున్న బ్రాహ్మణాంగన లందఱు బ్రాహ్మణి హింసవలన మీ రాజకుటుంబము రూపు మాయ గలదని శపింప సాగిరి. భటులు చెంతఁగల ప్రతి చ్ఛందముతో సిరియాలదేవి యాకృతిని నొకమాఱు పోల్చి చూచి మాఱు మాటాడక యామెను లాగికొని పోవు చుండిరి. అగర్భశ్రీమంతురాలు, ఆసన్నప్రసవ, సుకుమారి

మణి యగు సిరియాలదేవి దుస్స్థితికిఁ బిల్లలు గలవాఁడును, దయాశాలియు నగు మాధవశర్మ మిగుల విచారమునొంది బల్లహుని కంత్య కాలమునకై యిట్టి బుద్ధులు పుట్టుచున్న వనుచుఁ జూచుచున్న బ్రాహ్మణ బ్రాహ్మణే జనమును వెంటఁ గొని యూరిబయట విడిసియున్న బల్లహునిపాలికిఁ బోయెను.

దూరమునుండి బ్రాహ్మణ బృందము సంభ్రమముతో వచ్చువిధముఁ గాంచి బల్లహుఁడు లేచి పూర్వాచారానుగుణముగ వారికెదు రేఁగి నమస్కరించెను. మాధవశర్మ యా వందనము పరిగ్రహింపక కోపరక్తాక్షుఁడై 'బల్లహరాజన్యా! నీ యధర్మములు కడుపులోని చల్ల కదలకుండ ఏలుకరాజు ధర్మ పరిపాలనములో నున్న హనుమకొండ పౌరుల పైని గూడఁ బ్రసరింపఁ జేయ వలయునా! ఇంద్రుఁడు లీలావతిని లాగికొని వచ్చునటుల నేపాపము నెఱుంగని నా యేకపుత్త్రి కను దుర్మార్గులగు నీ భటులు లాగికొని వచ్చుచున్నారు. గర్భభారాలస యగు నాయమ మిగుల విచారము నొందుచున్నది. బ్రాహ్మణబృంద మంతయు నీ ఘోరకార్యమునకుఁ జింతించుచు నెట్లు గుంపులుగ వచ్చుచుండెనో చూడుము. హృదయము లందఱకు రగులుకొనుచున్నవి. సాధుఘోష తగులక మానదు. దూరము యోచించి క్షత్రియప్రతిష్ఠల నిలువ బెట్టుకొని పాపాత్ములగు భటుల దండించి నా పుత్త్రిక నొసంగుము లేదా మేమందరము ప్రాయోపవేశము గావించి యిటనే సంఘమరణము నొందుదుము. భారతఖండమున

నీ యపకీర్తి చిరస్థాయి కాఁగలదని మేఘగంభీర స్వరముతో బలికెను. ఇంతలో భటులు సిరియాలదేవిని బల్లహుని చెంత నిల్పి ప్రతిచ్ఛందము నొసంగిరి. బల్లహుని కేమియు దోఁపదయ్యెను. బ్రాహ్మణుల కోపోక్తులు శ్రవణదారుణములై చెలంగెను. సిరియాలదేవి శిరమువంచుకొని మొగమున గుడ్డవైచికొని విలపించెను. ఆసాధ్వీమణి పాపకర్ముఁడగు బల్లహుని కడకన్నులతోనైన జూడమానెను. బల్లహుఁడు ప్రతి చ్ఛందములోని యాకృతితో సిరియాలదేవినిబోల్ప వీలుగాదయ్యెను. బ్రాహ్మణుల ఘోష మిన్నుముట్టెను. నిరుత్తరుఁడై కటకేశ్వరుఁడు నిలువఁబడెను.

సిరియాలదేవి మిక్కుటముగా విలపించుచుండెను. ఆయమ దీనవదనము బ్రాహ్మణోత్తముల పట్టుదలను బాగుల నభివృద్ధి పఱచెను. బల్లహుఁడు కొంచెము సేపాలోచించి బ్రాహ్మణుల వాక్యముల భటుల వాక్యముల నాలించి నిశ్చయము తెల్పుకొనజాలక భూసురులం గాంచి 'యీయమను బ్రాహ్మణి యనుచుంటిరిగదా! సమీపముననున్న సిద్ధేశ్వరుని సమ్ముఖమున నీయమ పెట్టునాహారమును భుజించెద రేని మీమాట విశ్వసించెద' ననెను. యుక్తిశాలియగు మాధవశర్మ బల్లహునితో 'రాజన్యా! అదియొక గొప్ప పరీక్ష కాదు. సర్వసిద్ధముగ నున్నారము కాని యీయమ గర్భవతి. గర్భవతి యొసంగు పక్వపదార్థములఁ బుచ్చుకొనుట బ్రాహ్మణధర్మములకు విరుద్ధము. మతమునకు వ్యతిరేకముగ నడువ

వలయునని కూడ మీ యభిమతముగాదు గాన యుపాయాంతరము నెఱింగింతురేని యటులె యొనరింతు' మని విన్నవించెను. శాస్త్ర బద్ధముగనున్న మాధవశర్మమాటలకుఁ బ్రత్యుత్తరము జెప్పఁజాలక బల్లహుఁడు కొంచెముసేపు యోచించి యీమె యొసంగు నుచ్ఛిష్టమగు క్షీరమును సిద్ధేశ్వరాలయమున బుచ్చుకొందురేని బ్రాహ్మణిగా భావించి వదలుట కెట్టి యభ్యంతరము లే' దని తెల్పెను. బ్రాహ్మణులు మిగుల సంతోషించి యనాచార జన్మమగు కిల్బిషమును దమ తపోమహిమచేఁ బోఁగొట్టుకొనవచ్చునని నిశ్చయించి యందుల కియ్యకొనిరి. బల్లహుఁడు చూడకుండ సిరియాలదేవి శిరోవకుంఠనముచే ముఖము నాచ్ఛాదించికొని పదార్థమును బ్రాహ్మణజనమునకు వడ్డించెను. వారలందఱు నిరాటంకముగ నమృతమస్తని యా పదార్థమును స్వీకరించి సిరియాల దేవితో నిజగృహములకు వెడలి పోయిరి.

బల్లహుని హృదయశల్యమటులనె యుండెను. సిరియాలదేవి గర్భస్థశిశు తనమారకుఁడని యాతఁడు గతానాగతవేదుల వలన వినియుండెను. అందుచే బల్లహునకు సిరియాలదేవిని గుర్తించి బంధింపలేకపోతి నేయను విచారము మెండయ్యెను. రాజభటులు సిరియాలదేవి యీమెయే యని చెప్పుచున్నను బ్రాహ్మణ శాపమునకు భయపడి బల్లహుఁడు చేతఁ జిక్కిన యువతిని బుద్ధిపూర్వకముగ వదలిపెట్టెను. ఆయమ సిరియాలదేవి యని నిర్ణయించుటకు

జాలి నన్ని యాధారము లాతెనకి లభింప వచ్చెను. మాధవ శర్మ తన కూతురనియుఁ బ్రసూతికి వచ్చెననియు బొంకు బ్రుద్ధి వాదించుచుండ నాయమయే సిరియాల దేవి యని బల్లహుఁడేంకుల సాహసించి వాకొనఁ గలఁడు! శిరియాల దేవి బహుశః సహగమనముఁ గావించియుండు నేమో యనుకొని వెదకి వెదకి వేసారి కొలఁది కాలమునకు బల్లహుఁడు కటకము చేరెను.

పులినోటనుండి లేడికూన బయటఁ బడినట్లుల దైవవశమున బల్లహుని బారినుండి సిరియాలదేవి బయటఁ బడిన వెంటనే మాధవశర్మ యామెను మిగుల సంతోష ముతోఁ దమయింటికిఁ గొనిపోయి యథావిధి నాత నిర్విశేషముగఁ దిలకించుచుండెను. నాటి బ్రాహ్మణు లందఱు హర్షించి సహస్ర హస్తములతో సిరియాలదేవి కుపచార ములు గావించుచుండిరి. గ్రహములన్నియు శుభస్థానముల యందున్న యొకానొక పవిత్రసమయమున సిరియాలదేవి కొక మగ చిన్నవాఁడు జనించెను. మాధవశర్మ మిగులఁ బ్రేమతో జాతకకృత్యము లన్నియు నిర్వర్తింప జేసి యొక సుముహూర్తమున నామకరణ మహోత్సవముఁ గావింప సంకల్పించెను. సిరియాలదేవి మాధవశర్మను సందర్శించి వందన మాచరించి, "ఆర్యా! మీరు నాకుఁ బితృసములు. నేను సుతవతినై భర్తృసందేశమును బరిపాలింపఁ గలుగుట మీ యాశీర్వచన ప్రభావముననే. దైవమైనను దేశికుఁ

ప్రార్థనను మీ రేశాధ్యునా తనయునకు మీ పవిత్ర నామము గలసి వచ్చునటుల మాధవవర్మ యని నామకరణము గావింతురేని నా యీ స్మరణము చేతనైనం గృతజ్ఞత వెల్లడించు కొందునని సవినయముగ విన్నవించెను. మాధవశర్మ యట్టకేల కంగీకరించి యుత్తమోత్తములగు బ్రాహ్మణుల రావించి యాకుమారకునకు జాతకర్మలన్నియు విధిచోదితముగ నిర్వర్తించి మాధవవర్మయని నామకరణము గావించి యందఱచే నమోఘాశీర్వాదములం జేయించెను. శుక్లపక్ష సుధాకరుని మాడ్కి యా కుమారుఁడు దినదిన ప్రవర్ధమానుఁడై యుంటఁ గాంచి పుత్ర పుత్రికా శూన్యుఁడగు నా బ్రాహ్మణోత్తముడు మిగుల గౌరవముతోఁ జూచుచుండెను. దైవానుగ్రహము వలన మాధవశర్మ యమోఘాశీర్వాద ప్రభావమునఁ గుమారుఁడు వర్ధిల్ల సాగెను.

మాధవశర్మ కుమారునకు స్వయముగా నైదవయేట నక్షరాభ్యాసముఁ గావించెను. మేధాశాలియగు నా కుమారుఁడు మిగుల బుద్ధికుశలతతో స్వల్పకాలములోనె సర్వ శాస్త్రములు పఠించెను. అమోఘవిద్యాధురీణుఁడగు మాధవశర్మ బోధన మహిమచే మాధవవర్మ కొన్నికొన్ని శాస్త్రములలో దేశికునకుసైతము సందేహములుతీర్ప సమర్థుఁడయ్యెను. సమయానుసారముగ గరిడిసాలలకేఁగి లక్ష్యవిద్య నేర్చెను. వ్యూహనిర్మాణము, దుర్గభేదనము, కవచధారణము లోనగు

సంగ్రామ రహస్యములు స్వయముగానే యెఱింగి నేర్చికొనెను. హనుమకొండ పురమున నున్న దేవళములలోఁ బద్మాక్షీ దేవ్యాలయము ప్రశంసాపాత్రమైనది. పద్మాక్షీ దేవి ప్రత్యక్ష దేవత. ఆయమ యనుగ్రహముచే నభీష్టసిద్ధినొందని పౌరులు లేరు. దూరదేశవాసులు సైత మాయమ యనుగ్రహము నపేక్షించి యాలయప్రాంతమునఁ దపము గావించు నాచార మా కాలమునఁ గలదు. మాధవవర్మ మాధవశర్మ వలన నుపదేశమైన మహా మంత్రరాజములు పునశ్చరణముఁ గావించుటకై శైలమేఖలయం దున్న పద్మాక్షీ నికేతనమున కేఁగి నిత్యముఁ గొంతకాలము కాలక్షేపముఁ జేయుచుండెను. స్థిరసంకల్పము గల మాధవవర్మ యొకనాఁటి సాయంత్రము యథావిధి పద్మాక్షీసముఖమున కొకఁడ యేఁగి ధ్యానమున మైమఱచెను. ఆకసమునిండ మేఘములాక్రమించి భూనభోంతరములు జలప్రవాహములతో నిండిపోవునటుల పెద్దవర్షము వచ్చెను. దిక్కటాహము లంధకార బంధుర మయ్యెను. మాధవవర్మ యా పరిదర్శనములకు భయపడక నాఁటిరాత్రి యంతయు పద్మాక్షీ సమ్ముఖముననే గడుప నిశ్చయించి బీజాక్షరసంయుక్తములగు మహామంత్రముల మేఘరవము శ్రుతిఁజేసికొని పఠింప నొడంగెను. ధ్యాన నిశ్చలుఁడగు మాధవవర్మ హృదయస్థిమితమును బ్రళయకాల ఘనాఘన గర్జనములు గాని యేకాంతవాసము గాని భీమాంధకార స్తోమము గాని చలింపఁజేయ లేకపోయెను.

సమీపమున గుహాలన్నియు జనస్తోమముచే నిబిడీకృతములై యుండెఁ గాని స్థిరబుద్ధితో నున్న మాధవవర్మ కాయంశము తెలియదు. తెలిసికొన వలసిన యావశ్యకము నైతములేదు. ఆ వీరుని స్థిరబుద్ధికి మెచ్చి పద్మాక్షి దేవి ప్రత్యక్షమై "కుమారా! నీ తపమున కానందించితిని. నీ స్థిరదీక్షకు మెచ్చుకొంటిని. నీవు బాల్యము నుండియు బ్రాహ్మణధర్మములయందాఱితేఱిన మాధవశర్మ గృహమునఁ బెఱిఁగియుంటచే సహజమగు క్షత్రియ ధర్మముల యందు బరిశ్రమ గావింపకున్నాడవు. నీ జనకుఁడు బల్లహునితోఁ బోరాడి రణరంగమున నిహతుఁ డయ్యెను. జనని యగు సిరియాలదేవి నానావస్థలలోనై తన వేకటిని గాపాడుకొని పసివాఁడగు నీ క్షేమము నపేక్షించుచుఁ బగల పంచలలోఁ బడియున్నది. స్వరాజ్యమగు కందారమున కీవేగ నర్హుండవు. ఇదిగో ఖడ్గఖేటంబులను స్వీకరింపుము. దివ్యాయుధములగు వీని సహాయముచే నీవు విశాలమగు రాజ్యమును బాలించి పితృరాజ్యమును హరించిన కటకేశ్వరుని వధింపఁగల" వని యానతిచ్చి యంతర్ధాన మయ్యెను.

మాధవవర్మ యపరిమితానందభరితుఁడై యాఖడ్గఖేటకములఁ బరిగ్రహించి దేవీమూర్తికి పునఃపునః ప్రణామముల నాచరించి యాలయమును వదలి బయటికి వచ్చెను. విశాలాకాశమున నావరించిన జలదములు విచ్చిపోయెను. సోముఁ డాకాశమధ్యభాగమునఁ బ్రకాశించు

చుండెను. అవ్యక్తస్వరములతోఁ గీటకములు రొద చేయుచుండెను. కల్మష జలముచే నావరింపఁ బడిన పల్వలములలోఁ జంద్రునికిరణములు ప్రతిఫలించి యమోఘ కాంతి నిస్తంద్రములై యలరారుచుండెను. మనోహరమగు నాప్రకృతి ప్రపంచమును సవిమర్శముగఁ దిలకించుచు బద్మాక్షి యనుగ్రహమునకు మిగుల నానందించుచు నట విశ్రమించెను. సమీప గుహాముఖమునుండి మనుష్య సంభాషణము వినవచ్చెను. మాధవవర్మ యదియు బద్మాక్షీ మాహాత్మ్యముగా నూహించి యభయకరములగు నాయుధ ఖేటకములను గొని యా గుహాముఖమునఁ బ్రవేశించి నలుగెలంకులఁ దిలకించెను. ముందు కొందఱు గుంపుగా గూడియుండిరి, మాధవవర్మ వారిని జూచి "మీరెవరు? ఇటకు రాఁగతమేమి?" యని ప్రశ్నింప వారలందఱు తాము కందార వాస్తవ్యులమనియు సోమదేవుఁడు గతించుట వలనను రాజ్యము కటకేశ్వరుని యధీనమగుట వలనను మిగుల శ్రమలొంది దిక్కుచెడి వలస పోవుచుంటిమనియు, వర్షము వచ్చుటచే నిట విశ్రమించితిమనియు నివేదించిరి. మాధవవర్మ వారు తెలుపు నంశములకు మిగుల నానందించి తన వృత్తాంతము వారలకెఱింగించి వలసపోవ నవసరము లేదనియు స్వల్పకాలమున నేను రానుంటిననియు నంతదనుక మాతృభూమి నెటులో కాపురముసేయుఁడని ప్రబోధించెను. నశించినదనుకొనిన రాజవంశము నిలిచినందులకు, రాజ

కుమారుని పరిపాలనమునఁ దాము సుఖముల నొందఁగలిగి నందుల కాపౌరు లానందించి బల్లహుని దుష్టపరిపాలనముననుండి విముక్తియగు సుదినముకొఱకు సహస్రధంగులఁ దపముఁ గావించుచు నావార్త సహచరులకు విన్నవింప నిజపురమున కేఁగిరి.

ప్రతాపచరిత్రమున నీయంశ మించుక మార్పుగ నీ క్రిందివిధముగాఁ గలదు. పద్మాక్షీదేవి ఖడ్గఖేటకంబుల నొసంగి మాధవవర్మను సప్రేమంబుగఁ దిలకించి "కుమారా ఈయాయుధంబులు నీయొద్దనున్నచోఁ బ్రత్యర్థులు నిన్నెదిరింపఁజాలరు. ప్రతిసంగ్రామంబున నీదివ్యాయుధముల సహాయమువలన విజయము చేకూరఁగలదు. చెంత నీశైలమున నొక గుహ కలదు. అందు నీవు ధైర్యముగఁ బశ్చిమ దిక్కునకుఁ బొమ్ము. మధ్య కలుగు విఘ్నములు నించుకేని పాటిసేయకుము. అట నీకుఁ జతురంగ సేనలు లభించును. వాని సహాయముతో ననాయాసముగఁ బ్రతిపక్షుల జయించి రాజ్యాభివృద్ధి గావించుకొనుము. సంపదలు హెచ్చినకొలఁది నడఁకువ వృద్ధిఁ జేసికొనుము. ఔదార్యమును వ్రతముగ గ్రహింపుము. లక్ష్మీనారాయణ పూజయు నుమామహేశ్వర పూజయు గోబ్రాహ్మణ భక్తియు నాచరణీయ ధర్మములు. పరదారాపేక్షయు, నసత్యసంభాషణమువర్జించి యెంత కాలము వర్తింతువో యంతవఱ కీదివ్యాయుధములు వాంఛితము లొసంగుచుండు" నని పద్మాక్షీదేవి యానతీయ వెంటనే

మాధవవర్మ గుహలోఁ బ్రవేశించెను. ప్రతిభావతి యగు పద్మాక్షిదేవి ప్రభావము వలన మాధవవర్మ కామార్గ మంతయుఁ గంటకమయముగఁ గన్పించెను. దానిని బాటి సేయక సాహసముతో ముందడుగు వేసెను. భూతప్రేత పిశాచ శాకినీ ఢాకినీ న్యాదిగ్రహసముదాయము భయంకరముగ ముందుఁ గనుపించెను. వ్యాఘ్ర సింహ మాతంగ సర్పాదులు మార్గమున నావరించి యున్నట్లుఁ బొడకట్టెను. గుహాంతరము మాఱు మ్రోగుచుండ భయంకర ధ్వానములు నానారీతుల వినబడెను. ప్రతిపదమున కేదియో భయంకరమగు విఘ్నము తోఁచెను. వీరచూడామణియు ధైర్యశాలియు నిశ్చలచిత్తుఁడు నగు మాధవవర్మ యంతరాయముల నించుకేని పాటిసేయక యొక జాము సేపు గుహాంతరాళమునఁ బ్రయాణము చేసెను. ముందొక కలకలము వినవచ్చెను. మఱికొంతదూర మరిగె సాహసముతోఁ జనుదేర వీరుల సింహనాదములు, గజబృందముల ఘీంకారములు, తురంగముల హేషలు, కాహళ మృదంగ భేరీ గోముఖాది వీరాంగనినాదములు ప్రళయకాల కాలాంబోధర గర్జాసన్నిభంబులై వినఁబడెను. అంతలోఁ దెల్లవారెను. దట్టముగఁ గందరమందిరమునఁ బెనగొన్న చీఁకటులు పలుచఁబడెను. బాలభానుని రక్తకిరణములు కందరాంతరమున వసంతముఁ జల్లుచుండెను. మాధవవర్మ యా యుషఃకాల విభవమును జూచి యానందించుచు మిగుల నుత్సాహముతో నింకఁ గొంతదూరము నిర్గమించెను.

ఒక విశాలమగు స్థలమున నలువదివేల మదగజములు, పంద్రెండులక్షల తురంగములు, పదునేడు లక్షల పదాతి వర్గము మూఁకగ నుండెను. సేనానాయకుఁడు దివ్యాంబరంబులతో సువర్ణాసులతో నిండిన యొక గుహాద్వారమున శిలపై నాసీనుఁడై యుండెను. మాధవవర్మ యటుఁ బ్రవేశించెను. వెంటనే కరములు ముకుళించి పదాతు లందఱు మాధవవర్మ కంకితులైరి. సేనానాయకుఁడు నమస్కరించి మాధవవర్మను సమీపించి "రాజకుమారా! పద్మాక్షీదేవి యనుగ్రహమునకై కలకాలమునుండి యిట వేచియున్నారము. మానోములు ఫలించినవి. ఆయమ యాజ్ఞ యిచ్చిన మాధవవర్మ నీవే కానోపు. ఈ బలమంతయు నీ యధీనము గావించుచున్నాఁడను. ధనకనక వస్తువాహన విశేషంబుల యథావిధి వినియోగించి అనుమకొండలో సామ్రాజ్యమొండు స్థాపింపవలయు" నని యాతెఁడు తెలిపి యంతర్హితుండయ్యెను.

మాధవవర్మ కైవదస్తమగు నీ బలముతో బయలు వెడలినట్లుఁ బ్రతాపచరిత్రమునఁ గలదు. ఇది యమానుషమని కొందఱు విశ్వసింపరేమో! ఎట్లైననేమి పద్మాక్షీదేవి యనుగ్రహాతిశయమువలన మాధవవర్మకుఁ జతురంగబలము లభించెను. వెంటనే మాధవవర్మ బయలుదేఱి బలము లన్నింటిని హనుమకొండ గవనియొద్ద నుంచి వారి కాహారాధికములకు వలయు నేర్పాటులు గావించి తానొక్కరుండు గృహమున కరిగెను.

కొమారుండు రాత్రి నుండి కాన రాకుంటచే సిరియాలదేవి యేమియుఁ దోఁచక విచార సాగరమున మునింగి యుండెను. మాధవ శర్మయు, నాతని ధర్మ పత్నియు నాయమకు హితము నెఱింగించుచుఁ గుమారుం డచిర కాలంబున రాఁగలండని యోదార్చు చుండిరి. పెంచిన కారణంబున సిరియాల దేవికంటె వీరిరువురు లోలోనఁ బరితాపముఁ బొందుచుఁ గుమారుఁడు రామికి హేతువు లనేక విధముల నూహింప సాగిరి. ప్రత్యర్థు లెవరేని బాలుని గడ తేర్చిరేమో యను భయమా మువ్వురి హృదయములఁ గలఁచి వేయుచుండెను. ప్రపంచ మంతయు వారి కంధకార బంధురముగ శోకభూతమునకు నృత్యాగారముగఁ గానుపించెను. ఇంతలో మాధవవర్మ యటకుఁ జనుదెంచి దేవీ ప్రదత్తములగు ఖడ్గఘోటకముల నొకవేదికపై నుంచి తల్లికి, మాధవశర్మకు, నాతని ధర్మపత్నికి నమస్కరించి రాత్రి తానురాని కారణము దెలిపి పద్మాక్షీదేవి యనుగ్రహించిన యాయుధ రాజముల వారికిం జూపి గత రాత్రి కథాంశము లన్నియుఁ బూసగ్రుచ్చినటుల వారికి విన్నవించెను. విద్యుద్వేగమున నీయంశమంతయు నగరము నలుగెలంకుల నెగఁ బ్రాఁకెను జనులందఱీయంశము నాలకించి కుమారుని శక్తి సామర్థ్యములకు నచ్చెరువొందిరి. క్రమముగ నీవార్త హనుమకొండ రాజ్యము పరిపాలించు నెఱుకదేవరాజు చెవి సోఁకెను. చిరకాలము క్రింద నాయన అనుమకొండకు సిరియాల దేవి నేతెంచి యాశ్రమము కోరుటయుఁ బిమ్మట బల్లహుండు

దండయాత్ర కరుదెంచి సిరియాలదేవిని వెదకించుటయు మాత్ర మెఱుఁగును గాని పుత్రోత్పత్తియు, నా పుత్రుని శక్తి సామర్థ్యము వినలేదు. కుమారుని యమోఘశక్తి సామర్థ్యములు వినఁగానే యెఱుకదేసరాజు హృదయము సంచలించెను. అనుమకొండ రాజ్యమును బడయుటకై దేవి సన్నిధిని వరములు పొందివచ్చిన మాధవవర్మను శరణుగోరుట కంటెఁ దనకు గత్యంతరము లేదని యాతఁడు నిశ్చయించి కొని కర్తవ్యము నాలోచించు సమయమున నచ్చటికిఁ జారు లేతెంచి 'నగర ద్వారమున మాధవవర్మయను రాజకుమారుఁడు బలములతో విడిసి యున్నాఁడు. నేల యీనినట్లుఁ జతురంగ బలములు కానవచ్చుచున్నవి. ఏలిక కెఱింగింప వచ్చితి' మని విన్నవించిరి. ఎఱుకరా జున్నతమగు హర్మ్యము నెక్కి గవని యొద్దనున్న బలము నంతయు సందర్శించి దేవతావరప్రసాద విజయలక్ష్మి పరిష్వంగుఁ డగు మాధవ వర్మకు విధేయుఁడై రాజ్యము నొప్పగింప కున్నచో నెంతటి రాజన్యుఁడేని మానుషము నిలుపుకొనఁ జాలఁడని నిశ్చయించెను. గూఢచారులు సత్వరముగ నేతెంచి 'చతురంగ బలములతో ద్వారముచెంత విడిసిన మాధవవర్మ యను రాజపుత్రుండు భట్టాచార్యుండగు మాధవశర్మగృహమున కేగెను. ఏలిక కెఱింగింప వచ్చితి'మని విన్నవించిరి. వెంటనే యెఱుకదేవరాజు సర్వబలముల నాయితి పఱచి మంత్రి సామంతరాజ బంధు పరివృతుండై యుచిత వాహనంబు నెక్కి మాధవశర్మగృహమునకుం బయనం బయ్యెను. పౌరు

లందఱు రాజన్యుని ప్రయాణమును గూర్చి పలువిధములఁ దమలోఁదాము తలపోయు చుండిరి.

భటులుచూపిన మార్గము ననుసరించి యెఱుకుదేవ రాజు మాధవశర్మ గృహద్వారమున మదమాతంగమును డిగ్గి మంత్రిసామంతాదులతోఁ గృహాంతరమున కేఁగి మాధవ శర్మను, నాతని ధర్మపత్నిని, సిరిమాల దేవిని, గోటిసూర్య ప్రకాశుఁడగు మాధవవర్మను సందర్శించి యట నాసీనుఁ డయ్యెను. వైదికాచార పరాయణుఁడగు మాధవశర్మ యెఱుకుదేవరాజు తనగృహమున కరుదెంచుట తలంచి కుమారునకైనను దనకైనను నింతయనరాని సేఁగి మూడి తీఱునని నిశ్చయించుకొని పైనసంకల్పమమోఘము గనుక చేయునది లేదని యనుకొనెను. సిరిమాలదేవియు బ్రాహ్మణియుఁ గుమారునకు దైవమెట్టి యాపత్తులఁ గూర్ప సంకల్పించెనో యని పరిపరి విధముల విచారము నొందుచుండిరి.

ఎఱుకుదేవరాజు దేదీప్తఖడ్గఖేటకములతోఁ బ్రకాశించు మాధవవర్మను సమీపించి పాదములపై సాష్టాంగ ప్రణామము లాచరించి చేతనున్న వజ్రహారము నాతని కంఠమున నిడి "రాజపుత్రా! పెద్దవాఁడనైతిని. చిరకాలము రాజ్యము పరిపాలించి తనిసితిని. పుత్రపుత్రికా సంతానము లేమిం జేసి యీ రాజ్యము నెవరికి సమర్పింప వలయునాయని కలకాలమునుండి యోచించుచుంటిని. నాకాంక్ష ఫలించెను. అనుమకొండ రాజ్యలక్ష్మి యిప్పటికిఁ గృతకృత్యురా

లయ్యెను. రాజ్యలక్ష్మి వెదకుకొనుచు నీసన్నిధికిఁ జనుదెంచినది. అనుమకొండ రాజ్యమును వందనపూర్వకముగ నీకు సమర్పించు చున్నాడను. దయచేసి పరిగ్రహింపు'మని సహస్రభంగుల వేఁడుకొనెను. మాధవశర్మ యనుమతిననుసరించి మాధవవర్మ యందుల కంగీకరించి యెఱుకురాజుతో శుభముహూర్తమున నీయిచ్చవచ్చిన రాజ్యపరిగ్రహణము గావింతునని ప్రత్యుత్తరము నొసంగెను.

వందిమాగధులు స్తవము గావించుచుండ మంగళవాద్యముల ధ్వనులు భూనభోంతరములు నిండి మారుమోఁగుచుండ భూసురాశీర్వాద పురస్సరముగ మాధవశర్మ నిర్ణయించిన శుభలగ్నమున మాధవవర్మ అనుమకొండ సామ్రాజ్యమునకుఁ బట్టాభిషిక్తుఁ డయ్యెను. ఎఱుకుదేవరాజు మాధవవర్మకు సమస్తైశ్వర్యములు వశము గావించి దక్షిణకాశియనఁదగు నమరావతీ పుణ్యక్షేత్రమునకుఁ దపము గావించుటకై వెడలిపోయెను. పద్మాక్షీదేవి యొసంగిన సమస్త బలంబులు నెఱుకుదేవ రాజొసంగిన బలంబులు కలిపి, రాజ్యము మిగుల నభివృద్ధిలోనికిందెచ్చి మాధవవర్మ మిగుల జాగరూకతతో బరిపాలించుచుఁ గృతజ్ఞతాసూచకముగ మాధవశర్మకు నాతని ధర్మపత్నికి ధన కనకవస్తువాహనంబులు చీనిచీనాంబరముల నొసంగి యిచ్చవచ్చిన గ్రామముల నగ్రహారములుగా నిచ్చి యుత్తమోత్తములగు మంత్రుల యనుమతి ననుసరించి వర్తించుచుండెను.

రాజ్యవిభవముతోఁ దు… గొంది సమస్తైశ్వర్యముల ననుభవించుచు అనుమకొండసామ్రాజ్యమును శత్రుజన భీకరముగఁ బరిపాలించుచున్న తన పుత్త్రి రత్నమగు మాధవవర్మను వీక్షించి సిరియాలదేవి సానురాగముగ మాటలాడుచుఁ "కుమారా! నన్ను వీరమాత యని యనిపించుట ధర్మము. మీ జనకుని చెట్టఁబట్టి సమస్త భోగముల ననుభవించి వీరపత్ని ననిపించుకొంటిని. నీవలన వీరమాత నైతి నేని కృతార్థురాలనయ్యెద" నని పల్కెను. మాధవవర్మకుఁ దల్లియగు సిరియాలదేవి తెలుపు మాటలలోని భావము బోధకాదయ్యెను. తన ధర్మమును గూర్చి లోలోనఁ బలుమాఱు యోజించి నిశ్చితాంశము నెఱుంగనేరక మాధవవర్మ స్పష్టముగ నీ యభిప్రాయము నెఱింగింతువేని యవశ్య మొనరింతునని ప్రతిజ్ఞ చేసెను.

సిరియాలదేవి కుమారుని ప్రతిజ్ఞ యాలించి యానంద పరవశయై యిట్టులఁ జెప్పెను. "పుత్త్రి రత్నమా! సర్వభోగ్య సంభరితమగు మన కందార రాజ్యము పరాధీన మగుటచే నిన్నియిక్కట్టుల పాలైతిమి. ఇపుడు నీ కతన పూర్వ రాజ్యమును బడయఁగలుగుదు నేని నేను వీరమాతలలో నగ్రగణ్య నగుదును. మన కందార రాజ్యము నకు బల్లహుఁడు పాలకుఁడై వర్తించుచున్నాఁడు. వానిచే నేను మిగులఁ బరాభవింపఁ బడితిని. అక్రమముగ వాఁడు కచ్చెకుఁ గాలుద్రవ్వి యన్యాయముగఁ బశుసమూహ

మును దొంగిలించుకొని పోవుటయే గాక విభవాస్పదంబైన కందార రాజ్యంబు నంతయు విధ్వంసంబు గావించినాఁడు. ముందు ద్భవింపనున్న నీ వలన నెట్టి యిడుమపాటు నొందవలసి వచ్చునోయని యా మహాత్ముఁడు అనుమకొండ కేతెంచి నా కొఱకై వెదకించి బాధింపఁ బ్రయత్నించెను. పుణ్యశీలురగు నీ వీటి బ్రాహ్మణులును దయామయుఁడగు మాధవశర్మయు నన్ను బ్రతికించి నిన్ని యాంధ్రదేశమున కొసంగి పరమోపకారంబుఁ గావించిరి. కాన నీయందు రెండుధర్మము లిమిడియున్నవి. ధర్మనిర్వహణానంతరము గాని నీవు ఋణవిముక్తుఁడవు కాఁజాలవు. పరమోపకారము గావించి చంద్రవంశమును శాశ్వతముగ నిల్చునటుల ననుగ్రహించిన ఈ బ్రాహ్మణోత్తములందఱకు వృత్తిస్వాస్థ్యముల నొసంగి కృతజ్ఞత వెల్లడించుట ప్రధానకర్తవ్యము. బల్లహుని ఖండించి తద్రక్తముతోఁ బితృతర్పణము గావించి పూర్వాపహృతములగు పశువుల నన్నింటిని గొని తెచ్చి నాకు వీరమాతృనామము నొసంగుట నీ రెండవధర్మము. నీపవిత్రమగు జన్మమువలన నాజీవితము తరించినది. మీ జనకుఁడు బల్లహునిచే వధింపఁబడినటుల జనశ్రుతి కలదు. అదియు నిశ్చయమేని పరమునన్న యాతని యాత్మ కృతార్థత నొందఁగలదు. లేదా సజీవిగ నుండెనేని పుత్త్రసందర్శనముచేఁ గృతార్థుఁడు కాఁగలఁడు" ఇట్లు కుమారునకుఁ దెల్పి యంతఃపురమునకు వెడలిపోయెను.

మాతృసందేశము తనపూర్వ చరిత్రము వినినదాది యుత్సాహ మతిశయించి ప్రత్యర్థి మారణమునకు మాధవ వర్మ ప్రయాణము కా నిశ్చయించెను. భటులందఱు సంగ్రామమునకు సర్వసిద్ధముగ నుండిరి. బలములన్నియు నాయితము గావింపఁ బడియెను. విజయదుందుభులు డంగతరముల మాఱు మ్రోగుచుండ నొకానొక శుభ ముహూర్తమున వీరచూడామణి యగు మాధవవర్మ పితృతుల్యుఁ డగు మాధవశర్మ పెట్టిన శుభముహూర్తమున విజయయాత్రకుఁ బయనమయ్యెను. అనుకూల మృదులముగ వీచు పవమానమా రాజన్యునకు సుస్వాగతము నొసంగెను. ప్రకృతి యంతయు విజయచిహ్నముల సూచించుచుండెను. మాతృదేవీదత్తమగు శుభాశీర్వాదాదికము పరిగ్రహించి పద్మాక్షీదేవీ ప్రదత్తములగు దివ్యాయుధములు ధరించి పుణ్యకాంతలు హర్మ్యాగ్రముల నుండి పుష్పాక్షతలు చల్లుచుండఁ గటకముపైకి సమస్త బలములతో మాధవవర్మ జైత్రయాత్రకు బయలువెడలెను. సామంతాదులందఱు విధేయులై రాజన్యున కెదురేఁగి యుచిత సత్కారములు గావించి చతురంగసేనల శక్తికొలఁది సహాయము గావించిరి. అపరిమిత బలముతో బయలు వెడలి మాధవవర్మ కొన్ని మాసములకుఁ బ్రత్యర్థి రాజ్యమగు కటకము చేరెను. సైనికులందఱు శిబిరముల నెలకొల్పికొనిరి. సేనానాయకులు సంగరమునకు సర్వసిద్ధముగనుండిరి. కోపతీవ్రముచేఁ బ్రత్యర్థి సంహరణ దివ్యకాలము కొఱకు నిరీక్షించుచున్న మాధవవర్మ

గూఢచారులవలనఁ గటకరాజ్య పరిస్థితులు, బలాధిక్యములు రహస్యముగ నెఱింగి ప్రాకారాదికములన్నిటి నరసి తెల్లవాఱిన గోట ముట్టడింపవలయునని ప్రధాన సేనానాయకున కాజ్ఞాపించెను. ఆకస్మికముగ మ్రోగుచున్న జనఘోషకు నాలకించి బల్లహుఁ డాశ్చర్యమునొంది యెవఁడు తన కోపాగ్ని కాహుతిగా నెంచెనో తెలిసికొందునుగాక యని బల్లహుఁడు బలముల నన్నింటిని తత్క్షణమునచే సమాయత్తపఱచి ప్రతిపక్ష బలముతోఁ బోరుసేయ నారంభించెను. ఇరువాగులు పోరు నకుఁ దలపడెను. మాధవవర్మ సైనికులందఱు కుచితమగు స్థానముల నొసంగి యుద్ధనిపుణులగు వారికి సేనానాయకత్వ మునిచ్చి కోట నలువైపుల నొక్కమాఱె ముట్టడించెను. బల్లహుఁడు ప్రతిశిబిరమున కేఁగుచు భటులఁ బరామర్శించుచు నుచితవిధానముల నెఱింగించుచుఁ దనబలమును మిగులఁ బ్రోత్సహించు చుండెను. కాని బల్లహునకు విజయముపై నాస యెన్నఁడో యంతరించెను. సంగ్రామ ప్రయత్నములో నాతఁ డుండకపోవుటచే స్థలాంతరములలో నున్న బలమునంతయు రప్పింప వీలుకాదయ్యెను. ఆహార పదార్థములు సైతము చాలినంతగ లేకుండెను. ప్రతిపక్షుల సైన్యము లెక్కపెట్టరానంత విశేషముగ నుండెను. ఆసైన్య మునకు రాజెవ్వఁడో, యాతఁ డేరాజ్యమునకుఁ బరిపాల కుఁడో, నాఁటికి విజృంభణమునకే సొలయు బల్లహుఁ డెఱుం గఁడు. తీవ్రముగ బల్లహుని సైన్యము మాధవవర్మ సైన్య ముతో గొన్ని మాసములు పోరాడెను. జవసత్త్వములు

క్షీణించుట వలనను, ఆహారపదార్థములు [illegible]పోవుటవల
నను చేయునది లేక పరాజయము దిగఁద్రావి బల్లహుఁడు
మాధవవర్మను శరణుగోరెను. తీవ్రకోధ పీడితుఁడగు
మాధవవర్మ యాతని బంధించి తాను సోమభూపాలుని తన
యుఁడననియు సోమరాజును వంచించినందులకుఁ బహుధన
మును దొంగిలించినందులకు, సిరియాలదేవిని బరాభవింప
యత్నించినందులకుఁ గందారరాజ్యమును హరించినందులకు
నీ వెట్టిశిక్ష కేని యర్హుఁడవు. క్షమింప వీలులేదనుచు
కఠినముగ నివేదించి వీరులగు సేనానులను బిలిపించి పశు
ధనమునంతయుఁ గోష్ఠములనుండి తొలఁగించి కందారమునకు
జేర్పుఁడని యాజ్ఞాపించెను. బల్లహుని సైన్యమంతయు
మాధవవర్మ హస్తగతమయ్యెను. దయా భూషణుఁడగు
మాధవవర్మ బల్లహునిచేఁ జెఱబెట్టఁబడిన రాజులనందఱ
విడిపించి వారల నుచితగౌరవంబులతోఁ గందార రాజ్యము
నకుఁ గొనిరండని కొందఱు ప్రధానులతోఁ దెల్పి వలయు
సైన్యమును సహాయముగఁ బంపెను. మాధవవర్మ విజయ
స్తంభమును గటకములో నెలకొల్పి నిజపురాభిముఖుఁడై
బంధితుఁడగు బల్లహునితోఁ దదితర రాజన్యులతో బయలు
దేరి కొన్నాళ్ళు శ్రమనివారణార్థము మధ్యమధ్య నివసించుచు
మార్గమధ్యముననున్న రాజులవలన భూస్వాములవలనఁ గప్ప
ములఁ బుచ్చుకొని వారల సామంతులుగఁ జేసికొనుచుఁ బితృ
స్థలమగు కందారమునకుఁ జేరెను. ప్రధానామాత్యుఁ డంతకు
మున్ను బంపినచారులవలన మాధవవర్మ కటకేశ్వరుని సంగ్రామ

రంగమున నిర్జించి జీవగ్రాహిఁగఁ జేకొని పశుధనముతో జయలక్ష్మితోఁ బిత్రురాజ్యమున కేఁగుదెంచు వార్తనాలకించి మాధవశర్మయు సిరియాలదేవియు సంతోషితాంతరంగులై కుమారుని ప్రజ్ఞాదికముల కానందించుచు, నిజనివాసము నుండి బయలు వెడలి, కందారమునకు మున్ముందె చేరి మాధవవర్మకు సుస్వాగతము నొసంగిరి. వినయముతో మాధవవర్మ సిరియాలదేవికి, మాధవశర్మకు నమస్కరించి విజయాదికము నంతయు నివేదించెను. వారిద్వురు తనయు నాశీర్వదించి శుభముహూర్తమునఁ బిత్రురాజ్యము మాధవ వర్మకుఁ బట్టాభిషేకముఁ జేయనిర్ణయించిరి. పురవాస్తవ్యులు పట్టరాని సంతసముతో సోమరాజు తనయుఁడు మఱల రాజ్యమునకు వచ్చుట శుభసూచకమని సహస్రభంగుల నానందించిరి. సర్వసంపత్సమృద్ధమగు నా కందారపురమును బౌరులు చక్కఁగ నలంకరించి పట్టాభిషేక సుదినమునకై ప్రతీక్షించుచుండిరి. సకాలమునకు బంధుమిత్రులగు రాజన్యు లను బశుధనమును జేకొని ప్రధానులు, సైనికులు, కందార రాజ్యమునకు జేరిరి. రాజ్యమునకు సంబంధించిన సర్వగ్రామ ములనుండి వేదవేదాంగ వేత్తలగు బ్రాహ్మణోత్తములు, సంగీతసాహిత్యవేత్తలు, వినోదజ్ఞులు, రాజకార్యధురంధరులు రావింపఁ బడిరి.

సర్వశాస్త్ర వేత్తయగు మాధవశర్మ యాగమాను సారముగ మంత్రములఁబఠించి శాస్త్రోక్తముగ మాధవ

వర్షకుఁ గంధారరాజ్యమును బట్టాభిషేకముఁ గావించెను. మాధవవర్మ బంధవిముక్తు లగు రాజన్యుల నందఱను గౌరవించి యుచిత సత్కారములు గావించి కప్పముల నిర్ణయించి యెవరి రాజ్యమునకు వారల నంపెను. అంగారక రాజన్యుఁడు తన పూర్వనివాసము పేలుపుమన శిరము వంచికొని మాఱు పలుకఁ డయ్యెను. అతని దీనవదన మందఱకు విచారకరముగ నుండెను. మలినాంబరముతో మాసిన తలతో నున్న యాతని యాకారమును జూచి మున్నతని నెటనో కాంచియుంటిమని ప్రజలు తలంచిరి. మాధవవర్మ యెన్ని విధముల సగౌరవంబుగఁ బ్రశ్నించుచున్నను నా బంధోన్ముక్తుండు ప్రత్యుత్తరము నొసంగఁ డయ్యెను. ఈ యంశము నాలకించి సిరియాలదేవి సభారంగమున కేతెంచి యా వ్యక్తిని గాంచి నిలువున నీరై నిలువబడి పోయెను. ఆ వ్యక్తియుఁ దస్మయుఁ డయ్యెను. కొంతసేపటికి సిరియాలదేవి తెలివిఁ దెచ్చుకొని రాజ్యలక్ష్మీకలితుఁడగు కుమారుని హస్తము గొని మా బంధోన్ముక్తుని పాదములపై వ్రాలి, రాజన్యా! అజ్ఞాతను, అనన్యగతికను, దీనురాలను కనికరింపు' మనియుఁ బ్రజలముచేఁ బ్రార్థనము గావించుచు, మాధవవర్మా! ఈ మహాత్ముఁడే నీ జనకుఁడు. కారాగార పరాభవాదికముచే మిగులఁ గృశించి యున్నాఁడు. దైవవశమునఁ దానొంటిన దుస్థితినిఁ దలంచుకొని నాత్మగోపనము గావించు చున్నాఁడని ముక్తకంఠముతోఁ బలికెను.

సభ్యులందఱు నిర్ఘాంతపోయి సోమభూపాలకుని కరుణాస్వభావము గనుగొని మిగుల విచారపడిరి. మాధవశర్మ సోమరాజును బరామర్శించి పట్టణమున కెంతవారలకేని యనర్థములు రాక మానవనియు గష్టసుఖములు వెనువెంట ననుభవింపఁ దప్పదనియుఁ జెప్పెను. సిరియాలదేవి కంధారరాజ్యమును వదలినది మొదలు నాఁటివఱకు జరిగిన కథయంతయు నివేదించెను. విచారవిస్మయములతో సోమరాజా యంశము నంతయు నాలకించెను. సర్వమాతని కిందజాలమువలె నుండెను. తన ధర్మపత్నిని మరల సందర్శింపఁ గలననిగాని కారాగారమునుండి విముక్తుడను గాఁగలనని కాని సోమరాజు తలంచి యుండకపోవుటచే నాతఁడెంతయో యానందించి తన సుకృతమును దాన ప్రశంసించికొనుచు మాధవశర్మకు నమస్కరించి యర్ధాంగి నాదరించి తనయుని గౌఁగిలించు కొని తన్మయమునఁ జాలసేపు మాటలాడక పోయెను. ఈదృశ్యమునంతయుఁ గాంచుచున్న పౌరులు చిత్తరువులవలె నిలువఁబడిపోయిరి. పాదపీఠము చెంత బంధితుఁడై పడియున్న బల్లహుఁడు దీనస్వరముతో 'సోమరాజా! నీకు మిగుల ద్రోహము గావించితిని. సిరియాలదేవి! నీయెడ మిగుల నపచారము గావించితిని. మాధవవర్మా! నీప్రభావము నెఱుంగక ప్రతిఘటించితిని. నన్ను క్షమించుట కర్తవ్యము. పూర్వ దురంతములు స్మరించి విచారపడు నీదీనుని కనిక రించుట కర్తవ్యము' నని యొక్కపెట్టున వాపోయెను.

సోమరాజు బల్లహునిఁ గరుణించి, తనయునిఁ గాంచి 'పుత్రికా
యీతనివలన నపరాధంబుగాని యుంకిలిని గావించుకొని
క్షమింపు' మని తెలిపెను. మాధవవర్మ బల్లహునివలనఁ
బసుమాఁడుకోళ్ళు సువర్ణనాణకములు నపరాధము క్రిందఁ
గొని యాదాయములో నాలవభాగము సుంకముగఁ బ్రతి
సంవత్సరము నిచ్చునటుల నాజ్ఞాపించి పిలిచి పెట్టెను.

మాధవవర్మ రాజకుమారుని గాంచి "కుమారా!
కలియుగంబున క్షత్రియప్రసాదంబు స్వీకరించుట బ్రాహ్మణు
లకుండగదు. బల్లహుని దురితశమనార్థమై మేము సిద్ధేశ్వ
రాలయమున సిరియాలదేవి యొసంగిన ప్రసాదము స్వీకరిం
చితిమి. ఈయనాచార దోషము శాంతినొందుటకై
మేమందఱము దీర్ఘకాలము జపతపోనియమములచేఁ గాల
క్షేపముగావింప వలయును. కాన నాజ్ఞ యి"మ్మని యడిగెను.
బ్రాహ్మణోత్తముల పాదములను బంగారుపళ్లెరములోఁ గడిగి
మాధవవర్మ యందఱకు వారి యర్హతానుసారముగ
గోదావరీ తీరముననున్న రెండువేల గ్రామముల నగ్రహార
ములుగ నొసంగి యమోఘములగు నాశీర్వాదముల
నొందెను. చోళేశ్వరుఁడు మాధవవర్మ పరాక్రమాది
కముల నాలకించి తన పుత్రికనొసంగి కొంతరాజ్యమును
సమర్పించెను. పితృసందేశమును మాతృసందేశమును లక్ష్య
మునందుంచుకొని మాధవవర్మ యాంధ్రదేశమును జిరకా
లము పరిపాలించెను. వీరచూడామణియగు నీమాధవవర్మ

చరిత్రము చరిత్రాదులయందు శాసనాద్యాధారములచే నిరూపింపఁబడనంత మాత్రమున విశ్వసింపమనుట సాహసము. ఈతని చరిత్రము కొఱకు నిజాము రాష్ట్రమున మిగులఁ బరిశోధించుట మిగుల నావశ్యకము. ఈ రాజన్యుఁడు ధర్మబుద్ధియై చిరకాలము రాజ్యముపాలించి యనేక మహాకార్యముల గావించెను. క్రీస్తుశకము ౨౦౦ ప్రాంతములో నీరాజ శిరోమణి యున్నట్లు లూహింపవచ్చును.

మహామండలేశ్వరుఁడగు మాధవవర్మ చిరకాలము రాజ్యమేలి యనూనప్రాపులగు తనయులఁబడసెను. అందొక తనయుఁడు చింతగింజ తున్కొని జీవించు నొక పేదరాలి తనయుని ప్రమాదవశమున జంపెను. మాధవవర్మ యీయంశము నిగుల జాగరూకతగ విచారించి తనయుఁడు దోషియని తెలిసికొని పుత్త్రవాత్సల్యము దగఁద్రావి యాతని కురిశిక్ష విధించెను. మల్లేశ్వరస్వామి మాధవవర్మన్యాయబుద్ధి కానందించి మృతుఁడగు బీదబాలుని రాజపుత్రుని బ్రతికించు టయేగాక సువర్ణవర్షము నైతము కురిపించెను. ఈయంశము పంద్రెండవ శతాబ్దమున పల్లకేత భూపాలుండు బెజవాడమల్లే శ్వరాలయములోని యొక శాసనములో వ్రాయించెను. దీని వలన మాధవవర్మ యెంత న్యాయశీలుఁడో ధర్మస్వరూపుఁడో తెలిసికొనవచ్చును. మాధవవర్మగణించి చిరకాలమైనను నాతనికీర్తి నేఁటికి శాశ్వతముగ నున్నది. ఆంధ్రరత్నమగు నీరాజన్యుని చరిత్రము ప్రశంసాపాత్రము.

(కొందఱు మాధవవర్మ బల్లహుని వధించి యాతని తనయునకు రాజ్యము నొసంగెననియు సోమరాజు బల్లహునిచే వధింపఁబడెననియుఁ జెప్పుచున్నారు. అంతకంటె యుక్తియుక్తముగ నుండుటచే నీకథ నిట నుదహరించితిమి. వీరశిరోమణి యగు మాధవవర్మ జీవితము మనకందఱకుఁ బఠనీయమని యాంధ్రసోదరులకు విన్నవించుచున్నారము.)

విష్ణువర్ధనుఁడు.

ఆంధ్రవీరులలోఁ జాళుక్యులు మిగులఁ బ్రసిద్ధులు. వీరల నామము దేశచరిత్రముల యందుఁ జిరకాలమునుండి వినఁబడుచున్నది. మనచరిత్రకారులు విషయసుబోధమునకుఁ గాను రాజమహేంద్రవర ప్రాంతము పాలించిన వారిని దూర్పుచాళుక్యులనియు, నిజాంరాష్ట్రము నందలి కుంతల దేశమును పాలించినవారిని బశ్చిమచాళుక్యులనియుఁ బేరిడిరి. మనమిపుడు చదువబోవు ప్రసిద్ధ పురుషుఁడును, వీరోత్తంసుఁడునగు విష్ణువర్ధన మహారాజీయుభయ వంశజులకు మూలపురుషుఁడు. చాళుక్యరాజుల చరిత్రములలో నీ యనఘుని జీవితచరిత్రము మేలుబంతిగానున్నది.

చాళుక్యుల జన్మాదికములను గూర్చి యనేక కథలు గలవు. గ్రంథములందు, శాసనములందును జాళుక్యులు

చంద్రవంశ క్షత్రియులుగాఁ జెప్పబడిరి. బ్రహ్మదేవుఁ డొక నాఁడు పేరోలగమున నుండఁగా నచటకు సురపరివృతుఁడగు దేవేంద్రుఁ డరుదెంచి యుచిత సత్కారములొంది యాసనాసీనుఁడై 'వాణీవల్లభా! కలియుగ మాహాత్మ్యమునఁగాఁబోలు ధర్మము సన్నగిల్లినది. మనుజులు యజ్ఞయాగాది క్రతువులు చేయుటలేదు. ప్రజలను ధర్మమార్గమునఁ ద్రిప్పఁగల రాజును సృజింపు' మని వేఁడుకొనెను. బ్రహ్మ యందుల కంగీకరించి ఇంద్రుని బంపివేసెను. ఉత్తముఁడగు రాజును సృజింప వలయునను నాందోళనములో నుండి బ్రహ్మ అర్ఘ్యమిడుటకై జలము పైకెత్తగా నతని చులుకము (పుడిసిలి) నుండి తేజస్సంపన్నుఁడు, వీరవతంసుఁడునగు నొక మహాపురుషుఁ డుద్భవ మయ్యెను. ఆ వీరుఁడు బ్రహ్మను జూచి 'నన్నేల సృజించినాడవు? నాకర్తవ్య మేది?' యని యడుగఁగా 'నీవు చులుకమునందు జనించితివి గావున చాళుక్యుడవు. ధర్మము దప్పనీయక ప్రజలఁ బాలించి యుత్తమ క్షత్రియవంశమునకుఁ గర్తవు గ' మ్మని యాశీర్వదించి వానిని భూలోకమునకుఁ బంపెను. తరువాత చాళుక్యుఁడు తపస్సంపదచేఁ గొప్పశక్తి గడించి రాజ్యము స్థాపించెను. ఈయన రాజధాని యయోధ్య. ఈయన వంశమున మిగులఁ బ్రసిద్ధులగు హారితుఁడు, మానవ్యుఁడు అను నిద్దరు వీరులు జనించిరి. తరువాత నీవంశీయులలోఁ గొందరు దక్షిణాపథమునకు వచ్చి స్వతంత్ర రాజ్యములు స్థాపించి యాక్షమతము నుద్ధ

రించిరి. ఈ చాళుక్యులను మానవ్యసగోత్రులని వ్యవహరించుచున్నారు.

దక్షిణాపథమునఁ బ్రసిద్ధుఁడై యున్న విజయాదిత్యుఁడను చాళుక్యరాజు అపరిమితసైనికబలముతో దండయాత్రకు బయలువెడలి త్రిలోచనపల్లవుఁడను సుప్రసిద్ధనృపాలుని రాజ్యమును హరింపనెంచి చిరకాలము యుద్ధముగావించెను. పరాక్రమశాలియగు త్రిలోచన పల్లవుఁడు ఆ కాలమునఁ బ్రసిద్ధులగు పల్లవరాజులను సహాయముగాఁ దీసికొని విజయాదిత్యునితో నెలలతరబడి పోరాడి యాతని మడియించెను. సైనికులందఱు రాజుపడుటఁజూచి చెల్లాచెదరై పోయిరి. విజయాదిత్యుని పట్టపుభార్య యాసమయమున గర్భవతిగానుండెను. స్వార్థపరాయణు లగు సైనికులు భటులు తమప్రాణముల దాఁ మేఁగుటచే రాణి దిక్కుమాలినదై విరోధిరాజులచేఁ బట్టువడిన నాపద కలుగునేమోయని చాల విచారపడెను. గర్భవతిగా నుండుటచేఁ జాళుక్యవంశాంకురమును దగ్ధముచేసి సహగమనము గావించుట కంగీకరింపక పోయెను. త్రిలోచనపల్లవుని ధాటికి వెఱచి రాజమహిషి కెవరును తావోసంగరైరి. విశ్వాసపాత్రురాండ్రగు పరిచారికలు, పురోహితుఁడు జాగరూకతగా రాజపత్నిని గాపాడి శిబిరమునుండి యర్ధరాత్రమున నామెను వెంటనిడికొని మహారణ్యమునకుఁ జేరి కొన్నిదినములకు ముదివేము అను నగ్రహారమునకుఁ జేర్చిరి. అగ్రహారాధిపతి పేరు విష్ణువర్ధనభట్టారకుఁడు. సమస్త

శాస్త్ర పారంగతుఁడు. అతిథిపూజా పరాయణుఁడగు నీ బ్రాహ్మణుఁడు తన యగ్రహారమునకు వచ్చిన నూతనుల నందఱను గృహమునకు రావించి యాతిథ్యమొసంగి సత్కరించెను. చాళుక్యపురోహితుఁడగు బ్రాహ్మణుఁడు విష్ణువర్ధన భట్టారకునితోఁ నేకాంతమునఁ జాళుక్యవంశమునకుఁ గలిగిన విప్లవము, విజయాదిత్యుని యకాలమరణము నివేదించి రాజపత్ని నాయనపాదములపైఁ బడవేసి చాళుక్య వంశాంకురమును గర్భమున ధరించిన యీసాధ్విని గాపాడుమని వేఁడుకొనెను. విజయాదిత్యుని, నాతని ధర్మపత్నిని స్వయముగా నెఱింగినవాఁడుకాన విష్ణువర్ధనుఁడు గతమునకుఁ జింతించి రాజపత్నిని నోదార్చి పుత్రికాభావముతోఁ బ్రేమింతునని వాగ్దానము గావించి రాజపత్నిని దనయింట నుంచికొని వేయికనులతోఁ గాపాడుచుండెను.

విష్ణువర్ధన భట్టారకుఁడు సమయోచితములగు పురాణ కథాదికముచే భర్తృచింతయంతయు రాజపత్నికి మఱపునకు వచ్చునటులఁ జేసి వీరమాతవు గమ్మని యాశీర్వదించెను. నవమాసములు నిండినపిమ్మట నొక శుభ ముహూర్తమున రాజపత్ని తేజోవంతుఁడును, రూపవంతుఁడునునగు నొక కుమారునిగనెను. విష్ణువర్ధన భట్టారకుఁడా బాలునిజననకాలమునుబట్టి జాతకము వ్రాసి యీబాలుఁడు పూర్ణాయుర్దాయ సముపేతుఁడై యాంధ్రదేశము నంతయుఁ బరిపాలించురాజు కాఁగలఁడని తెలిసికొని మిగుల వైభవముగా జాతకర్మాదిక

ములు ముగించెను. రాజపత్ని, విష్ణువర్ధనభట్టారకుఁడు తన కొనరించిన మేలునకుఁ, దనవంశమునిలిపికావించిన మహోప కారమునకుఁ బ్రతిఫలముగఁ దనకుమారునకు విష్ణువర్ధనుఁడని నామకరణము గావించెను. కొడుకులు లేరను విచారమునూని విష్ణువర్ధన భట్టారకుఁడా బాలుని దనకుమారునివలెనే గారాబముతోఁ బెంచి పెద్దవానిని జేసి బాల్యముననె పురాణవీరుల విక్రమములుబోధించి వేదము, శాస్త్రము, ధనుర్విద్య నేర్పించెను. సమస్తవిద్యలయందును నా బాలుఁడు ప్రవేశముగలవాఁడై సర్వశాస్త్రపారంగతుఁడై యొకానొక దినమునఁ దన తల్లియొద్దకేఁగి "మనలను క్షత్రియులని లోకులు చెప్పుకొనుచున్నారు. మనము బ్రాహ్మణ గృహములోఁ జిరకాలము నుండి యుండుటకుఁ గారణమేమి? నాతండ్రి యెవరు? నే నేశాఖకుఁ జెందినవాఁడనో యాజ్ఞయి"మ్మని యడిగెను. కుమారునిమాటలు విన్నంతన పట్టరాని దుఃఖమున రాజపత్ని పరితపించి కుమారున కేమియు బదులు చెప్పజాలక పోయెను.

విష్ణువర్ధన భట్టారకుఁడు విచారపరవశురాలై యున్న రాజపత్నిని జూచి "చింతిలఁగారణమేమి? నావలన నేమేని ప్రమాదము జరుగలేదుగదా? గడుసరియై నీకుమారుఁడేమేని నొవ్వనాఁడెనా? తెలుపు"మని పలువిధముల నడిగెను. విచారాతిశయమున రాజపత్ని బదులాడఁ జాలకపోయెను. విష్ణువర్ధనుఁడు బ్రాహ్మణోత్తమునకు నమస్కరించి తానే

తల్లి విచారపడుటకుఁ గారకుఁడనియుఁ దన కులశీలాదికములఁ బ్రశ్నించుటచే నితరుల బలవించుచున్నదనియును నివేదించెను. విష్ణువర్ధన భట్టారకుఁడు బాలుని జేరఁజీరి గతవృత్తాంతము, తల్లియచటికివచ్చిన హేతువు, తానామెను తనను సాదరముగఁ బోషించుచున్నవిషయము నివేదించెను. రాజకుమారుఁడు కనుల నెఱుపెక్క 'బ్రాహ్మణ శిరోమణి! తెలియక ముందు నీసొమ్ముదింటిని. నీకు ఋణపడియున్నాను. ఈజన్మమున నీఋణము తీర్చుకొనఁ గలుగుదునేని ధన్యుఁడను. నాతండ్రినిజంపిన పల్లవుల మారణముగావించుటయు నచిరకాలమున మహాసామ్రాజ్యము స్థాపించి మాకుటుంబమునెడ ననురాగముఁజూపిన ధన్యులగౌరవించుటయు నాకర్తవ్యము. నేనిఁక నాజ్ఞపుచ్చుకొందు సెలవిండనిపలికెను. బ్రాహ్మణుఁడు బాలుని పుత్రప్రీమతోఁ బెంచిన వాఁడగుటచే నెడబాటునకు సహింపజాలక నేనును నీవెంటవచ్చి నీకనుకూలముగు పరిచర్యగావింతుననెను. రాజపత్నియు కుమారుని విడువఁజాలక తాను రానుద్దేశించెను. బాలుఁ డట్టకేలకుఁ దండ్రివలెఁ దన్నుఁబెంచు బ్రాహ్మణోత్తముని దల్లిని ఒప్పించి వారివలన దివ్యాశీర్వాదములను బడసి తపశ్శక్తిచేఁగాని విజయము లభింపజాలఁదని మహారణ్యములకుఁ బోయెను. రాజకుమారునకు బయలదేఱినదిమొదలనేక శుభశకునములయ్యెను. అన్నియుఁ దన భావ్యభివృద్ధి సూచకములుగాఁ దలంచి దేవతానిలయమనియుఁ జాళుక్యుల తపోభూమి నియుఁ బేరొందిన చాళుక్యపర్వతమునకేఁగి రాజకుమారుడు

చిరకాలము తపస్సుచేసెను. సప్తమాతృకలతోఁ గుమార స్వామి యాబాలునకు ప్రత్యక్షమై "నీవెచటకేగినను సింహమువలె విజయము గడింతువుగాన విజయసింహ నామము ధరించుమనియుఁ దరువాత మీవంశము నిలుచుటకు విష్ణువర్ధన భట్టారకుఁడే కారణుఁడుగాన వంశీయులందఱు నామాంతమున విష్ణువర్ధనపదముఁ జేర్చుకొనుఁడని చెప్పి యాశీర్వదించి యంతర్ధాన మాయెను. కొంతసేపటికి శ్రీ మహావిష్ణువు ప్రత్యక్షమై వరాహధ్వజము నొసంగి యీ ధ్వజసహాయమున విరోధిరాజుల జయించి పేరుగాంచఁ గలవని యాశీర్వదించి యదృశ్య మయ్యెను. విజయసింహ బిరుదాంకుఁడగు విష్ణువర్ధనుఁడు గృహముచేరి బ్రాహ్మణోత్తమునకును దన తల్లికిని దానొందిన వరములను దెలిపెను. విష్ణువర్ధన భట్టారకుఁడు మిగుల సంతోషించి విజయసింహునకు దిగ్విజయయాత్ర గావింప నొక శుభముహూర్తము నిశ్చయించెను. తల్లి బాలునకు వీరవేషము వేసి యాశీర్వదించి పంపెను.

విజయసింహుఁడు దైవబలముతో జైత్రయాత్రకు బయలుదేఱు చున్నాఁడని విని రాష్ట్రకూటుల యెడలను బల్లవుల యెడలను ద్వేషభావముగల పౌరులనేకులు జయసింహునకు ధన సహాయము గావించిరి. తన తండ్రినాఁటి భటులలోఁ బలువురు తమకుఁ దామ వచ్చి జయసింహుని గలిసికొనిరి. అపరిమిత బలముతో బయలు దేఱిన విజయ

సింహుని ధాటికి రాజు లెవ్వరు నాఁగఁజాలక పోయిరి. ఆ కాలమునఁ బ్రసిద్ధులుగా నున్న కదంబరాజులు, గాంగ రాజులు కొంతవఱ కెదిరించి పరాజయ శరణ్యులై యంకితు లైరి. రాష్ట్రకూటులలో కృష్ణుడను రా జాకాలమునఁ బ్రసిద్ధుఁడుగా నుండి విస్తార విశాలమైన దేశమును పాలించు చుండెను. అతని కుమారుఁడు ఇంద్రవర్మ. తండ్రిని మించి తనరాజ్యమున విరోధియను వాఁడు లేకుండఁ జేసి శత్రుజన భీకరుండై రాజ్యము నేలుసమయమున విజయసింహుఁ డాతనిపైకి దండయాత్రకు వెడలెను. ఉభయసైన్యములకుఁ జిరకాలము భయంకర సంగ్రామము జరిగెను దురదృష్ట వంతుఁడగు ఇంద్రవర్మబలము సన్నగిల్లెను. చేయునది లేక యపజయము నిశ్చయమని తెలిసికొని విజయసింహుని శరణు వేఁడఁగా శరణాగతత్రాణ బిరుదాంకుఁడగు నారాజన్యుఁడు అపరాధము గాఁ గొంతధన మాతని నుండి కైకొని సామంతుఁడుగ నేర్పాటు చేసెను. పల్లవులపై సహజ ద్వేషభావముగల యీ రాజతిలకుఁడు చిక్కినపల్లవ రాజును జిక్కినటుల బంధించి తండ్రినాటిపగను వడ్డితోఁ గూడఁ దీర్చికొని దక్షిణాపథమున నింతటి రాజు లేఁడను ప్రతిష్ఠవహించెను.

విజయసింహుఁడు విజయయాత్ర ముగించి యగ్రహార మునకుఁ జేరి తన విజయకథలు తండ్రితో సమానుఁడగు విష్ణు వర్ధన భట్టారకునకుఁ దల్లికి నివేదించెను తరువాత నొకశుభ ముహూర్తమున చాళుక్య సామ్రాజ్యమును వాతాపియందు

నగరమునందు స్థాపించి ప్రాక్పశ్చిమ చాళుక్య వంశములు రెంటికిని మూలపురుషుఁ డయ్యెను. కాంచీ నగరమునందుఁ బల్లవరాజ్య మొకటి పూర్వకాలమునందు సుప్రసిద్ధము గానున్న వార్తవిని విజయసింహుఁ డపరిమిత బలసమేతుఁడై దండయాత్రకు బయలువెడలెను. పల్లవరాజీవర్తమానమువిని ప్రతిఘటించినచోఁ బాటు దక్కుటయు స్థిరమని తన కుమార్తె నాతని కొసంగి పరిణయము గావించి రాజ్యములోఁ గొంత భాగము నరణముగా నిచ్చెను. విజయ లక్ష్మితో, నృపాంగ లక్ష్మితో విజయసింహుఁడు తననగరము జేరి విజయాదిత్యుఁ డను కుమారుని గాంచెను. ఈ నృపాలుఁడు క్రీ శ. ౪౫౦ ప్రాంతమున నుండి యుండునని చరిత్రముల వలనఁ దెలియుచున్నది. ద్రవిడాంధ్ర కర్ణాట మహారాష్ట్ర దేశములు చిరకాలము పాలించి ధర్మ సంస్థాపనము గావించిన లోకోత్తర కీర్తిధురంధరులగు చాళుక్యులలో విజయ సింహుఁడు ప్రథమగణ్యుఁడు. ఈయన సంపూర్ణ జీవితము నెఱుంగుటకు నాధారము లింతవఱకు వలసినన్ని లభింప నందున విస్తరించి తెలుపవీలుకా దయ్యెను. అసహాయ స్థితి యందుండి స్వశక్తిచే లోకోత్తర ఖ్యాతినొందిన విజయసింహుని కార్యదీక్ష కార్యశూరులకు నాంధ్రసోదరులకు మార్గదర్శక మగుఁగాక!

రుద్రదేవ చక్రవర్తి.

ఆంధ్ర రాజన్యులలోఁ గాకతీయులు మిగుల సుప్రసిద్ధులు. "కాకతి" యనుపదము దేవికిఁ బర్యాయనామము. ఈవంశీయులు పూర్వము కాకతిదేవతకు భక్తులై యుంటచే వీరలను నాఁటనుండి కాకతీయులని వ్యవహరించు చున్నారు. "కాకతి" జైన దేవతయనియు నీవంశీయులలోఁ బూర్వులు జైనులుగనుండి యా దేవతను బూజించుచు నుండుటచేఁ గాకతీయులుగ వ్యవహరింపఁబడిరని తెలియు చున్నది. కాకతీయులలోఁ బూర్వుఁడు మహామండలేశ్వర బేతరాజు.

త్రిభువనమల్ల విక్రమాదిత్యుఁడను చాళుక్యరాజన్యుఁ డాంధ్ర కర్ణాట దేశంబులఁ బాలించుచుఁ బలువురను బ్రతినిధులుగ ముఖ్య నగరముల యందునుంచి వారలచే రాజ్యము నేలించి సుంకములఁ బడయుచు యాజమాన్యముఁ దనయం దుంచికొనెను. ఆకాలమున రాజప్రతినిధులుగ నున్నవారిలోఁ గాకతీయ వంశీయులు గూడఁ జేరియుండిరి. కాకతీయులు మొట్టమొదటఁ జాళుక్యులయొద్ద సామంతరాజులుగ రాజప్రతినిధులుగనుండి పరాక్రమముచేఁ బలుకువాసిచే బలము నభివృద్ధిఁ గావించికొని, లోకువగనున్న సామంతులఁ గొల్లగొని, రాజ్యవిప్లవములలో విజృంభించి సమీపదేశము నాక్రమించి కాలక్రమమున స్వతంత్ర రాజన్యులై యాంధ్రదేశము

నంతయు నప్రతిహత పరాక్రమమున మూఁడువందల సంవత్సరములు పరిపాలించిరి.

కాకతివంశీయులలోఁ బేరెన్నికగన్న మొదటి వీరుఁడు మహామండలేశ్వర ప్రోలరాజు. ఇతని కాలమున నాంధ్రదేశమునంతయు నేకచ్ఛత్రాధిపత్యముతోఁ బరిపాలనముఁ గావించుచున్న చాళుక్యవంశము కాలవశమున క్షీణించెను. సామంతులందఱు స్వతంత్రులై యెవరికిఁ జిక్కిన రాజ్యము వారు యథేచ్ఛముగా ననుభవింపసాగిరి. రాజ్యమునం దింత యనరాని విప్లవ ముదయించెను. బలవంతులు బలహీనులఁ బీడించుచుండిరి. సామంతులందఱు రాజ్యతృష్ణతోఁ బెనఁగులాడుచుండుటచే శాంతియనునది యాకాలమున లేదయ్యెను. విప్లవభేరి తెంపులేక యహోరాత్రముల మ్రోగుచుండెను. దేశీయుల కా సమయము ప్రళయకాలమును దలపింపఁ జేయుచుండెను. ఈ సందిగ్ధ సమయమునఁ గత్తి గట్టి యాంధ్రదేశము నుద్ధరించుటకు నిలిచిన మహానుభావుఁడే మహామండలేశ్వర ప్రోలరాజు.

ప్రోలరా జాకాలమున నున్న సామంతు లందఱకంటె బలసంపన్నుఁడు. అతని యాజ్ఞలోఁ జాళుక్యుల సేనయంతయు నుండెను. బొక్కసమున లెక్కయిడరానంత ద్రవ్యము సైతముండెను. దేశ మల్లకల్లోలముగ నున్న సంగతి గ్రహించి సమయజ్ఞుఁడును శూరశిరోమణియునగు ప్రోలరాజు శస్త్రోపజీవులగు సైనికులనందఱ సమావేశపరచి రొక్కమునంతయు

వ్యయము గావించి ప్రజాద్రోహము గావించుచు జనకంటకులై వర్తించు పూర్వ సామంతరాజుల నందఱ బంధించి స్వార్థావలంబనులగు నూతనులను సామంతులుగను రాజ ప్రతినిధులుగను నియోగించి అనుమకొండలో సాంధ్రి సామ్రాజ్యమును స్థాపించెను. దేశమంతయు సశాంతిమంతమైయున్న సమయములో జాతీయతా వర్ధనమునకై యాంధ్ర సామ్రాజ్యము నెలకొల్పి, యాఱిపోయిన చాళుక్యపరాక్రమ వహ్నిని రగులఁజేసి మాతృసేవ గావించిన ప్రోలరాజన్యుని జీవితము మన కసమగ్రముగ లభించియున్నది. ప్రోలరాజు నెలకొల్పిన సామ్రాజ్యము నేటికి విస్మృతికివచ్చినను నాఁటి శుభ చిహ్నము లింతవఱకు అనుమకొండ ప్రాంతమునఁ గానవచ్చుచున్నవి. జీర్ణచిహ్నములతో నాఁటి దుర్గములు, దేవళములు, ధర్మశాసనములు, రాచబాటలు, సరోవరములు, సింహద్వారములు గానవచ్చుచు నేటికిఁ గూడఁ బ్రాచీనాంధ్రదేశ చరిత్రకారులకుఁ జరిత్ర భిక్ష పెట్టుచున్నది.

ప్రోలరాజు కాలమున వర్ధమానపురము, పొలవాస, ధర్మపురి, మంత్రికూటము, దేవగిరి, కళ్యాణపురము లోనగు చోటుల బలవంతులగు చాళుక్య రాజ ప్రతినిధులు రాజ్యము చేయుచుండిరి. ఎవరికి వారు స్వతంత్రులై సంఘైక మత్యమునఁ గల మేలులు మఱచి వర్తింపఁ దొడంగిరి. ఆంధ్రదేశము భిన్నభిన్నముగ నుండెను. ఆంధ్రదేశమునకుఁ బ్రత్యేకరాజ్యము లేకున్న లాభము లేదని ప్రోలభూపాలుఁడు

అనుమకొండలో నాంధ్ర సామ్రాజ్యమును స్థాపించినది మొదలు తక్కుదుర్గాధ్యక్షులకుఁ బ్రోలరాజునకు వైరము పెచ్చుపెరిగెను. ప్రోలరాజు తనయావచ్ఛక్తిని సంగ్రామ రంగమునను గడపెను. దేశమంతయు నొక్కటి, యాంతఃపొక్కుండు నొకటియగుటచే నెడతెగక బలము వ్యర్థముచేసి ప్రతిఘటించిన రాజన్యుల నందఱను సామంతులుఁ జేసికొను వఱకుఁ జాలకాలము పట్టెను. మనము వర్ణింపఁబోవునది రుద్రదేవుని చరిత్రమైనను అతని పవిత్రజీవితమున కాధార భూతుఁడగు ప్రోలరాజు జీవితముగూడఁ బఠించుట యావశ్యకము కాకపోదు.

ప్రోలరాజు ఆంధ్రదేశ రత్నమనదగు అనుమకొండలో నాంధ్రసామ్రాజ్య రాజధానిని నెలకొల్పి చిరకాలమునకు దేశమున శాంతిస్థాపించెను. మరలఁ జాళుక్యరాజులలో నొకఁడు కొంతబలమును సంపాదించికొని ప్రోలరాజును లోఁబరచి కొనఁగనగాని తనపూర్వ రాజ్యమంతయు హస్తగతము గాదనితలంచి విశ్వనాథదేవుఁడను వీరవర్యుని, సేనానాయకుని గావించి యుచిత పరివారముతోఁ గుసుగు కొనసున్న యాంధ్ర సామ్రాజ్యము కాలప్రోయుంపఁ బంపెను. ప్రోలరాజు మొక్కవోని పరాక్రమముతో సేనానాయకుని సైన్యమును జెండాడి మూలచ్ఛేదనము గావింప దున్నచో శత్రువృక్షము మఱలఁ జిగిరించునని కళ్యాణ పురమును ముట్టడించి రాజవంశమును జెండివైచి విరోధు

యనువానిని లేకుండఁజేసి, ఖడ్గముదాల్చి తానొనర్చిన క్రూరకృత్యములు, హత్యలు స్మరించి పాపపరిహారార్థమై గంగాతీరమున దేవళములు, కోనేరులుగట్టించి జీవితశేషము పారమార్థిక చింతనముతోఁ గడప నిశ్చయించెను.

ప్రోలరాజు అనుమకొండ రాజ్యము పాలించుతఱి నొక చిత్రకథ జరిగెను. దూరవాసులగు పౌరులు కొందఱు రాజధానికి బండ్లతో వచ్చుచుండ అనుమకొండ రెండు క్రోసుల దూరములోనుండ నొక బండికాలు నేలలో దిగఁబడెను. మిగిలిన బండివాండ్రందఱు నాశకటచక్రమును పైకిలాగ నెంచి కృతార్థులు కారైరి. ఆశకటములకు సంబంధించిన జనులందఱు గ్రామములోనికేఁగి అనుమకొండ వాసులకీ యవస్థ తెలిపి జనసమూహమును సహాయముగొని బండ్లాఁగిన చోటుఁజేరి నేలలో నిరికికొనిన శకటచక్రమును బలమంతయు నుపయోగించి లాగసాగిరి. కొంతసేపటికి భూగర్భమునుండి శకటచక్రము బయటపడెను. దానికమ్మి యంతయు సువర్ణమయ మయ్యెను. కాలుదిగఁబడినచోట సువర్ణచ్ఛాయ వెల్లివిరియు చుండెను.

పౌరులావింత వేగమునఁబోయి ప్రోలరాజున కెఱిఁగించిరి. ఆతఁడు పరివారముతో బయలువెడలి యాప్రదేశము సందర్శింపనటనొక సువర్ణలింగము జ్యోతిర్మయమైనది కానవచ్చెను. రాజప్పుడు వెంటనే దానిని ద్రవ్వించి యాశకటము పై నెక్కించి రాజధానిలోఁ బ్రతిష్ఠింపనెంచెనుగాని యెంత

ప్రయత్నించినను ఎద్దు లా శకటమును లాగజాలవయ్యెను. చెంతనున్న బండ్లు విప్పించి కాండ్లు కట్టి తోలినను యెద్దులు మోరబిగించి ముందడుగు వేసిపోవ నెంత ప్రయత్నించినను బండి కదలకపోయెను. అది దైవమహాత్మ్యముగ భావించి దైవస్వరూపులు, మహానుభావులు, సర్వజ్ఞశిరోమణులు, కాళేశ్వర నివాసులు నగు రామారణ్యశ్రీ పాదులను, త్రికూట నివాసులు, హిడింబాశ్రమ నివాసులునగు శ్రీదండమహా మునుల రావించి వారికి విషయము ప్రోలరాజు విన్నవించెను. వారలు పూర్వోత్తర కథనంతయు నాలకించి యాసువర్ణ లింగమునకు నత్యంత భయభక్తులతో నభిషేకము చేయించి విభూతి శ్రీచందనమలంది వేదోక్తముగ సహస్రనామపూజ గావించి బిల్వపత్రములం బైనిగప్పి మహా నైవేద్యమును సమర్పించి 'హరహరా!' యని యెద్దులను దోలుమనిరి. శకటము తేలికగా నడువసాగెను. ప్రజలా మహాత్ముల శక్తికి విస్మయమునొందిరి.

రాజ్యాంగరహస్యవేత్తయు, పరబ్రహ్మ స్వరూపులును, విజ్ఞానరాశియగు రామారణ్యశ్రీ పాదులు ప్రోలరాజుతో ఇది సామాన్య సువర్ణలింగము కాదు. స్పర్శవేదిలింగము. దీనిని సోకినచో నినుము బంగారమగును. నూతనముగ నాలయము, పురము గట్టించి యందు దీనిని బ్రతిష్ఠింప వలయునని యూనతీయ సమ్మతించెను. రామారణ్యశ్రీపాదులు శ్రీవిద్యాధర చక్రమునుబట్టి కోటకు రేఖలువ్రాసి యగడ్తలు

త్రవ్వించి అనుమకొండవైపొక ద్వారమేర్పరచి చెంత నొక దివ్యాలయమున నా లింగమును ప్రతిష్ఠ చేయించెను. నూతనముగ నిర్మించిన పురమునకు నేకశిలానగరమని పేరుం బెట్టి శ్రీపాదులు నిజనివాసమునకరిగిరి స్పర్శవేదిలింగమునకు సోకించిన మాత్రమున దినమునకొక పుట్టియినుము అంతయు బంగారమగుచుండెను. రాజన్యుఁడు దానిని ధర్మార్థము వినియోగము చేయుచుండెను.

చిరకాలమునకుం బ్రోలరాజున కొక పుత్త్రుఁడు జనించెను. విధివిహితంబుగా నా బాలునకు నామకరణాది శుభకార్యంబులు నెఱవేర్చి మహోత్సవాగతులగు విద్వాంసులముందు రాజన్యుఁడు కుమారుని జన్మకాల నక్షత్రాదికముల విన్నవించి బాలుని భవిష్యజ్జీవితము నిర్ణయింపఁ బ్రార్థించెను. ప్రాజ్ఞోత్తములు తమలోం దాము సంశయించుచు గాబరాతో మాటాడ వెఱచిరి. చకితుండై రాజన్యుఁడు విద్వాంసుల సందర్శించి యంజలి మోడ్చి "కానక గన్న యీ కందునకు బాలారిష్టములు లేవుగదా! ఈశ్వర వరప్రసాదమున సంతాన వృక్షమునుండి లభించిన యీ ఫలము మా చేతినుండి తొలంగిపోవ భగవత్సంకల్పము కాదుగదా! ఆజ్ఞయిం"డని సదైన్యముగం బ్రశ్నించెను. విద్వాంసులు దూరమాలోచించి,

క. తనయెఱింగిన యర్థంబొరుఁ
డనఘా! యిది యెట్లు సెప్పుమని ♦ యడిగినఁ జె

ప్పనివాఁడును సత్యము జె
ప్పనివాఁడును ఘోరనరక ♦ పంకమునఁబడున్.

అను నీతివచనమును దలంచుకొని సత్యము చెప్పక దాచఁగూడదని రాజన్యునితో "ఆర్యా! ఈ కొమారుని వలన మీకు మరణము గలుగును. కొమారుఁడు చిరాయు శ్శోభితుడనుట కెట్టిసందియము లేదు" అని విన్నవించిరి. రాజు బ్రాహ్మణుల సగౌరవముగఁ బంపివైచి ప్రోలరాజు తనధర్మపత్నికీరహస్య మేకాంతమున నెఱింగించెను. ఆయ మయు నొకవైపు పుత్త్రప్రేమయు మఱియొకవైపు భర్తృభక్తి హృదయము నాక్రమింపఁ జాలసేపు నిశ్చేష్టురాలై కర్తవ్య భారము భర్తపైనుంచెను. ప్రోలరాజు కానకగలిగిన నెత్తురు కందును విడువఁజాలక ఆత్మమరణమున కియ్యకొనఁజాలక పత్నియనుమతిచొప్పున నాబాలకుని నర్ధరాత్రమున రహస్య ముగఁ గొనిపోయి స్వయంభూస్వామి మండపమున బొత్తులు పఱచి యందుఁ బరుండఁబెట్టె పుత్త్రమోహ విహ్వలయగు పత్నిచే బిడ్డనికిఁ బాలిప్పించి పుత్త్రబంధము త్రెంపుకొనఁ జాలక యెట్టులో బయటఁ బడెను.

మఱుచటిదినమున ఆలయ పరిచారకులు చూచుసరికిఁ గేవు కేవుమని యేడ్చు నీనెత్తుగుఱందును కాన్పించెను. వారలు వెంటనే యీరహస్యము నంతయు నర్చకులకు నివేదించిరి. వా రాశిశువును గాంచి దివ్యాకారశోభితుఁడగు నీబాలకుఁడు చక్రవర్తులయింట జనింపఁదగినవాఁడు. ఇట్టి దుర్గతికి లోను

గావలసిన యవస్థ యేమి కలిగెనో యని వానిని గొనిపోయి యింటనుంచి యారహస్యమును బ్రోలరాజునకు నివేదించిరి. రాజా బాలుఁడు తనకుమారుఁడే యని యెఱింగియు నెఱుంగని మాటల నటించి ప్రేమముఁ జంపుకొని యర్చకునితో ఎవఁడైన నేమి! పసిబిడ్డఁడు. రక్షింపఁదగినవాఁడు. యుక్తవయస్సువచ్చు వఱకుఁ గాపాడి విద్యాబుద్ధులునేర్పి వానిని సంస్థానమున కప్ప గింతురేని స్వతంత్రముగ జీవింపఁగలవాఁడగును. వీనిచే మాకుఁబుణ్యము పురుషార్థము కలుగును. బాలకుని పోషణ మునకగు వ్యయమును సంస్థానమే భరింపఁగల" దని చెప్పి బాలకుని సంరక్షణమునకై కొందఱు విశ్వాస యోగ్యులగు భటుల నియోగించెను. అర్చకులలోఁ బెద్దయగు రుద్రజియ్య యను నాతఁడా బాలుని పోషణభారము దన దలపై నుంచు కొని యుక్తవయస్సు వచ్చినపిదప విధ్యుక్తముగ నుపనయ నము గావించి బ్రాహ్మణ ధర్మానుసారముగ వేదశాస్త్రాది కము, క్షత్రియ ధర్మానుగుణముగ ధనుర్విద్యాదికము నేర్పి జాగరూకత నాబాలుని గాపాడసాగెను. అర్చకుఁడాబాలు నకు రుద్రదేవుఁడని నామకరణము గావించెను. ఈతఁడే మన కథానాయకుఁడు. పవిత్రవంశమున జనించినవాఁడును ఆంధ్రవాఙ్మయమునకు ఆంధ్రదేశమునకుఁ బ్రత్యేక వ్యక్తిత్వము సమకూర్పఁదగిన మహానుభావుఁడగుటచేఁ గాఁబోలు నీబాలకుఁడు స్వల్పపరిశ్రమచేతనే సర్వశాస్త్రపరి జ్ఞానము, శస్త్రవిద్యానైపుణ్యము గడించి సాటివారిలో సర్వ

విధముల నెన్నికకెక్కి యౌవరాజ్య పట్టాభిషేకమునకుం దగు ప్రాయము గలవాడయ్యెను.

ప్రోలరాజు పెక్కుల శివపూజాసక్తుండు. స్వయంభూస్వామి యాలయమున కాతండొంటరిగా వచ్చి పూజాదికములు గావించిపోవు నాచారముగలదు కొంతకాలమునకు స్వయంభూస్వామి యనుగ్రహమున నేకైక కుమారుండు కలిగెను. వానికి మహాదేవరాయలని నామకరణము గావించి వాత్సల్యముతోం బెంచుచుండెను. ఒకనాండు ప్రోలరాజు ప్రయాణము కా నిశ్చయించి వేకువజామున లేచి పరివారముతో బయలుదేఱి ద్వారమున ననుయాయుల నుంచి తా నొక్కరుండె యీశ్వర సాన్నిధ్యమున కేంగి పూజాదికములను శ్రద్ధాభక్తులతో నొనరింప దొడగెను. రాచనగరులో నుదయకాల మంగళగీతలు వినరాసాగెను. ప్రోలరాజు పూజాదికములు ముగించి శివనిర్మాల్యము గొని వచ్చుచుండ మండపమున నిదురించుచున్న యొక దివ్య మంగళవ్యక్తి గోచరించెను ప్రోలరాజటం గూర్చుండి యావ్యక్తి దివ్యాకారమును రూపరేఖావిలాసములు గాంచి యాశ్చర్యపడుచుం దనలోం దానుచింతించుచుం దలయూపుచు నిశ్చేష్టుడై చాలసేపు గడపెను. తుదకుం బ్రయాణ మనివార్యమగుటచే లేచి యావ్యక్తిని నొక్కమాఱు కౌంగిలించుకొనినం గాని పోవంజాలనని నిశ్చయించి తరంగములవంటి బాహువులుసాగించి నిదురలో మైమఱచి

యున్న యావ్యక్తిని గౌఁగిలింపఁ బోయెను. వెంటనే గాఢ నిద్రితోనున్న యావ్యక్తి యులికిపడిలేచి విద్యుద్వేగమున ప్రోలరాజును కోశనిష్క్రమగు పదనుకత్తితో వక్షమునుండి యావలకు దూసినటుల గ్రుచ్చెను. వెంటనే వృద్ధుఁడగు ప్రోలరాజు మొదలునరికిన కదళీతరువువలెఁ బడిపోయెను. గంటవలె వెలుఁగుచున్న దీపపు వెలుగున నావ్యక్తి తనకత్తి కెఱయైనపురుషుని బోల్చికొని ప్రోలరాజనిగుర్తించి గుండెలు బాదుకొనుచు "అన్యాయముగా రాజన్యుని జంపితిని. రాజద్రోహముగావించిన నాకిఁక నరకలోకమే శరణ్యము. ఎంతయనాలోచితమునకుఁ గాల్పడితిని! ఏబ్రహ్మావస్థలోఁ జొఱఁబడని చేఁతుమిగిలితిని. ఈపాపకార్యము రాజనగరమున నివేదించి దోషమునకుఁ దగినశిక్ష నొందుదుఁగాక" యని యావ్యక్తి బయలువెడలెను. ఈసమ్మర్దము నాలకించి ద్వారమున నిలిచియున్న పరివారమంతయు మహామండలేశ్వరుని సమీపించి యీవిపరీతావస్థ గాంచి నివ్వెఱఁబోయిరి. ప్రోలరాజుకొంతసేపటికి దెలివినొంది యూర్ధ్వశ్వాసముచే మరణవేదన నొందుచుండ రాజకీయోద్యోగులు రాణివారపు వారుఁగూడ నీకథ విని సంభ్రమముతో వచ్చి పలుదెఱంగుల వాపోవుచు ఖడ్గప్రహారము గావించిన నూతనవ్యక్తిని జంపవలయుననియుఁ గత్తికొకఖండముగఁ జేయవలయుననియుఁ బలుకఁదొడగిరి. నోటమాట వెడలుటయే కష్టముగానున్న యామరణావస్థలో తెరపజేసికొని తీవ్రవాదులగు నారాజభక్తుల నందఱవారించి "మిత్రులారా! శాంతివహింపుడు. హంతకుఁడు స్వామి

ద్రోహి కాఁడు. నా కుమారుఁడే. అతఁడు రుద్రదేవుఁడు. భవిష్యదాంధ్ర సామ్రాజ్య చక్రవర్తి. ఇతని జననకాలమున జ్యోతిష్కులు జాతకములవ్రాసి పితృమారకుఁడగునని సెలవిచ్చిరి. విపత్తునుండి బయటపడ నెంచి వీని నాలయమున రహస్యముగఁ జేర్చి యర్చకుల యాధీనమునం దుంచితిని. నేటితో నా కాయువు పరిపక్వమైనది. ఇప్పటికి నాకు డెబ్బదిరెండు వత్సరములు వచ్చినవి. భోగములపై విరక్తి కలిగినది. మనఃపూర్వకముగ నీబాలుఁ డాంధ్ర సామ్రాజ్యమునకు భారవాహకుఁ డగుటను నేను సమ్మతించుచున్నాఁడను. మీరందఱు నాపైఁ జూపిన గౌరవ మీ బాలకునిపైఁ జూపుట కర్తవ్య" మని ప్రోలరాజు పల్కి స్తబ్ధుఁడై చూడ సాగెను.

ప్రజలందఱు భయవిస్మయములచేఁ దరంగితులై చిత్రప్రతిమలవలె నిలుచుండి యాదృశ్యమును దిలకించుచుండిరి. అనుకొనినదొకటి అయినదొకటి. రుద్రదేవుఁడా ప్రోలరాజు వాక్యములు వినినవాఁడై "రాజద్రోహినే కాక పితృద్రోహినిగూడ నైతినా? ఈ పాపమున కింక శిక్ష లేదు. నాయంతపాపి భూలోకమున లేఁ"డని తండ్రిపై వ్రాలి విలపించెను. ప్రోలరాజు తనయుని గాఢముగఁ గౌఁగిలించుకొని "కుమారా! విచారింపకుము. దైవవిధి నెఱవేరినది. కష్టము నూడఁబెట్టకుము. బాధతోఁ బ్రాణములు ధరించుట చాలకష్టముగ నున్నది. సహగమనమునకు మీతల్లి సిద్ధ

రాలయ్యెనేని పలువు రవకాశములఁ గల్పింపుము. నీసోదరుఁడు మహాదేవరాయుల భారము నీతలపైననే కలదు. ఇవి పద్మాక్షీదేవి ప్రసాదించిన దివ్యాయుధములు. మన పూర్వులీ యాయుధములఁ దాల్చి విక్రమైకధనులై యుద్ధరంగములలోఁ బేరుగాంచిరి. పరివారులారా! పౌరులారా! మీ యందఱి యొద్ద సెలవుఁ గొనుచున్నాఁడ నని ప్రోలరాజు పంచాక్షరీ జపము చేయుచుఁ గనులు మూసికొనెను. రుద్రదేవుఁ డనంతరము ఖిన్నుఁడై పితృదత్తములగు నాయుధము లందుకొని తండ్రియురమున గాటముగ నాటుకొనిన ఖడ్గము నూడఁబెఱికెను. చిమ్మనగ్రోవితో గొట్టినట్టుల రక్తధారలు రుద్రదేవుని మొగమునిండఁ బడెను. ముఖ్యులగు నమాత్యులాయదనున రుద్రదేవుని నటనుండి తొలఁగించి ప్రోలరాజు కళేబరమున కర్హములగు సంస్కారములఁ గావించిరి. రాజపత్నియుఁ గుమారుని కౌఁగిలించుకొని యానందబాష్పములతో నాతని మేను దడిపి భర్తృచితిపై వ్రాలి వీరస్వర్గ రాజ్యమును జూరఁగొని జ్వాలాగర్భమున నంతర్హిత యయ్యెను.

ఒకశుభముహూర్తమున రుద్రదేవచక్రవర్తి యాంధ్ర సామ్రాజ్యమునకుఁ బట్టాభిషిక్తుఁ డయ్యెను. దేశము మిక్కిలి సంకులస్థితిలో నుండెను. తన సహోదరుఁడగు మహాదేవ రాయలు ఉత్సాహకర్తయగు నన్నతోఁ గలిసి మెలసి యుండఁ డయ్యెను. ప్రోలరాజు కాలములో సామంతులుగ

నుండి పన్నులు చెల్లించుచు విధేయులై యున్న వారిలోఁ బలువురు తిరుగఁబడి స్వతంత్ర పతాకముల నగాపి యశాంతి సమీరము నతిశయింపఁ జేయుచుండిరి. హృదయ శల్యముఁ వలెఁ బితృహత్యా విచారము మనస్సును దీవ్ర వేదనలపాలు గావించుచుండెను. ముందుఁ బితృహత్యాఘము నుండి విముక్తుఁడైనఁ గాని తన జీవితము పవిత్రము గాదనియు, దా నపవిత్రుఁడై యున్నంతవఱకుఁ బ్రజావిశ్వాస దూరుఁడు కావలసి వచ్చుననియు, నిశ్చయించి రుద్రదేవుఁడు రాజధానియగు అనుమకొండలో గొప్ప శివాలయము గట్టించి సహస్ర స్తంభమండపము దీర్చించి గొప్ప దీర్ఘికను ద్రవ్వించెను. ఒరంగల్లులోఁ బెక్కు శివాలయములఁ బ్రతిష్ఠించెను. పూర్వులచేఁ బూజాపురస్కారముల నందికొను సిద్ధేశ్వరునకుఁ బద్మాక్షీదేవికి నిత్య నైవేద్య దీపారాధ నాదులకుఁ గ్రొత్త వృత్తుల నొసంగి బొక్కసములోని ధనముతో రాజధాని కాఱుక్రోసుల దూరములోనున్న అయ్యనవోలులోని విశాల ప్రదేశమునమైలారుదేవున కొకగొప్పయాలయమును గట్టించి ఒరంగల్లు కోటలోఁగల ద్వారముల వంటి విచిత్ర శిల్పాభిరామములగు ద్వారముల నాలుగువైపులఁ బ్రతిష్ఠించి అనుమకొండకుఁ బరుగుదూరములోనున్న వడ్డెపల్లిలో గొప్ప తటాకమును ద్రవ్వించి చెంత సిద్ధి విఘ్నేశ్వరుని బ్రతిష్ఠించి యచట విశాలమగు నాలయము మండపము గట్టించెను. ఇంతియగాక మొగలిచర్ల యనుచోట నేకవీరాదేవి యను శక్తిని బ్రతిష్ఠించి గొప్ప దేవళము గట్టించి వస్తువాహన

ములు సమర్పించి మరల రాజధానిచేరి తనపేరం, దన మంత్రిపేరం బెక్కు గ్రామములు గట్టించి యా గ్రామములు వేద వేదాంగ ప్రవీణులగు బ్రాహ్మణోత్తములకు ధారవోసి యంతటితోం దృప్తినొందక దిగ్విజయపరుండై విరోధరాజుల వశంవదులం గావించుచు శ్రీశైలప్రాంతములను హస్తగతము గావించుకొని యటం బత్నీయుక్తుండై రత్నవిభూషణములు మహిమాన్యములు సమర్పించి పాండ్యదేశ్వరులపైకి దండయాత్రికై వెడలి కాంచీనగరము శ్రీరంగములోనగు పుణ్యక్షేత్రములు దర్శించి పాండ్యుల సామంత రాజులను గావించి సేతుబంధన రామేశ్వరునియొద్దకేంగి తులాభారములు పెక్కులు తూంగి ధనుష్కోటిలో స్నానాదికములం గావించి జయాంకములనెలకొల్పి రుద్రదేవచక్రవర్తి జయలక్ష్మీ ద్వితీయుండై రాజధానికిం జేరెను. మఱియొకమాఱు వారణాసీ ప్రాంతములకు దండయాత్రకు వెడలి గంగాస్నానములు గావించి షోడశోపచారములతో విశ్వేశ్వరునకుం బూజాదికములు గావించి యనంతరము గయకేంగి పితృదేవతలకుం బిండప్రదానములు సభక్తికముగ నిర్వహించి యిప్పటికిం బాపవిముక్తుండనైతినని రుద్రదేవ చక్రవర్తి రాజధాని నగరమగు ననుమకొండకు జేరెను.

మహాదేవరాయలు విజయయాత్రలకుం బుణ్యక్షేత్రములకు రుద్రదేవు డేంగినప్పుడెల్ల రాజ్యవ్యవహారములు నిర్వహించుచు రాజద్రోహులతోం గలిసి రుద్రదేవునిం గడ

ముట్టించుటకుపాయము లారయుచు సమయమునకై నిరీక్షించి యుండెను. ఇది గ్రహించి రుద్రదేవుని విరోధులగు సామంత రాజులు ఆంధ్రసామ్రాజ్యమును హరింపనెంచి మహాదేవ రాయలతో రాయబారములు జరిపి విప్లవోద్యమమునఁ బాల్గొన వాగ్దానము గావించిరి. రుద్రదేవుఁ డిదియంతయు గ్రహించి తనతండ్రి యవసానకాలమునఁ గావించిన హితోప దేశము జ్ఞాపకముంచుకొని సోదరుని క్షమించెను. ప్రతి పక్షులు మాత్రము మహాదేవరాయలు తమ పక్షమువాఁడుగ విశ్వసించి యుండుటచే నియత కాలమున అనుమకొండ రాజ్యమును ముట్టడింప బయలుదేఱివచ్చిరి. ఈవిపరీత పరిస్థితులన్నియు రుద్రదేవుఁడు సాకల్యముగా గ్రహించి విరోధులతో సోదరుఁడు కలియకుండునటుల వలయుఁ గట్టుదిట్టములు తొలుతఁగావించి ప్రత్యర్థుల మట్టుపెట్టుటకు సైనికబలమును మిగుల వృద్ధిజేసి విరోధు లరుదెంచు మార్గములఁ దెలిసికొని త్రోవలనరికట్టి వధింపఁ గొంతబల మును బంపెను. మహాదేవరాయల యొద్దనుండి తమకు సరియగు నుత్తర ప్రత్యుత్తరములు నడువకున్నను, దురాగ తులగు ప్రత్యర్థిరాజులు అనుమకొండ రాజ్యముహరింప నకాలమునకువచ్చి రుద్రదేవుని ధాటికాగఁజాలక ప్రాణ మానములఁ గోల్పోయిరి.

ఆకాలమున రుద్రదేవుని నెదరించిన రాజులలోఁ బలు వురు ప్రసిద్ధులు గలరుగాని వారిప్రత్యేక చరిత్రములు సమ

గ్రముగాఁ దెలియ వచ్చుటలేదు. దొమ్మరాజు బలవంతులలో నగ్రగణ్యుఁడు. ఈతఁడు అనుమకొండ రాజ్యమును హరింప వలయునని సమధికబల సమేతుఁడయి వచ్చి కోటముట్టడించెను. ఈముట్టడి కొన్నిమాసములు జరిగెను. కాకతీయ సైన్యములు దొమ్మరాజుసైన్యములఁ జించిచెండాడెను. విజయముపైనాసమాని బ్రతుకుజీవుఁడాయనిదొమ్మరాజు గుఱ్ఱము నెక్కి పారిపోవుచుండగా రుద్రదేవుఁడు వెంబడించి బాణములఁబ్రయోగించి యాతనికాయము గాయము గావించెను. దొమ్మరాజు తన యశ్వారోహణ నైపుణ్యము ప్రాణరక్షణముకొఱ కుపయోగించి యెందో దాగెను. రుద్రదేవుఁడీయదనుగ్రహించి పరివారసహితముగా దొమ్మరాజు రాజ్యమునఁదుఁ బ్రవేశించి కోటఁ బగులఁగొట్టి రాజధానిఁ గొల్లగొని విజయస్తంభమును బ్రాతించి తనప్రతినిధి నారాజ్యము నందుంచి వెనుకకుమరలెను. రుద్రదేవుఁడు దొమ్మరాజుతోఁ బోరుచున్న సమయము తమ కనుకూలకాలముగా గ్రహించి మేడరాజు, మేళగిదేవుఁడు అనుమకొండపైకి దాడివెడలిరి. అనుమకొండ యందున్న మూలబల మావీరయుగముతోఁ బోరాడుసరికి రుద్రదేవుడు రాజధానిజేరి వ్యూహములబన్ని విరోధిబలములను బంచబంగాళము గావించెను. మేడరాజు, మేళగిదేవుఁడు పారిపోయిరి. రుద్రదేవుఁడు వారిని గోదావరీ తీరమువఱకు బారఁదోలి పోలవాసరాజ్యమును నాక్రమించుకొనెను.

వర్ధమాన పురమునందుఁ జోడరాజ్య సమకాలమున మిగుల వైభవోపేతముగా నుండెను. ఉదయాదిత్యాది వంశీయులును కాశ్యపస గోత్రులును నగు భీమరాజు, గోకర్ణుఁడను నిరువురు సహోదరులు పాలించుచుండిరి. వీరిలో భీమరాజు మిగుల దుండగుఁడు. చండశాసనుఁడు. దయాదాక్షిణ్య భావములఁ గలనైన నెఱుంగనివాఁడు. సవతితల్లితో స్నేహము గావించిన మహాపాపి. రాజ్యలోభముచేఁ దోఁబుట్టువును విసముబెట్టి చంపిన దురాగతుఁడు. కందూరురాజ్యమును బరిపాలించు తైలవదేవుఁడు ఆంధ్రసామ్రాజ్యమునకు సామంతుఁడయ్యుఁ జిరకాలము సుంకము చెల్లింపఁడాయెను. రుద్రదేవుఁడందులకుఁ గోపించి కందూరు రాజ్యము ముట్టడింపఁ దైలవదేవుఁ డభిమాన సంరక్షణార్థము ప్రాణత్యాగము గావించుకొనెను. రుద్రదేవుఁడు సుంకపు ధనము రాఁబట్టుకొని రాజ్యమునఁ దన ప్రతినిధినుంచి అనుమకొండఁ జేరెను. ఈ యవకాశమును బురస్కరించుకొని భీమరాజు కందూరురాజ్యమును ముట్టడించి తన రాజ్యమునఁ గలుపుకొని ప్రజలఁ బీడింప మొదలుపెట్టెను. రుద్రదేవుఁడిఁక నూఱకున్న లాభము లేదని వర్ధమాన నగరము మీఁదికి దండయాత్రకు బయలువెడలి కోటఁ బగులగొట్టించి కందకములను బూడ్పించి రాజధాని నంతయుఁ దగులఁబెట్టించి యుపవనముల రూపుమాపి నగరమును బాడుచేసెను. తల దాచుకొనుటకుఁ దావు లేక భీమరాజు అంతఃపుర కాంతలతోఁ దోఁబుట్టువులతో రక్త సంబంధులతో నెందో పాఱిపోయి

రుద్రదేవుని పేరు వినఁబడినంతవఱకుఁ దల యెత్తఁడయ్యెను. అంతలో కందూరు వర్ధమానపుర రాజ్యములు రుద్రదేవుని హస్తగతము లయ్యెను.

చోడోదయుఁడను నొకరాజు విస్తారసైనికబలముతో స్వతంత్రుఁడై తిరుగఁబడఁగా రుద్రదేవుఁ డాతని నగరమును ముట్టడించెను. అనుమకొండ సైనికులు చోడోదయుని నగరమును ధ్వంసము గావించిరి. రుద్రదేవుఁడు బాణములఁ బ్రయోగించి చోడోదయుని దేహమంతయు గాయములతో నిండునట్లు చేసెను. ఆయువుపట్లలో బాణములు గ్రుచ్చుకొనుటచేఁ జోడోదయుఁ డొడలెఱుంగక రాజమందిరము విడిచి కానల వెంటఁబడి ప్రాణములు విడిచెను. సమస్థులగు రాజు లందఱు రుద్రదేవునకు సామంతులైరి. మహాదేవరాయలు రుద్రదేవుని యసాధారణ పరాక్రమమునకు ముగ్ధుఁడై ద్వేషము మాని కార్యాలోచనములం దన్నితో సర్వవిధముల నేకీభవించు చుండెను.

రుద్రదేవుఁడు పరాక్రమాతిశయముచే ఆంధ్రదేశమంతయు నాక్రమించుకొనెను. అంతియగాక కర్ణాటదేశము నందలి భాగములను ద్రవిడదేశములోఁ గొంతభాగమును సరిహద్దులందున్న మహారాష్ట్రదేశమును సాధించెను. రుద్రదేవుని రాజ్యమునకు హద్దులు తూర్పుదిక్కున సముద్రమనియు, దక్షిణదిక్కున శ్రీశైలమనియు, పడమటిదిక్కునఁ జాళుక్యరాజధానియగు కళ్యాణపురమనియు, ఉత్తరపు

దిక్కుస మాల్యవంతమనియుఁ జెప్పఁబడెను. ఇంత విశాల రాజ్యమును బరాక్రమముచే నార్జించి శాశ్వతస్థాయిగాఁ గాకతీయ సామ్రాజ్యమను పేర నిలిచియుండుటకుఁ బాటు పడిన రుద్రదేవుని పవిత్రసంకల్పము సర్వజనసంభావనీయ మనుటలో సంశయము లేదు. ఈ పీఠాధిపతిని పరిపాల నములోఁ బట్టుదప్పిన చాళుక్య చోడ రాజ్యము దాదాపుగ నంతరించెను.

రుద్రదేవుఁడు లలితకళలను మిగులఁ బ్రేమించి పోషించెను. అనుమకొండలో నపూర్వ శిల్పరమణీయ మగు నొక దేవాలయమును, దానిముందు వేయి స్తంభ ములతో గొప్ప మండపమును గట్టించెను. ఇపుడా మండపము చాలవఱకుఁ గూలి పోయినది. ఆలయము మాత్రము నేఁటికి దర్శనీయమై మనోహరముగ నున్నది. ద్వారములందుఁ గల లతాచిత్రములు స్తంభములపైఁ గల పురాణకథావిగ్రహములు జీవకళ లుట్టిపడుచుఁ గనువిందు గూర్చుచున్నవి. నాఁడు పెట్టిన మెఱుఁగు నేఁటికిఁ గొంచెమైన కనుమాయక యుత్సాహము కలిగించుచున్నది. గర్భాలయము ద్వారము పైభాగమునఁ గల శిల్పములు, విగ్రహములు ప్రత్యేక దర్శనీయములు. ఆలయాభిముఖముగ నున్న నంది చూపఱి యానందపఱపఁ దగినది. ఇంక నానాచోట్ల రుద్రవిభుని త్యాగాధారమునఁ బ్రతిష్ఠింపఁబడిన యపూర్వ శిల్ప దేవాలయములు కలవుగాని వాని వర్ణనమిచట గావింపుట ప్రకృతము కాదు. రెండవ ప్రతాపరుద్రుని కాలమున

యవనులు గావించిన దండయాత్రలో నీ యాలయము రూపు మాపఁబడెను. హతశేషమగు నాలయభాగము, రుద్రదేవుని విజయ కథలఁ దెలుపు శాసనము, కోనేరు నేటికిని దర్శనయోగ్యములుగ నున్నవి. రుద్రదేవుఁడు నగరము చుట్టు పెద్ద మట్టికోట గట్టించి యన్నివైపులఁ గట్టి నాధారపఱచి తటాకములఁ బ్రతిష్ఠించెను. సేనానాయకులు గూడఁ బెక్కు తటాకముల ద్రవ్వించి రాజ్యమంతయు సుభిక్షము గావించిరి. ఆంధ్రసామ్రాజ్యమున నాకాలమున క్షేత్రములు సస్యసంపూర్ణములై మనోహరముగా నొప్పుచుండెను.

రుద్రదేవుఁడు శైవమునం దభిమాన భావము గలవాఁడు. అట్లుండియు నాకాలమున మిగుల వ్యాప్తముగా నున్న జైనమతము నెడ నెట్టి విద్రోహమును గావించి యెఱుఁగఁడు. తన యాస్థానమునందు వీరశైవ, జైన, అద్వైత, విశిష్టాద్వైత పండితులకు సమ గౌరవము నొనరించెను. పదునారు తులాభారములఁ దూఁగి సువర్ణము విద్వాంసులకు బంచి యొసంగెను. అనుమకొండ సామ్రాజ్య నగరముగా నుండుటకుఁ దగినదిగాఁ దోఁచక పోవుటచేఁ దన తండ్రి కాలమునుండి కట్టింపఁబడుచున్న ఏకశిలానగరమునకు లక్షల కొలఁది ధనము వ్యయము గావించి బురుజులు కోటలు, కందకములు కొత్తళములు నిర్మించెను. రుద్రదేవుని యాస్థానము నందున్న

కవులలో పాలకురికి సోమనాథుడు, గురు మల్లికార్జున పండితారాధ్యులవారు, రామేశ్వర భట్టారకుడు లోనగు ప్రముఖులు పలువురు గలరు. రుద్రదేవుడు కవులతో నిష్ఠ గోష్ఠులు గావించి వినోదించుటయేగాక తాను స్వయముగా కవిత్వమును చెప్ప నేర్చి కర్ణాట సంస్కృతాంధ్రభాషలలో నసమాన పాండిత్యము నార్జించి "విద్యాభూషణుడు" అను బిరుదము గడసెను. ఇంతియగాక రాజనీయ ధర్మములు, రాజవిధులు చర్చించు నీతిసారమను పేరిట పద్యకావ్యమును రచించి యాంధ్రభాష నలంకరించెను. ఇపుడా గ్రంథము లభింపకపోవుట సంతాపకరము అయిన యాస్థానమున సంమాన్యులుగ పై చెప్పిన గురుమల్లికార్జున పండితారాధ్యుల వారు దండనాథుడుగ నుండి యాస్థానమునందు విద్యా వినోదములలో బాల్గొనుచు శివస్తుతి గ్రంథములు కొన్నింటిని రచించెను. రుద్రదేవుని నడిమియందున్న యీ పండితా రాధ్యులు మరణించిరి.

పాలకురికి సోమనాథుడు మల్లికార్జున పండితా రాధ్యుల వారి యనంతరము కొంతకాలమునకు రుద్రదేవుని యాస్థానమున బ్రవేశించి వృద్ధుమధురమగు దన యాంధ్ర కవిత సాధారముగ జేసికొని వీరశైవమతము మిగుల వ్యాప్తిలోనికి దెచ్చెను. మతావేశపరవశుడగు నీసోమ నాథుడు జైనుల, బౌద్ధుల జంపించెనని స్థానికచరిత్రము లందుగలదు. ఇతని గ్రంథములు పరమతదూషణము,

స్వామతస్తుతి గలవి గాక నీతనియెడ నారోపించిన దోషము లాకాలపు చరిత్రము సమగ్రముగా నెఱింగిన వారికి సత్యము లని తోఁచుటకు సంశయముండదు. రుద్రదేవుని యొద్ద సేనానాయకులుగ నున్న చెత్తిరెడ్డి, నామిరెడ్డి, రుద్రదేవ సేనాని లోనగు వీరులు చరిత్రము సమగ్రముగఁ దెలిసికొనవలసి యున్నది. రుద్రదేవుని సోదరుఁడగు మహాదేవరాయలు మూఁడు సంవత్సరములు రాజ్యము పాలించినటులఁ జరిత్రములందుఁ గలదు. రుద్రదేవుఁడు జీవించియుండఁగా శౌణదేశాధీశ్వరుఁడును యాదవ నరపాలకుఁడును నగు క్షేత్రపాలుఁడు త్రిలింగదేశము మీఁదికి దండెత్తి వచ్చినపుడు మహాదేవరాయ లెదిరింపఁబోయి మడిసినటులఁ జరిత్రములందుఁ గలదు. శాసనములందు రుద్రభూపాలుని యనంతరము రాజ్యము పరాధీనము కాఁగా వీరవతంసుఁడగు రుద్రసేనాని పునరుద్ధరించినటుల గన్పట్టుచున్నది. మహాదేవరాయలు జీవించి, యనంతరము మూఁడు సంవత్సరములు రాజ్యమును పాలించినదే సత్యమైనచో రుద్రదేవుని యనంతరము రాజ్యము పరాధీనము గావలసిన యవసరము లేదు గావున మహాదేవరాయలు రుద్రదేవునికంటె ముందుగానే మరణింపవలయును. ఇదియె యుక్తియుక్తమగు మార్గము.

రేచెర్ల గోత్రీయులగు వెలమ వీరులలోఁ బలువురు కాకతీయులకడ సేనానాయకులుగ నుండి కాంచీ నగరము భేదించి చోడరాజుల జయించితిమనియుఁ గాంచీరాజ్యలక్ష్మిని

గాకతీయుల కైవసము గావించితి మనియు వ్రాసికొని యున్నారు. ఆంధ్ర దేశమునకుఁ గాంచీరాజ్యము మిగుల దూరముగా నుండుటచేఁ గాకతీయులు మాటి మాటికిఁ గాంచీనగరము లోఁబఱచికొనుటయు, మఱలఁగోల్పోవుటయుఁ బలుమాఱు జరిగియుండును. రుద్రదేవుని కాలమునఁ గాంచీ నగరమును రేచెర్ల నామిరెడ్డి జయించి చోడరాజు నవమానపఱచి తద్రాజ్యలక్ష్మిని రుద్రదేవుని యధీనము గావించినటుల శాసన దృష్టాంతములు కలవు. రుద్రదేవుఁడు తన యవసాన దశలో గణపతి దేవునకు రాజ్యము నొసంగెను. గణపతి దేవుఁడు మహాదేవరాయల కుమారుఁడు. రుద్రదేవుని కాలము క్రీ. శ. ౧౧౪౦ మొదలుకొని ౧౧౯౬ వఱకై యుండునని చరిత్రగ్రంథమువలనఁ దెలియుచున్నది. ఆంధ్రజాతీయతకు ఆంధ్రవికాసమునకు ఆంధ్రజాత్యభ్యుదయమునకు సహకారిగ నాంధ్రసామ్రాజ్యము స్థాపించిన వీరవతంసుఁడగు రుద్రదేవుని జీవిత చరిత్రము పఠనీయము. ఈ మహనీయుని చరిత్ర మెంతయో గ్రంథస్థము గావలసియున్నది. చరిత్రకారులీతనిఁ బ్రథమ ప్రతాపరుద్రుఁడని వ్యవహరించుచున్నారు. ప్రతాపరుద్రనామము ఈయనకు లేనపుడు రుద్రదేవుఁడని వ్యవహరింపక ప్రతాపరుద్రుఁడనుట యుక్తముగ లేదని మేము రుద్రదేవుఁడనియే వ్యవహరించితిమి.

కన్నమదాసుఁడు.

పలనాడు రాజ్యము పాలించు నరసింగరాజు, నలగామరాజు అను రాజుల యొక్క నాయకురాలను రెడ్డి యువతి మంత్రిపదవి యందుఁ బ్రవేశించి యంతకు ముందు మంత్రిగా నున్న రేచెర్ల గోత్రుఁడును వెలమ వీరుఁడు నగు శీలము బ్రహ్మనాయని వెడల నడిపించెను. బ్రహ్మనాయఁడు బాలమలి దేవాది రాజ కుమారులను వెంటఁ బెట్టుకొని గురజాలకుఁ గొంచెము దూరము నందున్న యడవి ప్రదేశము తెగ నఱికి మాచర్ల యను నగరము కట్టించి యందుండెను. బ్రహ్మనాయఁడు పేరునకు మంత్రి యైనను రాజ్యచక్రము తానే త్రిప్పుచుండెను. పలనాటి సీమలో బ్రహ్మనాయని దేవునిగా భావించుచుండిరి. ఒక పంచమ కాంత చిరకాలము సంతానము లేక పరితపించి బ్రహ్మనాయని యనుగ్రహమువలనఁ గొడుకు జనించెనేని ఆయన పాదములచెంతనే పడవేయుదునని మ్రొక్కుకొనెను. దైవవశమునఁ బంచమాంగన నవమాసములు నిండిన వెనుక నొక బాలుని గనెను. బాలుని జూడఁగనే ప్రేమగలిగి బ్రహ్మనాయని కొసంగుదునని మ్రొక్కుకొన్న సంగతి మఱచి తానె పెంచుచుండెను. బాలునకుఁ గొన్నాళ్లకు గొప్ప వ్యాధి వచ్చెను. స్వప్నమున నొక పురుషుఁడు కనిపించి నీవాడిన మాట తప్పుటచేఁ గుమారునకు రోగమువచ్చినది. నీ మాట

చెల్లించుకొందు వేని కుమారుఁడు చిరంజీవి కాఁగలఁడని చెప్పెను. పంచమాంగనకు వెంటనే బ్రహ్మనాయని పాదములయందుఁ బడవేయుమనన్న మాట జ్ఞాపకమునకు వచ్చి ఆరోగ్యము కలుగఁగానే వాని పనుపు నెఱవేర్చుకొందు నని మ్రొక్కుకొనఁగా బాలునకు దినక్రమమున ఆరోగ్యము కలిగెను. పంచమకాంత యొక శుభముహూర్తమున బాలుని గొనిపోయి బ్రహ్మనాయని పాదముల ముందుంచి యిట్టుల విన్నవించెను. "మహారాజా! నీవరప్రభావమున నాకీ కుమారుఁడు జనించినాఁడు. బాలుఁడు జనించినచో నీపాదములమీఁద వేయుదునని మ్రొక్కుకొని మఱచితిని. అందుచే దీరని వ్యాధులవలన నిన్నమొన్నటివఱకు నవిసినాఁడు. నావాగ్దానము నెఱవేర్చ నుంటినని మ్రొక్కుకొనఁగా బ్రతికినాఁడు. నేను కన్నంత మాత్రమునఁ దల్లిని కాను. నీ ధర్మపత్నియగు ఐతమ్మయే యీ బాలునకుఁ దల్లి. మీరే తండ్రి. బాలునిపోషించు భారముమీఁది" ఇట్లు విన్నవింపగనే నాయఁడానందమొంది బాలుని గైకొని శిరముమూర్కొని పెంచుకొనుమని ధర్మపత్నికొసంగెను. ఆయమయుఁ బంచమ బాలుఁడని కొంచెమేని సంశయింపక దాదులచేఁ బాలిప్పించుచుఁ బెంచుచుండెను సంతానము లేదను కొఱంతను దిగనాడి యా పుణ్యదంపతు లాబాలకునితోఁ గాలయాపనము జేయుచు నొక శుభలగ్నమున నాతనికి కన్నమదాసుఁడని నామకరణము గావించిరి. కొంత కాలమునకుఁ గన్నమదాసుఁడు పెద్దవాఁడై పాఠశాలకేగి సమస్త

విద్యల నభ్యసించిన పిదప గరిడీ సాము వ్యాయామములుం గూడ నేర్చుకొని జెట్టియయ్యెను. వర్ణాశ్రమ ధర్మములకు మిగులఁ బట్టుగల యాకాలమున బ్రహ్మనాయఁడు పంచములఁ జేరఁదీసెనని నిందింపసాగిరి. కొందఱు కన్నమ నాయనియెడ నకారణద్వేషము ప్రకటించుచుండిరి. ఎంద ఱెన్నివిధముల నాందోళన పడుచున్నను పుణ్యదంపతులగు ఐతమ్మయు, బ్రహ్మనాయఁడు మాత్రము పుణ్యభావముతో నాబాలుని జూచుచుండిరి. కొంతకాలమునకు ఐతమ్మ గర్భవతి యయ్యెను. బ్రహ్మనాయని యానందమునకు మేరయే లేదు. సంతోష సూచకముగా నాం చెర్ల చెన్నకేశవున కెన్నియో ఉత్సవములు, వేడుకలు చేయించి నాయఁడు మహావైభవముగా సీమంతోత్సవము జరిపించెను. శుభముహూర్తమున ఐతమ్మకుఁ జక్కని కుమారుఁడు జన్మించెను. బాలచం ద్రునివలెఁ బ్రకాశించు నా కుమారరత్నమునకు బ్రహ్మ నాయఁడు బాలచంద్రుఁడని నామకరణము గావించి శాస్త్రపారంగతులగు బ్రాహ్మణోత్తముల రావించి బాలుని జనన తిథి నక్షత్రాదులను దెలిపి జాతకము వ్రాయుఁడని కోరెను. నాయకురాలిపంపున వచ్చిన వంచక బ్రాహ్మణుఁడు తన విద్యాప్రకటనము గావించి బ్రహ్మనాయని లోఁగొని జాతకము వ్రాయుదు నని చెప్పి సెలవొంది కొన్నిదినములకు సభ చేయించి అందుజాతక పత్రికను బఠించెను. బాల చంద్రుఁడు మిగుల దుర్మార్గుఁడగును. వాని జన్మనక్షత్రము పెద్దదగుటచేఁ దనవారికి బెరవారికిఁగూడ నితఁడకాల

మృత్యువై సర్వకుటుంబములు రూపుమాపఁగలఁడు. బాలకునివలని యపాయము తొలగింపవలయుననినఁ దెగటార్చుట తప్ప వేఱుకర్తవ్యము లేదని కపటజ్యోతిష్కుఁడు చెప్పెను. సభ్యులు, రాజబంధువు లొకరి మొగము లొకరు చూచుకొని బ్రహ్మనాయని కేమియుఁ జెప్పఁజాలక మిన్నకుండిరి. ఇదియంతయుఁ బ్రహ్మనాయఁడు కనిపెట్టి పుత్త్రప్రేమను దిగనాడి సభ్యులందఱి నడిగి యనుమతి దెలిసికొని బాలుని జంపుటకే నిశ్చయించుకొనెను. అంతలో నొక వృద్ధుఁడు లేచి 'బ్రహ్మనాయకా! బాలుని జేతిమీఁదఁ జంపుటయన్న సామాన్యకార్యమా? ఎవరికిఁ జేయఁగూడును? సముద్రమునఁ బాఱవేసిన వాఁడే చచ్చును. అదియె కర్తవ్య'మని తెలిపెను. బ్రహ్మనాయఁడు పెచ్చుపెరుగు శోకము నాపుకొని తన యభిమానపుత్త్రుఁడగు కన్నమనాయకుని బిలువనంపించి ఐతమ్మకడ జనుబాలు త్రావుచున్న యాపాపను నెఱుంగని బాలచంద్రుని దప్పించి యీబాలకుని సముద్రములోఁ బడవేసి రమ్మని యిచ్చెను. కన్నమనీఁడు చాలవిచారపడి బ్రహ్మనాయని మాటకు బదులు చెప్పఁజాలక సభ్యులే నివారింతురేమోయని వారల విచారకరములు, ప్రార్థనాపూర్వకములగు చూపులతో జూచెను. సభ్యులందఱును బ్రహ్మనాయని యాజ్ఞను సత్వరముగా నెఱవేర్పుమని కన్నమనాయకుని ప్రోత్సహించిరి. బ్రహ్మనాయఁడు తొందర పెట్టెను. కన్నమనాయకుఁడు 'కనులు దెఱువని పసికందును అన్యాయముగాఁ జంపవలసి వచ్చెనదే! ఈపసిపాపని కాపాడఁ జాలని

నా బ్రదుకఁ గాల్పనా ? నే నస్వతంత్రుఁడను; జనకుఁడగు బ్రహ్మనాయని యాజ్ఞకు వ్యతిరేకము జరుపఁదగదు. అను కొనుచు బ్రహ్మనాయని కనుసన్నల ననుసరించి సముద్ర తీరమునకుఁబోవ చందవోలునకుఁ బ్రయాణ మయ్యెను. రాజమందిరము నందును పట్టణమునందును బ్రహ్మనాయని గృహంబునను నాఁడు విచారమునకు మేర లేకుండెను. కన్నమ నాయకుఁడు మందు వేసంగిలో బాలునొక తొట్టెలోనుంచి కొని పైనిగుడ్డలుకప్పి శ్రోవకడ్డముగు పరిచారిసును నందును, బాలిప్పించుచుఁ గొంతసేపటికిఁ జందవోలు చేరెను. ఆకాలమునఁ గల నగర రాజములలో చందవోలు పరిఖ్యాత మైనది చుట్టును ప్రాకారములు, కోటలు, కలవు, క్రొత్తవాఁ డెవ్వఁడు నగరమున నడుగుబెట్ట వీలు లేక పోవుటచేఁ గన్నమనాయకుఁడు బాలకు నెటులో నగరము బయటనుండి సముద్రతీరమునకుఁ జేర్చెను. జాముప్రొద్దు పోయెను. అంధ కారమునలుదిక్కుల బాగుగా నావరించియుండెను. బాలుఁడు ఆఁకలిగొని యేడ్చుచుండెను. చేతులార పసిపాపను సముద్ర ములోఁ బాఱవేయఁజాలక కన్నమనాయకుఁడు మైమఱచి యెలుగెత్తి యేడువసాగెను. దిక్కు లేని సముద్రప్రాంతమున వారల నోదార్పువారెవరు ? కన్నమనాయఁ డిటుల నేడ్చు చుండఁగాఁ జెంత నెవరో "ఎవఁడవునీవు? ఈయర్ధరాత్రమున నిర్జనప్రదేశమందు విలపించుటకుఁ గారణమే" మనియడిగిరి. వారిరువురు నీక్రిందివిధముగాఁ జీఁకటిలో నే సంభాషించు కొనిరి.

"ఎవఁడవు నీవు? ఇచటి కేల వచ్చినాఁడవు?"

"నే నెవఁడనో నీకుఁ జెప్పవలసిన యవసరము లేదు. ఊరక ప్రసంగింపక నీవు వచ్చినత్రోవను బొమ్ము! నీకిచట నేమిపని ?"

"నే నెవఁడనో నీకుఁ దెలుపువఱకు నీవృత్తాంతము తెలుపవు కాఁబోలును. జాగ్రత్తగా నోడలెఱింగి నీ కులశీలములఁ దెలుపుము. లేదా నిన్ను ఖండింపక మానను."

"సంగరమునకు దొరకొన్నచో నన్ను నీవు ఖండింతువని యెటులఁ జెప్పఁగలవు? విజయము బలాబలములపై నాధారపడి యుండును. ఒకవేళ నీవే గతింతువేమో!"

"మితిమీఱి భాషించుచున్నాఁడవు. నీవు దొంగవాఁడవు కానోపుదువు. కాదేని నీవృత్తాంతము మఱుఁగు పఱుపవలసిన పని యేముండును? నగలకొఱకీ బాలకుని జంపుచుంటివి కాఁబోలు"

"నిన్ను మాత్రము చంపక విడుతునా"

చీఁకటిలోనున్న నూతనపురుషుఁడు హుంకరించుచు నొఱలోని కత్తి పెరికి కన్నమనాయుని మీఁదికి వచ్చెను. కన్నమనాయుఁడు కరవాలము దీసికొని నూతనునిపైకిఁ బోయెను ఇరువురు చాలసేపు భయంకరముగా యుద్ధము గావించిరి. ఇరువురకు దేహమంతయు రక్తమయమయ్యెను. నూతనుఁ డాఁపరానికోపముతో "ఈ వ్రేటునకు నీతల తెగఁ

గొట్టినేని నేను బ్రహ్మనాయని తమ్ముఁడనుగాను'' అనిపలికెను. కన్నమనాయుఁ డులికిపడి కత్తి నేలపైఁబడవేసి నూతనపురుషుని పాదములపైఁబడి, అయ్యా మీరింతకుముందు బ్రహ్మనాయని పేర్కొంటిరి మీనామధేయమేమి ? నేను బ్రహ్మనాయని యభిమానపుత్త్రుఁడను. మీవృత్తాంతము వినుటకు నపేక్షించుచున్నాను' అని పలికెను. నూతనుఁడు తాను శీలము బ్రహ్మనాయని సోదరుడనియుఁ జందవోలు పాలించు రాజులయొద్ద సేనానాయకుఁడుగ నుండెననియుఁ దనపేరు పేరిసీడనియుఁ దెలిపెను. నూతనుని కన్నమనాయఁడు కౌఁగిలించుకొని 'తెలియక సంగరమునకు దొరకొంటిని క్షమింపు' మని వేఁడుకొనెను. పేరిసీడు కన్నమనాయనివృత్తాంతము, బాలచంద్రుని సముద్రములో వేయవలసినపరిస్థితులు దెలిసికొని పరితపించెను. పేరిసీడు కన్నమదాసునితో 'బాలకునన్యాయముగా సముద్రములో వేయుటకంటె పాపము వేఱొండులేదు. నాకొసంగినచోఁ బెంచుకొందును' అనెను. బాలచంద్రునిఁ గన్నమనాయఁడు పేరిసీడికిచ్చి సెలవు పుచ్చుకొని బ్రహ్మనాయనితో విధ్యుక్తధర్మము నెఱవేర్చితినని విజ్ఞాపనము జేసికొనెను. బ్రహ్మనాయఁడు, ఆనాఁడు సన్నిగాఁ గొంపమానేపు చెఱుఁచి క్రిమమగా విచారముమానిరి. కొన్నిసంవత్సరములు జరిగినమీఁదట పేర్నీడు బాలచంద్రుని తనవెంటగొని బ్రహ్మనాయని కప్పగించి సుగుణరత్నాకరుఁడగు కుమారుని జంపుదురా ? కన్నమనాయని దయచే నీశిశువు

బ్రదికినాఁడు. లేకున్న మనవంశము నశింపవలసినదే కదా యని నిష్ఠురములాడెను. ఐతాంబయు బ్రహ్మనాయఁడును దనకుమారుఁడు మరల వచ్చినందులకు బ్రహ్మానందము నొంది యింతటియదృష్టము కలుగఁజేసిన కన్నమదాసుఁడు ప్రశంసా పాత్రుఁడని యాతని వేమఱునోళ్లఁ గొనియాడిరి. నాఁడు మొదలు కన్నమదాసుఁడు బాలచంద్రునిపైఁ దనపంచప్రాణము లుంచి యతనిశ్రేయస్సే తనదిగా భావించి తానెఱింగిన విద్యలన్నియు నాతనికి నేర్పుచు వెంటనిడుకొని త్రిప్పుకొను చుండెను. బాలుని విద్యావివేకములకుఁ గన్నమదాసుని సోదర ప్రేమకుఁ బ్రజలందఱు సంతసించిరి.

కొంతకాలము గడచిన మీఁదట నాయకురాలు మాచర్లవైభవము చారులవలన నాలించి యోర్వలేని బ్రహ్మనాయకుని, రాజకుటుంబమును బరాభవింపఁ దలంచి పలువురు దొంగలను పిలువనంపి వారి నందఱను మాచర్లలోని రాజమందిరము, బ్రహ్మనాయని గృహము దోఁచిరండని పంపెను. దొంగలు సకాలమునకుఁ జంద్రవంక నదీతీరమునఁ జేరి భోజనాదు లొనరించి దొంగతనమునకు సమయము చూచుచుండిరి. బుఱుజుపై నెక్కి బ్రహ్మనాయఁడుగాంచఁ బలువురు నూతనులు కని పించుటచే ననుమానించి అభిమానపుత్రరత్నము కన్న మనాయని పిలిచి దొంగలేమైనచోఁ దగినబుద్ధి చెప్పిరమ్మని పంపెను. కన్నమనాయఁడు పరివారసహితుఁడై చంద్రవంక

నదీతీరము నున్న కంచెదొంతనిలచి యాలింపగాఁ బ్రసంగ
ములవలన వచ్చినవారు దొంగలనియు నాయకురాలిచేఁ
బంపబడి మాచర్ల దోచుటకు వచ్చిరనియుఁ దెలియవచ్చెను.
వెంటనే కన్నమనాయఁడు పరివారముతో ముందునకు
దుమికి ఏప్రియత్నములు లేక యిష్టగోష్ఠిసల్పుచున్న దొంగల
నందఱ బంధించి వారియొద్దఁ గలయాయుధము లన్నిఁటిని
రాచనగరునకుఁ బంపి కోనలఁ దెప్పించి వానిఁ గుండ నిసుక
నించి దొంగలనెత్తిపైఁ బెట్టించి గురజాలకునడిపించి అందఱ
నొక్కదొడ్డిలోనికింద్రోలి తాను ద్వారము గాచియుండెను.
కన్నమనాయఁడు తనచేఁ బంపబడిన చోరులను బరాభవించి
నందులకు నాయకురాలు కోపించి దూలనాడెను. కన్నమ
నాయఁడు నాయకురాలొనరించిన దురంతరము గురజాల
వాసులందఱకుఁ దేటతెల్లముగావించి నాయకురాలి నిందా
వచనము లన్నింటికిఁ బ్రత్యుత్తరము నొసంగి గృహాభిముఖుఁ
డయ్యెను. ఎంతకును కన్నమనాయకుఁడు రాకపోవుటచే
బ్రహ్మనాయఁడు తెల్లవారి విచారింపఁగా గురిజాల కేఁగి
నటులఁ దెలియవచ్చెను. మధ్యాహ్నమైనను కన్నమ
నాయఁడు గురిజాలనుండి గూడ రాకపోవుటకుఁ జాలచింతించి
బ్రహ్మనాయఁడు స్వయముగా గురజాలకుఁ బయనమయ్యెను.
కన్నమనాయఁడు తప్పక సురక్షితముగా రాఁగలఁడు. మీరు
గురజాలకుఁ బోవలదని నాయనితో భటులు, ఆప్తులు
చెప్పిరిగాని ఆతఁడు వినక బయలుదేఱెను. కన్నమనాయఁడు
గావించిన పరాభవము తలంచికొని నాయకురాలు ప్రతిక్రియ

కొఱకు వెనుకనునికి బ్రహ్మనాయుఁడు గురిజాలఁ జేరి తన కుమారుఁడు సురక్షితముగాఁ జోరులను వంచించిన విషయము విని చాలసంతసించెను. నాయకురాలు గురిజాల నడివీధులలో కోడిపందెములు, పొట్టేళ్ళ పందెములు, పికిలిపిట్టల పందెములు, కౌజు పందెములు పెట్టి యెటులో బ్రహ్మనాయ నొప్పించి యందుఁ దానె గెలిచెను. ఓడినవారు ఏడుసంవత్సరములు అరణ్యభూములలో నివసించి పిదప రాజ్యముఁ బొందునటులఁ గట్టడి చేసికొనుటచే బ్రహ్మనాయుఁడు పరివారముతో నడవులపాలై నియతకాలమెంతో శ్రమమీఁద జరిపి తన రాజ్యము తనకు వశము చేయుమని రాజకుమారుల పక్షమున నలగామ రాజాదులకు వర్తమాన మంపెను. కన్నమనాయఁడు రాయబారముతోఁ గార్యమెన్నఁటికేని యనుకూలింపదనియు ఏడు సంవత్సరముల నుండి రాజ్యమును జూరగొన్న విరోధులు మాటలతోఁ దిరుగ రాజ్యము నొసంగరనియు సంగరమున కాయితమగుట యుక్తమనియు బ్రహ్మనాయనితో విన్నవించెను. బాలచంద్రుఁడు గూడ సంగరము చేయుటయందుఁ దనకుఁగల యుత్సాహము సూచించెను. బ్రహ్మనాయఁడు కొమ్మరాజు పుత్త్రుఁడును ప్రతిపక్షరాజగు నరసింగరాజున కల్లుఁడునగు అలరాజును సంధివిషయమై ప్రసంగించుటకు గురిజాలకు వృద్ధబాంధవుఁ సుమతంబునఁ బంపెను. సంధిప్రయత్నము వ్యతిరేకమైనచో సంగరమునకేని సిద్ధముగా నుండవలయు

నని బ్రహ్మనాయఁడు బంధువులకు ఆప్తులకు ముందుగఁ దెలిపి యుద్ధపరికరములను జాగ్రత్త పఱచుచుండెను.

బ్రహ్మనాయని పక్షమువారికిని నాయకురాలిపక్షము వారికిని సంధికుదరకపోయెను. సవతితల్లికుమారులగు బాలమలి దేవాదులకు రాజ్యములో భాగమునీయమని నలగామ రాజు ఖండితముగాఁ దెలిపెను. రాయబారమునకు నేఁగిన అలరాజును నిర్దయగావధించిరి. ఏడుసంవత్సరములు అజ్ఞాత వాసము జేసి వచ్చిరనికూడసవతితల్లి కుమారులపై నలగామ రాజునకు నరసింగరాజునకునాయకురాలికిఁగరుణరాదయ్యెను. సంగరమునకుఁ గారముపూండి చెంత నాగులేటితీరమునఁ గల విశాలప్రదేశమును నెలవుచేసికొని యుభయపక్షములవారు చాల భయంకరముగాఁ బోరాడిరి. కన్నమనాయఁడీ సమయమున సంగర విధమును బ్రహ్మనాయన కెఱుఁగఁ జేయుచు నుండెను. శత్రుపక్షము విస్తారముగ నుంటచే బ్రహ్మనాయఁడు కన్నమనాయకునికి బ్రోత్సహించి విజయము గలుగువఱకు సంగరము గావింపుమని వీర తాంబూలము నొసంగెను. కన్నమనాయఁడు భైరవఖడ్గముఁ బట్టుకొని యుద్ధరంగమున కుఱికి శత్రువుల నందఱను అరటిచెట్టులను నఱకినటుల నఱుకుచుండెను. వీరు లెవరును కన్నమనాయని నెదిరింపఁ జాలరైరి. రణరంగము క్షణముసేపులో రక్త ప్రవాహములతో నిండిపోయెను. ఎక్కడఁ జూచిన తానయై కన్నమనాయఁడు బ్రహ్మనాయని యాన శిరసావహించి

శత్రుబలమునంతయు నిరవశేషము గావించెను. ఉభయ పక్షములందును వేలకొలది వీరులందఱు మరణించిరి. ఏక పుత్త్రుఁడగు బాలచంద్రుఁడు కూడ మరణించెనని బ్రహ్మ నాయఁడింముక విచారపడి మఱల ధైర్యము గొని కర్తవ్యము యోచించుసరికి కన్నమనాయఁడు వచ్చి నాయకు రాలిదక్క మిలిగిన శత్రుబలమంతయు నాశనమయ్యెనని విన్నవించెను. బ్రహ్మనాయఁడు కన్నమనాయనిఁ గౌఁగిలించు కొని 'కుమారా! నా ఋణము తీర్చికొంటివి. నీ కదనప్రశస్తి లోకమునంతయు నచ్చెరువు పెట్టినది. మనము ప్రపంచము లోనికివచ్చి పుణ్యమో పాపమో గడించితిమి. ఆప్తులందఱు మరణించిరి. నాయకురాలొకతె జీవించి యేమి ప్రతిఘటింపఁ గలదు ? కావున మనమింక నూర్ధ్వలోకముచేర సదను సమీపించినది. సంగరమునకు ముందు మన కులకాంతల నందఱను మేడపిలోనుంచి వచ్చితిమి. వారల నందఱను ఇచ్చుటకేఁ గొనిరమ్ము. విశ్వాసపాత్రుఁడవు నీవు పోయినఁగాని వారు రారు. తెరఋణము కొసర'మ్మని చెప్పెను. కన్నమ నాయఁడు అనవాలుగా బ్రహ్మనాయని ఖడ్గము దీసికొని మేడపికిఁ బోయి యట నున్న రాంతా ... సంగరకథనము సంతయు నివేదించి బ్రహ్మనాయని యాజ్ఞ దెలిపెను. రాజపత్నులు, కులకాంతలు, తమ బంధుబృందము మరణించినందులకుఁ జాలసేపు దుఃఖించి బ్రహ్మనాయని సన్నిధికిఁ బ్రయాణమైరి. బ్రహ్మనాయఁడు గతించిన వీరుల యస్థికలు దీసికొని సమీపమునం దున్న గుత్తికొండ

బిలములోని ప్రవాహమునందుఁ గలుపఁబోవుచుఁ గులకాంతల సందఱను వెంటఁగొని యందుఁ బ్రవేశించి యొక్కొక్కరి పేరుతోఁ దిలోదకము లొసంగుచుండెను. బ్రహ్మనాయఁడు సకుటుంబముగా బిలములోనికిఁ బోయి యున్నాఁడు గావున నీసమయము బిలద్వారము మూసితిమేని యాతఁడు మఱియుఁ గలఁడని తలంచి నాయకురాలు కొందఱుభటులను ద్వారము మూయఁబంచెను. కన్నమనాయఁ డా సంగతి గ్రహించి ద్వారము మూయుచున్న వంచకుల నందఱను ఖండించి వారలను బ్రోత్సహించిన నాయకురాలిని బట్టి తెచ్చెను. బ్రహ్మనాయఁడు వీరు లందఱకు ఉత్తరక్రియ లాచరించి సంతసె వీరకాంత లందఱు సహగమనము సలిపి పుణ్యలోకములు బడసిరి. నాయకురాలు బ్రహ్మనాయని పాదములకు నమస్కరించి యెఱుంగక కావించిన సాహసమునకు మన్నింపుమని ప్రార్థించెను. దయాస్వభావుఁడగు బ్రహ్మనాయఁడు నాయకురాలికిఁ బూజాకుసుమములు, తీర్థము నొసంగి యాదరించి బిలమునందలి ప్రవాహమునందుఁ జొచ్చి యదృశ్యమయ్యెను. కన్నమనీడు బ్రహ్మనాయనికి భక్తి విశ్వాసములతో దర్పణము లొసంగి తానును బ్రవాహమున జొచ్చి యంతర్హితుం డయ్యెను.

కన్నమనీడు ఆ కాలమున మిగుల హీనముగాఁ భావింపఁబడు పంచమ కులమందుఁ బుట్టినను బుద్ధివిశేషమునను ధర్మాచరణమునందును భూతదయయందును అగ్రవర్ణులకంటె యోగ్యుఁడని ప్రశంసింపఁ దగినవాఁడు. ఈతఁడు

పితృాజ్ఞా నిర్వహణమునందు శ్రీరామచంద్రునకు, సోదర వాత్సల్యమునందు ధర్మరాజునకుఁ, బరాక్రమమునందు గర్జునకు సమానుఁడు. దీనత్రాణ పరాయణుఁడును, సర్వభూత ప్రియుఁడునగు బ్రహ్మనాయని క్రమశిక్షవలననే కన్నమనాయఁడు విఖ్యాతినందెను. అగ్రవర్ణులమని చెప్పు కొను వీరపురుషులు సంస్కర్త బ్రహ్మనాయనివలెఁ బంచములఁ బ్రేమించి యుచితవిద్యావివేకమును బ్రసాదించి ముందునకుఁ గొనితెచ్చినచో నాఁడు మొదలు నేఁటివరకు నెందఱు కన్నమనాయనివంటి వీరచూడామణులు, దేశభక్తు లుదయించువారో గదా! పలనాటి యుద్ధములో గతించిన వీరులతోఁ బాటు కన్నమనాయనికిఁ గూడ వీరపూజ నాఁటి నుండి నేఁటివఱకు జరుగుచున్నది. కన్నమనాయని నేఁటికిని బంచములకంటె నితరాగ్రవర్ణులే విశేషించి పూజించు చున్నారు. దేశభక్తి, బలపరాక్రమములు, పితృభక్తి, ధర్మనిష్ఠ, సేవాదీక్షలోనగు మానవ ధర్మములను నిర్వహించుటలో నసమానుఁడగు కన్నమనేని సౌందర్యములు ఆంధ్రలోకమునకు మార్గదర్శక మగుఁగాక!

(ఆంధ్రమంత్రులు అను గ్రంథము నందలి బ్రహ్మనాయని చరిత్రము, ఆంధ్రవీరులు మొదటిభాగము నందలి బాలచంద్రుఁడు అను వీరుల చరిత్రము బఠించినచోఁ గన్నమనేని చరిత్రమునందు సూచింపబడిన ప్రధాన కథాంశములు ద్యోతకమగును.)

వేమారెడ్డి.

ఆంధ్ర రాజులలో రెడ్డివారు ప్రథమగణ్యులు. స్థానాంతరములం దుండుటచే వీరు జాతిసాంకర్యములు కలుగకుండుటకుఁ దమశాఖను పెక్కు ఉపశాఖలుగా విభజించి యందుండి గుంపులని చిన్న తెగల విడఁదీసి సంబంధ బాంధవ్యములు జరుపుకొనుచున్నారు. వీరలు చిరకాలము నుండి ఆంధ్రదేశమునందు నివసించి కాకతీయ సామ్రాజ్యము మహోన్నత దశయందున్నపుడె స్వతంత్రరాజులుగ సేనాధీశ్వరులుగా నుండి క్రమముగాఁ బ్రత్యేక రాజ్యములను స్థాపించిరి. వారిలో వేమారెడ్డి గణనీయుఁడు.

వేమారెడ్డి వంశమునందు దొంతి అల్లాడరెడ్డి మూల పురుషుఁడని స్థానిక చరిత్రములందుఁ గలదు. ఇప్పటి చరిత్ర కారుల దృష్టిలోని కెతకు రాకపోవుటచే నీ పేరు గలవాఁడు లేడనుచున్నారు. చరిత్రాంశములతో నేకీభవించు స్థానిక చరిత్రములకుఁ బ్రాముఖ్య మీయక తప్పదు గానఁ గూటస్థుఁడుగాఁ దలంపఁబడు నీవీరుని చరిత్రము నెఱుంగు దము. దొంతి అల్లాడ రెడ్డి పంటరెడ్డి కులములో జనించిన వాఁడు. నిజాము రాష్ట్రము నందలి చెదలువాడలో నీతఁడు వ్యవసాయము చేసికొని జీవించుచుండెను. ఒకనాఁడీరైతు భూమి దున్నుచుండఁగా లంకెల బిందెలు బంగారు నాణెము

లతో నిండినవి దొరకెను. గ్రామ వాసు లంద ఱాధనవ
హరింప వలయునని యత్నించు చుండుటచే రాజధానిగ
నుండు అనుమకొండకుఁజేరి యచటనొక సువర్ణ వీరరాఘు
విగ్రహము చేయించి పూజించు చుండెను. అచ్చట గూడ
గొన్ని యుపాయములు కలుగు చుండుటచే అల్లాడరె
ధనవస్తువాహనాదులతో కొండపల్లి సీమకువచ్చి కవులూ
నందును ధరణికోట యందును ప్రాసాదములు కట్టిం
సుఖముగా నుండెను. కొంత కాలమునకుఁ దురదృష్టము
ఓరుగల్లు రాజ్యమును బరిపాలించు ప్రతాపరుద్ర చక్రవర్తి
తురకలు బంధించి ఢిల్లీనగరమునకుఁ గొంపోయిరి. సామం
రాజులు, సేనానాయకులు స్వతంత్ర సంస్థానములు స్థాపించిరి
అపుడు రాజప్రతినిధిగానుండి నూతన రాజ్యములు స్థాపించి
వారిలో పోలయరెడ్డి యొకఁడు. ఈయన తరువాత రాజ్యమ
నకువచ్చి ఆంధ్ర దేశమున నసమాన కీర్తి గడించిన మహ
వీరుఁడే మన కథానాయకుఁడును, శూరచూడామణియు నగ
వేమారెడ్డి భూపాలుఁడు.

వేమారెడ్డి పూర్వులు సంపదలతోఁ దులదూగుచ
దుర్గములు కట్టుటకు ధనము నార్జించిన విషయము దెలుప
నొక చిత్రకథ వాడుకలో నున్నది. కథయొక్క సత్యాసత్యము
లెటులున్నను వినుట కుత్సాహ కరముగా నుండుటచే
నిట నుదాహరించుచున్నారము. దొంతి అల్లాడరెడ్డి కవులూ
రిలోనుండి అతిథిపూజా తత్పరుఁడై ప్రఖ్యాతుఁడై యుండ

నపుడు ఆయన యింటికి అకాలమున నొక వైశ్యుఁడు వచ్చెను. అల్లాడరెడ్డి అతిథిపూజా తత్పరుఁడుగాన ఆగతుఁడగు వైశ్యుని మిగుల నాదరించి ఆహారము చేసికొనుటకు వలయు పాత్రముల వస్తువుల నొసంగఁగా నా వైశ్యుఁడు తనయొద్దనున్న పసరుబరికె గల గుడ్డల మూటను చిలుకకొయ్యకుఁ దగిలించి వంటపని మీఁద బోయెను. కొంతసేపటికి పసరు తొలఁకి పడుటచే క్రింద నున్న యినుపములుకు లన్నియు బంగారమయ్యెను. అల్లాడరెడ్డి చూచి మిగుల నాశ్చర్యము నొంది మూటలో నేమిగలదోయని చూడఁ బసరుండెను. దానిని ఏలోహముమీఁదఁ బోసినను బంగారముగా మాఱుచుండెను. వర్తకున కీపసరు చిక్కనీయక హరించి దీనిసహాయమున ధనము విశేషముగా నార్జించి రాజ్యము స్థాపింపనెంచి పసరుబరికెమూఁటను దన గృహములో దాఁచి పసరుమూట తొలుత వర్తకుఁడుంచిన గృహమునకు అల్లాడరెడ్డి నిప్పుపెట్టెను. గృహము కాలిపో వుట చూచి వైశ్యుఁడు పరుగెత్తుకొనుచువచ్చి తాను సేకరించిన పసరుమూటకూడ నందే కాలిపోవుచున్నదని తలంచి వింధ్యాద్రికేగి మహాయోగుల నాశ్రయించి తానార్జించిన దివ్యరసము తగులఁబడిపోవుచున్నందులకు విచారపడి తానును అగ్నిహోత్రమునంబడి మరణించెను గతమునకు అల్లాడరెడ్డి వగచి విదురింప రాత్రివేళ వర్తకుఁడు కలలోనికివచ్చి, 'రెడ్డి దొరా! నీకు లభించిన పరుసవేదితో ధనము నార్జించి దేవళములు కోటలుఁగట్టి పరోపకారివై జీవింపుముగాని యందొక కాసునేని స్వయముగా నుపయోగించు కొనకుము. చిర

కాలము పెద్దలసేవించి బడసిన స్పర్శవేది అదృష్టవంతుండ వగుటచే సులభముగా నీకు లభించినది. నాపేరు వేమన్న. నేనింత మహోపకారము నీకుఁ గావించితిని గాన నీసంతతి కంతకు నా వేమననామము పెట్టుము” అని చెప్పెను. అల్లాడరెడ్డి అందుల కియ్యకొని యాధనమును గోటలు, పేటలు గట్టించి ప్రజోపయోగముగా వినియోగించెను. ఈ కథ కొండవీడు, కొండపల్లి, ధరణికోట ప్రాంతములలో వాడుకగానున్నది. ఈకథకును వేమారెడ్డి నామమునకును గల సంబంధ మెంతవఱకు సత్యమో తెలుప వీలుకాకున్నది.

వేమారెడ్డి క్రీ. శ ౧౩౨౦ మొదలు ౧౩౪౯ వఱకు రాజ్యము పాలించెనని చరిత్రవిదులు తలంచు చున్నారు. ప్రతాపరుద్రచక్రవర్తి తురకరాజులతో బోరాడి స్వాతంత్ర్యము నిలుపుకొను సమయమున దేశము చాలవఱకుఁ బరాధీనము కాసాగెను. ఆపుడు వేమారెడ్డి కొన్నిదుర్గముల లోఁ బఱచికొని పాలింపఁదొడఁగెను. ఇంతలో గాకతీయ రాజ్య మస్తమించుటతో వేమారెడ్డి మిగుల స్వతంత్రుఁ డయ్యెను. పిదప వేమారెడ్డి ఆంధ్రదేశమును తురకల హస్తగతముగాకుండఁ గాపాడెను. తురకలు హరించిన దేవబ్రాహ్మణ వృత్తులు తిరుగసాధించి తాను స్వయముగా పూర్వగృహీతలకు ధారవోసి వైదికమతమును నిలువఁ బెట్టెను. ఓరుగల్లు మొదలుకొని కొండపల్లి వఱకుఁగల దేశమును వెలమవా రాక్రమించుకొనిరి. రాచవారు

తిరుగఁబడి వెలమవారి స్వతంత్రమును బడఁగొట్ట యత్నించుచుండిరి. ఈయంతః కలహములను గుర్తించి తురుష్కులు దండయాత్రలు గావించుచు ఓరుగల్లు ప్రాంతములను గొల్లగొట్టుటచూచి ధరణికోట ప్రాంతమునందు దన ప్రతినిధులను నిలిపి విరోధు లెవరును కృష్ణ దాటి రాకుండను దేశమునందు నెట్టి యశాంతి పొడసూపనట్లు వేమారెడ్డి మిగుల జాగ్రత్తగాఁ గట్టుబాటులు చేసెను. క్రమముగా రాచవారు రాజ్యసంపదలఁ గోలుపోయి పద్మనాయకులధాటికోర్వజాలక యితర ప్రాంతములకు వలసఁబోయిరి. పద్మనాయకులనఁబడు వెలమవీరులు ఓరుగల్లు మొదలుకొని కృష్ణవరకుఁ బాలించుచుఁ దక్షిణముగని పెట్టి రెడ్డిరాజ్యమును గూడఁ గబళింపవలెనని పలుమారులు ప్రయత్నించి సరిహద్దులలో భయంకర సంగ్రామము లొనరించి విఫల ప్రయత్నులై వెనుకకు మఱలిరి. నాఁటనుండి రెడ్డివారికి వెలమవారికిఁ జిరకాలము తగవులు, సంగరములు జరుగుచు వచ్చెను. వేమారెడ్డి తన రాజ్యమునం దంతటను రాజప్రతినిధులుగాఁ దన సోదరులను అగ్రజలను, జ్ఞాతులను, మాతామహ కుటుంబము వారిని నుంచి తాను అద్దంకి రాజధానిగాఁ జేసికొని నెల్లూరు మొదలు గోదావరీ మండలము వఱకుఁ బరిపాలించెను. కర్నూలు మండలము గొంత భాగమును, కృష్ణా గుంటూరు మండలములు పూర్తిగను, నెల్లూరి మండలములోఁ జాలభాగమును, గోదావరీ మండలములోని తూర్పు భాగమును వేమారెడ్డి పాలించెనని విశ్వసింప

వచ్చును. ఈయన మన్నెరాజులను గూడ గెలిచితినని చెప్పుకొనుటచేఁ గటకమువఱకు దండయాత్రల కేఁగె ననియు నాప్రాంతము లచిరకాలమునకె పరహస్తగతమై యుండు ననియుఁ దలంచవచ్చును. వేమభూపాలుఁ డార్యధర్మములను నెలకొల్పుటలోను బునరుద్ధరించుట యందును మిగులఁ బేరెన్నిక గాంచెను. ప్రతాపరుద్రదేవుని ధర్మములు ఖిలమై యవన పరిపాలనమున విచ్ఛిన్నము కాఁగా వేమారెడ్డి తాను ప్రభుత్వమునకు వచ్చి పునరుద్ధరించినటుల అమరావతి శాసనమునందుఁ జెప్పుకొనినాఁడు.

వేమారెడ్డి గతించినను అతనివంశము నశించినను నేఁటివఱకు నాతని ధర్మములు శాశ్వతముగా నున్నవి. వేమవరము అను పేరుతో నెన్నియో గ్రామములు కట్టించి వేదవేదాంగ విదులగు బ్రాహ్మణులకు దానముచేసి వైదిక మతమును నిలువఁబెట్టెను. నూటయేనిమిది దేవాలయములు కట్టించి యందీశ్వర ప్రతిష్ఠగావించి, నటులకు గాయకులకు భజనపరులకు అర్చకులకుఁ బుష్కలముగా వృత్తుల నొసంగెను. దుర్గమముగా నున్న శ్రీశైలమునకును అహోబిలమునకును మెట్లుకట్టించి యాత్రికుల కెంతయో సౌకర్యము కలుగజేసెను. విరోధులను రాజ్యపు సరిహద్దులలో నేని అడుగిడ నీయకుండ జాగ్రత్తచేసి ప్రఖ్యాతి నొందెను.

వేమారెడ్డియొద్ద రాజ్యాంగ విదుఁడును బరిపాలనా కౌశలుఁడును ధర్మపరాయణుఁడునునగు కాశ్యపసగోత్ర సంజా

తుఁడైన రామాప్రగడయు నతని యనంతర మాతని మనుమ డగు మల్లినాథుఁడును మంత్రులుగా నుండి రాజ్యమును మిగుల నభివృద్ధిలోనికిఁ గొనివచ్చిరి. సేనానాయకులుగా సహోదరులగు అన్నారెడ్డియు, మల్లారెడ్డియు. కుమారుఁడగు అనపోతారెడ్డియు, మేనమామ కుమారుడగు నూకారెడ్డియు నుండి రాజ్యాభివృద్ధికి సహకారులైరి. వీరిలో మల్లసేనాని విద్యాప్రియుఁడు. ఎఱ్ఱాప్రగడ మహాకవి. నీమల్లసేనాని తొలుత దన యాస్థానమునందుఁ గవిగా నుంచికొని గౌరవించి చిర కాలము పోషించినపిదప వేమభూపాలకుని ప్రాపకము నందుఁ జేర్చెను. సముద్రతీరమునందున కుహమలూరునం దీమల్లారెడ్డి నివసించి ద్వీపాంతరములనుండి పడవలపైవచ్చు విదేశవస్తువులకు సుంకములు నిర్ణయించుచు నుండెను. ఈయన కవితాభిమానము గలవాఁడు గాన మిగులఁ బ్రశంసాపాత్రుఁడు. వేమారెడ్డి రాజ్యము పాలించు సమయమున మోటుపల్లి గొప్ప రేవుపట్టణముగా నుండెను. కాకతీయరాజు లచట శుల్కాధికారి నుంచి దిగుమతి సరకులకుఁ బన్నులువిధించి శాసనశిలలను బ్రాతించిరి. వేమారెడ్డి యాజ్ఞను బురస్కరించుకొని సోదరుఁడగు మల్లారెడ్డి అపరిమిత పరివారసహితుఁడై విరోధిహస్తగతమై యున్న మోటుపల్లిని జయించెను. అది మొదలు రెడ్డి సామ్రాజ్యమునకు సుంకముల వలన మితిలేని యాదాయము వచ్చుచుండెను. నూకారెడ్డి ధరణికోట ప్రాంతముననుండి వెలమవీరులగు అనపోతనాయఁడు, మాదానాయఁడు

ముందునకు రాకుండఁ బలుమారు నిలువరించెను. కటకా
ధీశ్వరుఁడగు గజపతిని కృష్ణ కావలనే యెదురించి వెనుకకుఁ
బాఱఁద్రోలెను. వేమారెడ్డి శివభక్తుఁడైనను వైషమ్యభావ
మును విడచి శివకేశవ దేవాలయములు ప్రతిష్ఠించుటయేః
గాక యన్నింటికి సమానముగా వృత్తుల నొసంగెను.
అవచి దేవయసెట్టియను కోటీశ్వరుఁడగు వైశ్యుఁడు వేమా
రెడ్డికి సహకారిగను మిత్రుఁడుగానుండి పలయు సమయముల
నెంతయేని ధనసహాయము గావించుచుండెను. అవచి దేవుఁడు
శివపూజా విధానమునందును అతిథిపూజా తత్పరతయందును
దానధర్మ విధానములందును నిరుపమానుఁడై కీర్తిగడించెను.

వేమారెడ్డి విద్యాతపో వృద్ధులగు బ్రాహ్మణులకు
బెక్కు లగ్రహారముల నొసంగెను. దేవాలయములు,
తటాకములు ప్రతిష్ఠించి పరోపకారబుద్ధి ప్రకటించెను.
చలివెందరలు, సత్రములు, తోఁటలు నెలకొల్పి సత్తసంతా
నములఁ బూర్తిచేసెను. ధర్మశాస్త్రములందుఁ జెప్పఁబడిన
సమస్త ధర్మములు యథాశాస్త్రీయముగాఁ గావించెను.
తనయెడ భక్తిగలవాఁడై రాజ్యక్షేమమునకై పాటుబడుచున్న
సోదరుఁడగు మల్లారెడ్డికిఁ బుణ్యము కలుగునటుల అమ
రేశ్వరస్వామి దేవాలయ శిఖరముపైఁ గనక కలశములను
బ్రతిష్ఠించెను. వేమారెడ్డి పరిపాలనమం దెట్టి దండయాత్రలు
గాని సంగరములుగాని లేకపోవుటచేఁ బ్రజలు సుఖముగా
నుండిరి. సుంకములు, పన్నులు మిగుల స్వల్పముగనుంటచే

వ్యాపారము, వ్యవసాయము మిక్కిలి యభివృద్ధిలోనికి వచ్చెను.

వేమారెడ్డి కవితాగౌరవము గలవాడు. పలువురు కవులీనృపాలు నాశ్రయించి పద్యములు రచించి సత్కారముల నొందిరి. ఈయన రాజకీయ వ్యవహారములు ముగించికొన్న పిదప విశ్రాంతికాలము నంతయుఁ బండితులతో విద్యావినోదము లొనరించుచుఁ గడపుచుండువాఁడు. రాజ్యమందలి ప్రసిద్ధవిద్వాంసు లందఱు ఆస్థానమున కేతెంచి సాహిత్యవినోద ప్రసంగములతోఁ గాలముగడుపు చుండువారు. ఆంధ్రకవులలోఁ బ్రసిద్ధుఁడగు ఎఱ్ఱాప్రగడ మహాకవి వేమభూపాలుని యాస్థానమునందుండి తొలుత రామాయణము పద్యకావ్యముగా వ్రాసి యంకితముగావించెను. ఆ మహాకావ్యమునందలి పద్యములు కొన్ని లక్షణ గ్రంథములందు మాత్రము కనుపించుచున్నవి. ఇప్పు డా గ్రంథరాజమెందును గోచరింపదనుట సంతాపకరము. ఎఱ్ఱాప్రగడగ్రంథములలో సమగ్రమైనది, ఆంధ్రమహాభారతముతో అన్ని విధముల సమానముగాఁ దులదూఁగఁ దగినది హరివంశము. ఇట్టి యుత్తమ కావ్యమును ఎఱ్ఱాప్రగడ రచించి వేమభూపాలుని కంకితము గావించి యసమానకీర్తి కల్పించెను. ఎఱ్ఱాప్రగడవంటి మహాకవిచే నంకితము నొందఁగల్గిన వేమారెడ్డి సుకృతము ప్రశంసాపాత్రము. తనజీవితము వైదికధర్మసంరక్షణము కొఱకును ధనమునంతయు రాజ్యస్థాపనము

మగతలయను గ్రామ సమీపమున భయంకరసంగ్రామ మొనరించి సామ్రాజ్యమునకు వ్యతిరేకించిన మచ్చక్షొమ్మ నాయకుఁడను శూరుని వధించెను. జల్లుగుపల్లి యొక్క రుద్రనాయఁడను వీరుని ఘోరయుద్ధమున జయించి ప్రతాపరుద్రుని మన్ననకుఁ బాత్రుఁడయ్యెను. ఇతఁడు మచ్చనాయఁకగండ, సామంతరాగోల యను బిరుదములనే కాక యెనుబది వరములనుసైతము ప్రతాపరుద్రుని వలన నొంది యసీతివరముల సింగమనాయఁడని విఖ్యాతిఁ గాంచెను. ఆంధ్రకవు లనేకులు సింగమనాయని వీరజీవితము గానము గావించి కృతార్థులైరి. సింగమనాయని చరిత్రము గ్రహింప నీ క్రిందపద్యములు సాయము కాఁగలవు.

"ఉ. లాలితశౌర్యశక్తి నవలక్ష తెనుంగుదళంబు నాజిలోఁ
దోలిన పాండ్యభూవిభునితోడి పెనంకువ కోర్చి సన్నుతిన్
వ్రాలి ప్రతాపరుద్రుసభ వర్ణనకెక్కిన యెఱ్ఱదాచ భూ
పాలసుతుండు సింగని కభంగుని కేబిరుదైన నఁ జెల్లదే.

ఉ. దాచయ సింగభూవిభుని దాడికినోడి యరాతిసంఘముల్ ।
వేచనియారముల్ పొదలు వృక్షచయంబులుదూరమేను
లన్ । దోఁచిన కంటకక్షతులు తోయజలోచను లాగ్ర
హంబుతోఁ । జూచి నిజేశులం దలిగి చూతురు పాయక
చూతురుగ్రతన్."

సింగమనాయఁడు త్యాగశీలుఁడు. దేవబ్రాహ్మణభక్తి పరుఁడు. అనేక ధర్మకార్యములు గావించుటయే కాక

యోలేశ్వరమున ననేక బ్రహ్మప్రతిష్ఠలు గావించినటుల సర్వజ్ఞ సింగమనీఁడు "రసార్ణవసుధాకరము" లోఁ జెప్పియున్నాఁడు. సింగమనాయఁడు ప్రతీవ ప్రతాపంబున నాంధ్ర దేశములోని రాచకొండ దేవరకొండ దుర్గముల స్వాధీనముఁ గావించుకొని యాంధ్ర దేశముఁ బాలించుతతి నితర దుర్గపాలకులకు నితనికి నంతఃకలహములు పెచ్చరిల్లెను. సామంతులుగ నున్న జల్లిపల్లి దుర్గపు రాచవారు పలుమారు ప్రతిఘటించి యపజయము గడించి శూన్యసంకల్పులైరి.

వీరవర్యులగు జల్లిపల్లి రాచవారు పలుమారు సింగమ నాయనితోఁ బ్రతి ఘటించి నష్ట పడియు నిరుత్సాహము నొందక యొకానొక సంగ్రామములో నాతని బావమఱది యగు చింతపల్లి సింగమనాయఁ డను వీరుని బట్టి తమకోట లోని కారాగారమున బంధించిరి. సింగమనాయఁడది తెలిసి కొని యావీరుని వదలి పెట్టుఁడని యనేక పర్యాయములు రాచవారికి వర్తమానము చేసెను. ఫలము లేక పోయెను. సింగమనాయఁడు మిగులఁగోపించిజల్లెపల్లి దుర్గమునిర్మూలముఁ గావించి రాచవారి వధించి యెటులేని చింతపల్లి సింగమ నాయుని బంధవిముక్తుని గావింపదలంచి తన సైనికబలము నంతయు వెంటగొని దాడివెడలెను. జల్లెపల్లి గాచవారు సింగమనాయని విజృంభణము నంతయుఁ జూచి యపజయము తప్పదని నిశ్చయించుకొని వెఱవు వేఱుగానక దురాత్ముఁడు మాఁయాకుశలుఁ డగు తమ్మళి దమ్మాజి యను నొక వీరుని

జల్లిపల్లి రాచవారు రాయబార మంపిరి. తమ్మళ దమ్మాజి తనరాక ముందు రాజభటులచే సింగమనాయకున కెఱుంగ జేసి యాతని సమ్ముఖమున కేఁగి చింతపల్లి సింగమనాయని యాక్షణముననె విడచిపెట్టుటయే గాక యపరాధము గూడ చెల్లింతుమనియు క్షమింపుమనియు వేఁడుకొనెను. సింగమ నాయఁ డానందించి సైనికుల నందఱను రణోద్యోగము చాలింపుఁడని యాజ్ఞాపించెను. దమ్మాజీ సింగమనాయనితోఁ జాలసే పిష్టగోష్ఠిగ భాషించి భాషించి నమ్మిక పుట్టు నటుల వర్తించి కాసెలోనున్న బాకుతో సింగమనాయని వక్షస్థలము నిటునటు దిగునటుల గాఢముగఁ బొడిచి యావార్త బహిరంగము కాకముందె పాఱిపోయెను.

క్షణములో నీవార్త సైనికనివేశములో నల్లుకొనెను. వీరవర్యులు కొందఱు కోపమాపుకొనలేక దమ్మాజినిబట్టి తేవ లయునని యున్నతాశ్వములనెక్కి బయలు వెడలిరిగాని యాతఁ డంతకంటెశీఘ్రముగదుర్గము జేరెను. విచారకరమగు నీఘోర వార్త విని సైనికు లందఱు చాల విచారించిరి. సింగమ నాయని పుత్త్రులగు అనపోతనాయఁడు, మాదనాయఁడు తండ్రివెంట నా సంగ్రామమునకు వచ్చియె యుండిరిగాన నా వార్త వినఁగనే తండ్రి సమ్ముఖమునకుఁ జేరిరి. సింగమనాయఁ డాయుధముతో మరణశయ్య యందుండియుఁ గొంచెమేని విచారము నొందక దుఃఖమునొంది తనయుల నిర్వీర్యఁ జేరఁజీరి బుజ్జగించి విచారముతో నిటులనెను

"కుమారులారా! ఈ బాధతో నింకఁ బ్రాణములఁ గొంచెముసేఁపేని నిలుపఁజాలను. బాకు పెకలించిన వెంటనే నాప్రాణముఃపోవ సిద్ధముగనున్నది పరమునందేని నా యాత్మ శాంతి నొందుటయే మీ యభిప్రాయమైనచో, మీరు నిజమైన పుత్రులగుచో, రేచర్లగోత్రీయుల పరాక్రమరక్తము మీ రక్తనాళములలోఁ బ్రవహించుచున్నచో జల్లెపల్లి రాచవారొనరించిన దురాగతమునకుఁ బ్రతిఫలముగ వారల రక్తముచే నాకుఁ దిలతర్పణముల నొసంగఁ గోరెదను. మీ రిరువురు తడవుసేయక యంగీకారము నెఱింగించి యాయుధోత్పాటనము గావింపుఁడు." సింగమనాయఁడు కన్నులు మూసికొనెను. భీమార్జునులకుఁ దీసిపోని యాసోదర వీరు లిరువు రేకకంఠముగ 'మీ యాజ్ఞ నెఱవేర్చి పితృ ఋణమునుండి విముక్తులమయ్యెద' మనుచు జనకుని హృదయమున నాటికొనిన యాయుధముఁ బెకలించిరి.

పితృమరణ సందర్శనముచే బాలురగు ననపోత నాయనికి మాదానాయనికిఁ బౌరుష మతిశయించెను. పితృవాక్య పరిపాలనము గావించుటయో, శక్తిలేకున్న ఘోర సంగ్రామమున శక్తియున్నంతవఱకుఁ బోరి మరణించుటయో కర్తవ్యమని వారికిఁ దోఁచెను. బ్రతుకుపై నిరాశ జనించెను. పేరుఁజెందిన శూరులందఱ యా సమయమున నా కుమార రాజన్యుల సమ్ముఖమున కేతెంచి బుజ్జగించి 'మే మందఱము చంపను జావను సర్వసిద్ధముగా నున్నారము. సింగమ

నాయఁడు మీకు జనకుఁడు, మాకుఁ బాలకుఁడు గావున నాతనియాజ్ఞ పాటించుట మనయందఱకు సమాన ధర్మము గావున మీరు నాయకత్వము వహింపుఁడు. ఇపుడు రాచవారి మారణమున కుపక్రమింతు' మని హెచ్చరించిరి. కర్తవ్యము నారయు నా కుమారు లత్యుత్సాహముతోఁ దండ్రికి దహనాది సంస్కారములు గావించి సైనికుల నందఱి సమావేశపఱచి పితృాజ్ఞ నివేదించిరి. స్వామిభక్తిపరాయణు లగు నా యాంధ్రవీరు లందఱు కరవాలముల జళిపించుచుఁ దమ యంగీకారములను వెల్లడించిరి.

స్వల్ప కాలమునకె దేవరకొండ, రాచకొండలలో నున్న మూలబల మంతయు రప్పింపఁబడెను. జల్లెపల్లిప్రాంత మంతయు వెలమవీరుల సైన్యముతో నేల యీనినటు లుండెను. జల్లెపల్లిలోని క్షత్రియులగుండె లదరెను. విజయముపై నాస తొలంగెను. ఐనను శక్తికొలంది పోరాడి సంగ్రామరంగమున మరణించుటయే యిహపర సాధకమని భావించి వారును సంగరమున కాయిత్తమైరి. సింగమనాయని యాజమాన్యము క్రింద నుండనొల్లని స్వతంత్రశీలురగు రాచవారు, కమ్మవారు, రెడ్డివారు, జల్లెపల్లి రాచవారికి సైన్యముతో నేతెంచి తోడ్పడిరి. ఉభయవీరులు సంగ్రామమునకుఁ జెంజెర్లప్రాంతము రంగస్థలముగా నిర్ణయించుకొనిరి.

జల్లెపల్లి దుర్గాధీశ్వరులగు చంద్రవంశ చాళుక్య రాజుల పక్షమునఁ గోనమల్లారెడ్డి, మంగళపూడి యిమ్మడిరెడ్డి

రావులవరపు మల్లారెడ్డి, పోలూరి పోలారెడ్డి, బండి కోటారెడ్డి, వినుకొండ మారారెడ్డి, కుంట్లూరు మారారెడ్డి, అరవపల్లి గౌరిరెడ్డి, కొత్తపల్లి కొండారెడ్డి, గౌరారెడ్డి, నారారెడ్డి, కొరెచలమకొండ మాచారెడ్డి మొదలగు రెడ్డిరాజులును రామగిరి దుర్గపరిపాలకులును అనంతగిరి, కందికొండ, జల్లిపల్లెయు లోనగు రెండువందల దుర్గముల బరిపాలించు సామంతులును సైన్యముతో వెలమసైనికులఁ బ్రతిఘటింపుటకై తలపడిరి. జల్లిపల్లి రాచవారందఱు మూలబలముల నన్నింటిని మొగలూరు దుర్గమున సురక్షితముగ నుంచుకొని మిగుల సాహస విక్రమములతో వెలమవారి సైన్యమును బ్రతిఘటించిరి. ఇరువాగులవారి కింతయనరాని నష్టము కలిగెను. వీరవర్యులనేకులు గతించిరి. సంగరరంగ మంతయు రక్తప్రవాహముచేఁ బంకిలమయ్యెను. ప్రతిపక్షుల హేతిఘాతములకు జంకక వెలమవారి సైన్యములు మృత్యుదేవతా వదనగహ్వరమును జొచ్చునటులఁ బగతురసేనలోఁ జొఱబడి నగ్గునూచము గావించిరి. రాచవారి సైనికులు వెలమ సైనికులకెందును దీసిపోక విక్రమముతోఁ బ్రతిఘటించిరి. యుద్ధము చాల విరామముగ జరిగినను జయాపజయములు నిర్ణయింప నసాధ్యమయ్యెను. పితాజ్ఞను నెఱవేర్పకుండగనే యంతరించుట తమకుఁ గర్తవ్యము కాదని యారాజ సోదరులు భావించి సైనికులఁ బేరుపేరు వరుసలఁబిల్చి బహూకరించి యిటులనిరి. 'పదాతులారా! మిమ్ము వేల్పులు

స్వర్గద్వారము తెఱచి సగౌరవముగ నాహ్వానించుచున్నారు. సూర్యమండలము మీకు స్వాగతము నొసంగుచు దన పొరంగములనుండి మిమ్ము స్వర్గలోకముఁ జేర్పఁగలదు. కాని రాచవారి రక్తముచేఁ బితృదర్పణములు మేమొనరింపకముందుఁ బరమునను సింగమనాయని సందర్శించుట కంటె నక్రమము వేఱులేదు. మీపై గర్తవ్యభారము మిక్కుటముగాఁ గలదు. పగతురవధించి మాయుద్యమము గృతకృత్యంపవలయును. లేదా వంశాంకురమైన లేకుండ మనమందఱము గతింపవలయును" ఈవాక్యములు వినఁగనే ప్రతిపక్షులు చలించిరి. వెలమవారి సైనికు లినుమడించిన యుత్సాహముతోఁ బ్రతిపక్షుల బలములను జిందరవందరగావించుచు వీరవిహారముఁ గావింపసాగిరి. సైనికులతో సమముగ రాజసోదరులుగూడ రణరంగమున కుఱికిరి.

కొంతకాలమునకు రాచవారి బలములన్నియు వినాశనము గావింపఁబడెను. పరాజయభయముచే గొందఱు రాచకొమరులు రణరంగమును వదలి మొగులూరు దుర్గములోఁ జేరి దాఁగిరి. వెలమవారి బలమంతయు విజృంభించి యా రాచపౌజుల సర్వవిధముల నాశనము గావించి యనేక సేనానాయకుల జీవగ్రాహులుగఁ బట్టుకొని బంధించిరి. కడకుఁ బరాజయము రాచవారికె స్థిరపడియెను. సింగమనాయని యాజ్ఞ నెఱవేర్పఁ గలిగితిమని యాంధ్రసైనికులు మిగుల నానందించి ద్విగుణితోత్సాహముతో హతశేషముగు బల

ముతో మొగులూరు దుర్గమును ముట్టడించిరి. అనపోతానాయఁడు, మాదానాయఁ డుచితపరివారముతో దుర్గమునఁ బ్రవేశించి యందు ప్రాణభీతిచే దాఁగియున్న నూటొక్కరు రాచ నాయకులను జీవగ్రాహులుగఁ జేకొని స్కంధావారముఁ జేరిరి.

అనపోతానాయఁడు సోదర ద్వితీయుఁడై నిర్దాక్షిణ్యముగ బంధితులైన రాచవారినందఱ కంఠములఁ గరవాలముతోఁ జెండాడి వారిరక్తము నంతయు బానలనిండఁ బట్టి వారి మేదోమాంసముల నొక్క రాసిగాఁ జేసి వండించి యొకానొక పుణ్యదివసంబున మంత్రపూతముగఁ బితృతర్పణము గావించి భూతబలిగావించి యామాంసఖండములచేఁ బిశాచ శాకినీ ఢాకినీ భేతాళాది గ్రహముల నానందపఱచి పితృఋణవిముక్తులై విజయలాంఛనము లాయా స్థానములలో నెలకొల్పించి నిజనివాసముల కరిగెను. మఱియొకమాఱుగూడ హతశేషులగు రాచవారు విజృంభింప రణరంగమునవధించి భూతబలిగావించి 'అష్టదిగ్రాజ మనోభయంకర సోమకుల పరశురామాది' బిరుదములు గాంచి సమకాలిక రాజన్యులలో మిన్నయై యనపోతనాయఁడు మిగుల విఖ్యాతి నార్జించెను. అనపోత భూపాలుఁడు సోమకుల పరశురామాది బిరుదములు వహించి నటుల నాతని శాసనముల యందేగాక రసార్ణవసుధాకరమున సైతమీతనిపుత్త్రుఁడగు సర్వజ్ఞ సింగభూపాలుఁ డీక్రింది విధముగా వ్రాసియుంటచే నీకథ విశ్వసనీయమై యున్నది.

శ్లో॥ సోమకుల పరశురామే భుజబలభీమేఽధిభూమిగోపాలే
యత్రచ జాగ్రతి శాస్తరి జగతాం జాగర్తి నిత్యకల్యాణం॥

(సోమకుల పరశురాముఁడు, భుజబల భీముఁడు, రణదేవేంద్రుఁడు మొదలగు బిరుదరాజములు గల యనపోతభూపాలుఁడు రాజ్యము పరిపాలించుచుండఁగా లోకములో శుభపరంపర వెలయసాగెను.)

అనపోతనాయఁడు జల్లిపల్లి క్షేత్రమునఁ గావించిన ఘోర సంగ్రామముతో నాతనిప్రశస్తి దశదిశా పరివ్యాప్తమయ్యెను. ప్రతిఘటింపవచ్చిన రాజవంశీయు లందఱకు సంపూర్ణమైన పరాభవము కలిగెను. అనపోతనాయని పౌరుష మా విజృంభణముతో నాటివారికిఁ దెలియుటచే విద్వేషభావమును మానికొని ప్రతిపక్షులు శాంతమార్గగాములై సంచరించిరి. అనపోతనాయని విజయములఁ దెల్పు నీ క్రింది గద్యమును నామనగల్లు నివాసులగు భట్టులు నేఁటికిఁ బఠింపుచున్నారు.

“ బిరుదునకై వసించు నిందువంశంపు రాజులు ఐదులక్షల యిరువదివేలు బలంబులతోఁ ద్రిభువనరాయ బిరుదాంకుండని యెఱుంగక జల్లిపల్లి వీరక్షేత్రంబున నెదిరించిన అఱువదివేల గుఱ్ఱంబులతోను, ఏనూరు మత్తేభంబుల తోడను, పది లక్షల కాల్బలంబులతోను నెదురునడచిన పద్మనాయకులను తెనుంగులకును గంధకస్తూరీ పరిమళద్రవ్యంబు లొసంగి తన్నెదిరించిన యహంకార

మహామానుష భార్గవులైన పద్మజులను రణరంగ దుర్జయులైన తెనుంగులను రణోత్సాహులై వీరసాహసాహంకారంబులతోను మెఱయు రాజులను కమ్మనాయకులను రంకెలువైచు బిరుదు రాహుత్తులను సముఖపు చరువర్లతోఁ గూడి కలహమందు నుగ్గునుగ్గాడి నూటొక్క రాజుల శిరములు ఖండించి యెనుబది యొక్క రాజుల కీకసంబులుగా నుగలాడించి, పదియుమువ్వురు రాజుల రణబలిగావించి, ఆ రణక్షోణి నర్చించి దిగంబరుఁడై కాళీ, మహాకాళి, శాకినీ, ఢాకినీ భూతప్రేత పిశాచాల, దలంచి రణదేవ పోతరాజ కలహకంటకాది దేవతల నారాధించి ధ్యానించి రణరాజ రణశూర రణవీరాది నిజబలంబులకు జయంబు గలుగునట్లుగా వైరిరాజులను బలిగావించి బట్టురాజును తానును రణంబు గుడిపి తన వీరాధివీర సాహసంబులు పొగడించుకొని తన ఖడ్గధారలఁ దునిగినవారల స్వర్గంబున కనిపి, తన రేచర్ల గోత్రోద్భవుల కాచంద్రతారార్క మభ్యుదయాభివృద్ధి కలుగునట్లు దేవి వరంబుబడసి..." అనపోతానాయుఁడొనరించిన జల్లెపల్లి క్షేత్రవీరవిహారమీ గద్యము వలన విదితము కాఁగలదు.

క్షత్రియవీరుల సారెసారె కనపోతనాయునితోఁ బ్రతిఘటించి వీరమరణము నొందుచుండిరి. ఆ కాలమున నినుగుర్తియను నొక దుర్గమును పూసపాటివారి సంబంధులగు క్షత్రియులు పరిపాలించుచుండిరి. స్వతంత్ర శీలురగు

నారాచవారు బలముల నాయితముఁ జేసికొని యనపోతా నాయనితోఁ బ్రతిఘటింప నెంచిరి. నాటివారి నందఱి సామంతులను గావించుకొని యాంధ్రదేశము నేకచ్ఛత్రముగఁ బరిపాలింప సంకల్పించిన యనపోతనాయఁడు రాచవారినడంప సంకల్పించి తమ్ముఁడైన మాదానాయకు నకు సర్వసేనాధిపత్యము నొసంగి సంగరమునకుఁ బయన మయ్యెను. మాదానాయకునితో ౬౦౦౦౦ కాల్బలములు, ౨౦౦౦౦ అశ్వికులు, ౭౦౦ ఏనుంగులు, ౧౦౦౦౦ సేనా నాయకులు రణమునకుఁ బయనమైరి. సైన్యమును ముందు నడపుచు ననపోతానాయఁడొక యున్నత గజము నెక్కి పోవుచుండెను. వెలమసోదర వీరుల విజృంభణము నంతయుఁ జారులవలననాలకించి రాచవారందఱు యుద్ధమునకుసన్నద్ధులై బురుజులపై వీరవర్యులనిల్పి ద్వారముల కుభయపార్శ్వముల నాగ్నేయ యంత్రముల నెలకొల్పి ప్రతిపక్షులరాక కెదురు చూచుచుండిరి.

అనపోతనాయనికి సామంతులై యుండనొల్లని రెడ్డి వారు, కమ్మవారు, రాచవారు, నినుగుర్తి దుర్గపాలకులకుఁ దోడ్పడి సంగ్రామమున కాయితమైరి. అన్ని ప్రదేశముల నుండి యరుదెంచిన యారాచవారి బలము ౫౬౦,౦౦౦ కు మించియుండెను. అనపోతనాయకుని ప్రభుత్వము విధ్వంసము గావింప వలయునని రాచవారును, రాచవారి విజృంభణము నశింపఁ జేయ వలయునని వెలమవారు విక్రమించి ఘోర సంగ్రామమును గావింప నాయత్తమైరి.

విశ్వాసపాత్రులును స్వామిభక్తులును వెలమసేనానాయకులు బహిరంగస్థలమునందుండియు దుర్గములయందు దాఁగి యగ్నిగోళములను కుమ్మరించి సైన్యము నంతయు నురుమాఁగావించుచున్న రాచవారికిలొంగక విజృంభించి దుర్గద్వారముల భేదింపఁదొడఁగిరి. రాచవారు బలముల నన్నింటిని దుర్గద్వారము చెంతఁజేరి ద్వారము పగిలిపోయినచోఁ బ్రతిపక్షసైన్యమును బ్రతిఘటింపవచ్చునని సంగ్రామప్రయత్నములఁ గావించుచుండిరి. అనపోతానాయఁడు, మాదానాయకుఁడు మదగజంబుల నారోహించి ద్వారమును పొడిపింప సాగిరి. గజశిరోఘాతములచే ద్వారము భిన్నమగుచుండెను. గజముల శిరఃప్రదేశము లాద్వారపు గుబ్బలు తగులుటతోడనే ప్రియ్యైరక్తము ప్రవహించెను. వెంటనే యావీరులు వేఱొక యేనుఁగుల జంటను రప్పించి వాని నారోహించి ద్వారభేదనమునకు దలపడిరి. ఇట్లు విశ్వప్రయత్నము మీఁదఁ బద్మనాయక వీరులు ద్వారమును భేదించి ముందడుగు వేసిరి. రాచవారు మూర్ఛభవించిన ధైర్యమో యనునట్లుల స్థానము వదలక లోనికేతెంచు ప్రతిపక్షవీరుల నందర యథావిధి నురుమాడి దుర్గసంరక్షణమున నప్రమత్తులై విక్రమించిరి. బురుజుల చెంతనున్న సైనికులు మాటిమాటికిఁ బద్మనాయక సైన్యముతోఁ దలపడి పోరుచు నాగ్నేయాస్త్రముల విచ్చలవిడిగాఁ బ్రయోగించుచు నింతయనరాని విప్లవము ఘటించిరి. సంగరమర్మజ్ఞుఁడగు ననపోతనాయఁడు ప్రత్యర్థుల యొక్కయుఁ దన

యొక్కయు బలాబలములు విచారించి దుర్గములో నెటులేని ప్రవేశింపకున్నచో నపజయము తటస్థించితీరునని నిశ్చయించి సైనికులనందఱి ద్వారమునుండి లోనికి జొఱఁబడ నాజ్ఞాపించెను. సముద్రమువలెనున్న పద్మనాయక సైన్యము ద్వారముగా పాదు రాచవారి బలముల నుక్కుమాడుచు గొంచెము సేపటికి దుర్గములోని యన్నిభాగములకుఁ బ్రవేశించి యాయుధశాలల నాక్రమించుకొని ప్రతిపక్షుల నెక్కడివారి నక్కడ నురుమాడిరి. కొన్ని దినంబు లుభయ దళంబుల కింత యనరాని ఘోర సంగ్రామము జరిగెను. కడకు జయముపై నాశ వదలి యుద్ధకార్యము నిర్వహించు రాచవారు ప్రాణభీతిచే దుర్గశిఖరమునఁగల రహస్యగృహమున కేఁగి దాఁగికొనిరి. నాయకులు లేకుచేఁ గొలఁదికాలము మాత్రము పోరాడియుక్తాయుక్త మెఱుంగక రాచవారిసైన్యమంతయు వెలమవారికి వశమయ్యెను. హతశేషులగు సైనికులు బ్రతుకుము జీవుఁడాయని పిఱికిపందలై దొంగత్రోవలను బట్టి పారిపోయిరి. కొంతసేపటికి నుగుర్తిదుర్గము రాజకులమువారియధీనమునుండి తొలఁగి పద్మనాయకుల హస్తగతమయ్యెను. రాచవారు కొండయు శిఖరమున దాఁగియున్న సంగతి రహస్యజ్ఞులచే ననపోతానాయఁడు, మాదానాయకుఁడు గ్రహించి శైలము నెక్కి యాగృహమున న్వేషించి ద్వారమును ముట్టడించి దొంగత్రోవలన్నింటి నరికట్టి సాహసించి లోనఁబ్రవేశించి యందున్న కొండరాఘవరాజు, కొండరాజు, జగ్గరాజు, గోవిందరాజు, జూటూరుసూరరాజు, స్వర్ణసేనము

రాజు, సాళ్వ రాఘవ రాజు, తిరుమల ప్రోలరాజు, కప్ప రాజు, నరసరాజు, శ్రీనాధగౌతమీ భూనాధ రాజు, శ్రీపతి రాజు, బాలదేవ రాజు, మొదలగువారి నందఱను బంధించి యాక్రందనము గావించుచున్నను శరణుగోరినను పాదములపై వ్రాలి తమప్రాణము కోరుచున్నను వదలక దయా శూన్యులై వధించిరి.

బలవంతులగు వనపోతరాయనిచే మాదనాయనిచే ముందెట్టి యుపాయములు వచ్చునోయని యాప్రాంతముల నాశ్రయించి జీవించు రాజవంశీయులందఱును దేశత్యాగము గావించి ప్రచ్ఛన్నముగ నటనట జీవింపనేఁగిరి. అనపోతనాయఁడును దయాశూన్యుఁడై రాచపురుగును మిగుల్చు మేని యేనాఁటికైన నపాయము రాకమానదని తనయాజమాన్యమునఁగల దేశమంతటనుగల రాచవారలనందరను బాలురనక వృద్ధులనక స్త్రీలనక శిశువులనక తెగటార్చి సోమకుల పరశురామ బిరుదము సార్థకము గావించికొని శత్రుజన కంటకుఁడై రాజ్యము పాలించెను.

కాలక్రమమున దాదాపుగ నిజాము రాష్ట్రములోని యాంధ్రదేశమంతయు ననపోతభూపాలకుని హస్తగత మయ్యెను. అతడు భువనగిరి, ఓరుగల్లు, రాచకొండ రామగిరి, గోలకొండ, కంబముమెట్టు, దేవరకొండ దుర్గములు స్వాధీనముగావించుకొని విరోధియనువాని దలయెత్తనీయకుండ సర్వైశ్వర్యసంపన్నుడై వయఃకాలమునంతయుఁ బరరాజ్యా

కర్షణముతో విజయయాత్రలతోఁ గడపుచుండెను. విజయయాత్రల కేగుచు మార్గమధ్యమున నున్న యయ్యనవోలు మైలారుదేవుని సందర్శించి యాగ్రామము నంగరంగ వైభవాదికములతో నుత్సవాదికములు జరుపుటకై దానమొసరించి యనపోతనృపుఁడట నొకశాసనము స్థాపించెను. ఈవీరవతంసుని విక్రమజీవితము చాలవఱకాశాసనమున లిఖింపఁబడియున్నది. అందు సోమకుల పరశురాముఁడగు నీ యనపోతరాజుపరాక్రమ మీవిధమున వర్ణింపఁబడి యున్నది.

> "శ్లో॥ముని రజనిపరశురామః
> స్థానే విజయుజ్య వైష్ణవం తేజః
> సోమకులపరశురామే
> ధరామవ త్యన్న పోతభూపాలే॥"

తా॥ పరశురాముఁడు తన విష్ణుసంబంధమగు తేజమునంతయు సోమకుల పరశురాముఁడగు ననపోతభూపాలకుని స్థానమునం దుంచెను.)

అనపోతనాయకుఁ డాంధ్రదేశము నంతయు వశముగావించుకొని రాచకొండ రాజధానిగనొనరించుకొని శతృజనభీకరముగా రాజ్యము చిరకాలమేలెను. ఈరాచకొండ నిజామురాష్ట్రములో నల్లగొండమండలమున నున్నది. ఇది హైదరాబాదునకుఁ దూర్పుగా ౩౮ మైళ్ళ దూరమునఁ గలదు. అనపోతనాయని రాజ్యవిస్తృతి బలసామర్థ్యములు

గ్రహింప నుద్దేశింతుమేని యీదుర్గచరిత్రము తెలిసికొనుట యావశ్యకము. గ్రామముచుట్టు మిగులదృఢతరమైనకోటయు మిగుల లోతుగల యగడ్తయుఁ గలవు. అందు నాలుగు వైపుల నాలుగు ద్వారములు కలవు. అందుఁ దూర్పు ద్వారము మట్టివాడ దర్వాజాయనియు, దక్షిణద్వారమును భైరవునిగండి యనియుఁ బడమటిద్వారమును నేనుఁగుల దర్వాజాయనియు నుత్తర ద్వారమును భువనగిరి గండి యనియు వ్యవహరింపఁ బడుచున్నవి. ద్వారము లన్నింటి సమీపమున గండభేరుండ వీరాంజనేయ కాలభైరవాది వీర విగ్రహములును వాని క్రింద ననపోతనాయని బిరుదములు సమగ్రముగఁ జిత్రింపఁబడి యున్నవి. కోటయొక్క యంత రాళమున రాచకొండయనుగ్రామమును దన్మధ్యమున రెండు కొండలు గలవు అందొకటి రాచకొండయనియు మఱి యొకటి నాగనాయనికొండ యనియు బిలువఁ బడుచున్నవి. రాచకొండ రాజువసించునది ఇందు రాజనివాసోచితములగు చిహ్నము లనేకములు నేఁటికిఁ గానవచ్చు చున్నవి. రాచ కొండపై శిలామయములును శత్రుజనాభేద్యములు నగు నాలుగు కోటలును నున్నతములగు బురుజులును దర్శనీయ ములై యలరారుచున్నవి. రెండవకొండయగు నాగనాయని కొండపైఁగూడ నొక దృఢతరమగు దుర్గము కలదు. నాగ నాయఁడను శూరవర్యుఁ డాదుర్గమునునాశ్రయించియుంటచే దానికా పేరు వచ్చెను. నాగనాయని చరిత్రము ముందుఁ బఠింప నవకాశము కలదు. అనపోతానాయని సోదరుఁడగు

మాదానాయకుఁడు దేవరకొండయను దుర్గమున నుండి యగ్రజుని యాజ్ఞానుసారముగ రాజ్యము పాలించుచుండెను. ఈయుభయ దుర్గములు 30 మైళ్ళదూరములో నుండెను. ఆ కాలమున నాంధ్రదేశములో ననపోతనాయుని యంతటి బలవంతుఁడగు రాజులేఁడు. ఢిల్లీ పాలించు నవాబుతక్క ననపోతనాయుని నెదుర్కొను రాజుమధ్యదేశమున లేఁడనుట సహజోక్తియే.

అగ్రజునకు సహాయముగ దేవర కొండ దుర్గము పరిపాలించుమాదానాయుని చరిత్రము పఠించుటయు మనకుఁ బ్రకృతము కాదు. మాధవ నాయకుఁడు పరిపాలించు దేవర కొండ దుర్గము సామాన్య మైనది కాదు. రాచకొండ దుర్గమును మించిన దనియె చెప్ప వచ్చును. దేవరకొండ దుర్గమున 3౬౦ బురుజులు ౭ రాజద్వారములు 3౨ దొడ్డి త్రోవలు కలవు. దుర్గమునఁ గొన్ని దేవాలయములు 3౨ పెద్ద బావులు కలవు. అనపోతనాయుని పరిపాలన కాలములో నీ దుర్గమును జూపల్లివారు, వేనేపల్లివారు, కటికినేనివారు, మునుగోటివారు, కుమ్మడపువారు, కొత్తవారు, మిర్యాలవారు, పానగంటివారు, కుగ్గిలపువారను తొమ్మిదిమంది వెలమనాయకులు సైన్యాధ్యక్షులై సంగ్రామ ధర్మముల నిర్వహించు చుండిరి. మాధవనాయకుఁడు మిగులత్యాగశీలుఁడై విక్రమ శాలియై యనేక ధర్మములు గావించి ప్రతి సంగ్రామమున నగ్రజునకు సాయపడి కృతకృత్యుఁ డయ్యెను.

మాధవనాయకుఁడు శ్రీశైలమున సోపానములు, గోపురమండప ప్రాకారములు గట్టించిన శ్రీశైలోత్తర ద్వారమున నొక మండపము నిర్మించెను. ఇతడు సర్వ విధముల ననపోతరాజునకు సమానుఁడనుట కీపద్య మాధారము కాఁగలదు.

సీ. "పరశురాముఁడు తండ్రి ♦ పగ సాధ్యముగఁ జేసి
తరతరము నృపుల ♦ తలలు నఱకె
సగరుండు తండ్రికై ♦ పగఁగొని రోషించి
తాలజంఘాదుల ♦ తలలు రాల్చెఁ
దఱిమి యశ్వత్థామ ♦ తండ్రికై యెంతయు
నల పాండుసైన్యంబు ♦ తలలు ద్రుంచె
మహిమీఁద సింగయ ♦ మాధవోర్వీశుఁడు
తండ్రికై రాజుల ♦ తలలుగోసెఁ

గీ. గాక యుబ్బింగి సంగరాం ♦ గణములందు
వైరివీరుల గెలువ నె ♦ వ్వాఁడు చాలుఁ
దనర భార్గవ సగరులు ♦ ద్రోణి రావు
మాధవుడుదక్క శూరులు ♦ మఱియుఁ గలరె.

ఆకాలమున మహారాష్ట్ర దేశములోని చాలభాగము, ఆంధ్ర దేశము లోని కొలఁది భాగమును తన యధీనము నందుంచుకొని అల్లాయుద్దీన్ షాహ యను మహమ్మదీయుఁడు కలుబరిగి ముఖ్యపట్టణముగ రాజ్యము పాలింపఁ దొడంగెను. విద్యా నగరమునకు, ననపోతనాయని రాజ్యమునకుఁ దన

రాజ్యము సరిహద్దులలో నుంటచేఁ గాలము గనిపెట్టి యూ రెండు రాజ్యములలోని దుర్గములను అల్లాఉద్దీను గొన్నింటిని స్వాధీనము గావించికొనెను. సరిహద్దులలోనుండి యూ మహమ్మదీయుఁడు గావించు దుర్నయము నంతయు విద్యానగరముఁ బరిపాలించుఁ బుక్కరాయలు, రాచకొండ పరిపాలించు ననపోతరాజు గ్రహించి సమీపముననున్న యవనుని మట్టుపెట్టుట కెంతయో యత్నించుచుండిరి. ఇంతలో అల్లాఉద్దీన్ పాహ క్రీ. శ. ౧౩౫౮ లో గతించెను. అతని రెండవ కుమారుఁడగు మహమ్మద్ పాహ పితృరాజ్యమునకు వచ్చెను. ఆనూతనుని పరిపాలనమున రాజ్యమం దశాంతి మెండయ్యెను. సేనానాయకులు రాజద్వేషముతో వర్తించు చుండిరి. ప్రజలుగూడ రాజుపై నసూయఁ జూపసాగిరి. ఈ స్థితిలో నాతని తల్లి మల్లికాజహాఁ విశేషముగ ద్రవ్యము సైన్యముఁ దీసికొని మక్కా మదీనాయాత్రలు గావించుటకై తురష్కదేశమున కేఁగెను. ఈ సందిగ్ధస్థితిఁ గనిపెట్టి బుక్కరాయలు, అనపోతనాయఁడు నైకమత్యము వహించి మహమ్మదీయ రాజ్యము నంతము నొందింప నిశ్చయించుకొని మహమ్మదుపాహ సంస్థానమునకుఁ జెరియొక రాయబారిని బంపుచు 'మీతండ్రి హరించిన మా యాంధ్రదేశములోని భాగములు మాకు వదలివేయ వలయును. లేకున్నచో మేమిరువురము మీ రాజ్యముపైకి సంగ్రామమునకు రానున్నార' మను సందేశమును దెలుపఁ బంపిరి.

రాయబారు లిరువురు కలుబరుగఁ జేరి మహమ్మదు షాహాను సందర్శించి తమ రాజన్యుల సందేశమంతయు నివేదించిరి. సందిగ్ధావస్థనున్న మహమ్మదుషా గా ఏమియు బ్రత్యుత్తరముఁ జెప్పఁజాలక 'యిదిగో అదిగో ప్రత్యుత్తరము నొసంగుదు' నని చాలకాలము గడపి రాజ్యమునం దశాంతి నెలకొల్పు నుద్యోగులఁ దొలఁగించి ప్రభుభక్తిపరాయణులును విశ్వాసవంతులు నగు నూతనోద్యోగుల కధికారపదవుల నొసంగి పౌరులపైఁ గ్రొత్తపన్నులు విధించి బొక్కసము క్రమక్రమముగా వృద్ధిగావించి సైనిక బలమును స్వల్పకాలములోనె మిగుల నభివృద్ధినొనికిఁ దెచ్చెను. వచనోపాయముతోఁ దనబలము సంగ్రామము నకుఁజాలినంత సమకూర్చికొని యాంధ్రులగు రాయబారులఁ జూచి 'మీరు స్వస్థానముల కేఁగవచ్చును. కొలఁదికాలము సైనికులతో మేము స్వయముగావచ్చి మీ రాజన్యులకుఁ బ్రత్యుత్తరము నొసంగెద' మని మహమ్మద్‌షాహా వారిని పంపివేసెను. 'పదునెనిమిది మాసములుంచికొని చెప్పవలసిన సంగతి యిదియా' యని యా నవాబుచు దెప్పి చేయునది లేక కలహాపు నంతయుఁ దమ రాజన్యుల కెఱింగించి సంగ్రామ ప్రయత్నములో నుంట మేలని వారిరువురు నిజ నివాసములకుఁ జేరిరి. అనపోతనాయఁడు మహమ్మదుషాహా దురంతము విని యాగ్రహించి సంగ్రామ ప్రయత్నములు చేయుచు బలముల నన్నింటి నోరంగల్లు దుర్గమునకుఁ

జేర్చెను. బుక్కరాయలు కొంత సైన్యమును ననపోతనాయని సహాయార్థమై యోరుగంటికి సకాలమునకుఁ బంపెను.

మహమ్మదుఖాను ఓరుగల్లు ముట్టడించుటకై యమితమగు సైన్యము నొసంగి సైన్యాధిపతియగు బహదూరు ఖానును బంపెను. దురాశయుఁడగు నాతఁడు గోలకొండ హద్దు జేసికొని మధ్యనున్న గ్రామము లన్నింటిని దోచుచు దురంతములు గావించుచు దేవాలయములను మత మందిరములను రూపుమాపుచుఁ గొలఁదికాలమునకె ఓరంగల్లు సమీపించెను. మహమ్మదీయుల బల మమితముగా నుండుటచేతను దమ సైనికులందఱు వ్యాధులచేఁ గృశించియుంట వలనను సంగ్రామము గావింప నశక్తుండై యామహమ్మదీయ వీరునితో ననపోతనాయఁడు సంధి కంగీకరించెను సంధి నియమముల ప్రకారము రావలసిన రొక్కమునంతయుఁ దీసికొని యవన నృపాలుఁడు గృహాభిముఖుఁడై తోవలఁ గొట్టుచు నమితోత్సాహమున నిజవాసంబునకేఁగి సులికకుఁ దన విజయవార్త నంతయు నెఱింగించి యుచితసత్కారముల నొందెను.

'దినము మంచిదైన యూరెల్ల దొంగిలు' మన్నట్లు మహమ్మదుషాహా మఱల నేకశిలానగరమును ముట్టడింపవలయు నని యుద్దేశించెను. ఇంతలోఁ గొందఱు మహమ్మదీయులు మహమ్మదుషాహా సమ్ముఖమున కేఁగి యనపోతనాయఁడు తమయొద్దఁ గొన్ని యశ్వములను గొని సరియగు వెల నొసంగక యవమానించె ననియుఁ బిర్యాదియుఁ గావించి

యవమాన దుఃఖమును వారింపుమనియు ననేక విధముల వేఁడుకొనిరి. మతావేశపరుఁడగు మహమ్మదుషాహ వారల కభయహస్త మొసంగి యాంధ్రరాజన్యుని బంధించితీరెదనని పకీరుల ముందు వీర ప్రతిజ్ఞఁ గావించెను. "మహమ్మదు సిరాజుద్దీన్" అను నొక భక్తుఁడు విజయము మనకుఁ గలిగి తీఱునని పది దినము లేకధాటిగ ప్రార్థనములు గావించి పదునొకండవ దినమున యుద్ధమునకేఁగ మహమ్మదుషాహను ప్రేరేపించెను. ఆ శుభముహూర్తమున మహమ్మదుషాహ సైయఫద్దీను గోరి యనువానికి రాజ్యము నొప్పగించి యమితమగు బలముతో ననపోతనాయని బ్రతిఘటింపఁ బయలువెడలి కొంతకాలమునకుఁ గళ్యాణపురముఁ జేరి యటఁ బ్రయాణాయాసమును దీర్చికొని సైన్యము నెక్కువగా వెంటఁగొనిపోయినఁ జాలకాల మగుటయేగాక వ్యయప్రయాసలు సైతము మిక్కుటముగ నగునని తలంచి వెంటవచ్చిన సైన్యములోఁ జాలభాగము వెనుకకుఁ బంపి నాలుగువేల మంది యాశ్వికులను పదివేలమంది సైనికులను మాత్రము వెంటఁగొని యాంధ్రనగర రాజమునకుఁ జేరెను. మహమ్మదుషాహ కొంచెము ముందుగ నలువురు భటులను బిల్చి ఓరుగల్లు ద్వారముకడ నిల్చి ద్వార రక్షకులను బ్రమత్తులఁ గావించి యేదియో వ్యవహారముఁ బెట్టుకొని యున్నచోఁ దా నాకస్మికముగ బలముతో వచ్చి ద్వారమును భేదింతునని చెప్పి పంపెను. నలువురు యవనులటులె యోరుగల్లు ద్వారము చెంతఁ జేరి తాము గుజ్జరపు బేరగాండ్ర

మనియు ననపోత భూపాలుని కొఱకుఁ గొన్ని యశ్వములను దూరదేశమునుండి కొనివచ్చితి మనియు భాషించుచుండఁగా ద్వారరక్షకు లా వార్తలు నిజములని విశ్వసించి యుచిత విధుల నొఱచి వారితోఁ బ్రసంగించుచుండిరి. ఇంతలో నాకస్మికముగా మహమ్మదీయసైన్యమువచ్చి ద్వారమును సమీపించి లోనఁ బ్రవేశించెను. ద్వారపాలకులులికిపడి ద్వారమును బంధింపఁ బ్రయత్నించిరి గాని దృఢతరములగు నాద్వారములు వేయుట యసాధ్య మయ్యెను. ప్రచ్ఛన్నముగ భాషింపుచున్న యానలుగురు యవనులు నిలువుటంగీలలో గుప్తముగనున్న కరవాలములఁ బెఱికి ద్వారపాలకుల వధించిరి. ఆ యదనున మహమ్మదుసాహా బలములనన్నింటిని ద్వారమునుండి పురములోనికిఁ గొనిపోయెను. స్వామిభక్తుఁడును విక్రమశాలియునగు (నాగనాయఁడు) నాగయ రుద్రదేవుఁడు వారల నెదిరించి పురద్వారము చెంత నడ్డగించి సమీపమునఁ గల బురుజు నాశ్రయించి స్థిరముగ నిలువఁబడెను. మహమ్మదీయు లాధీరుని దాటి కాఁగఁజాలక బురుజున కన్నిపైపుల మంటలబెట్టి ఈటెలతోఁ బైనున్న నాగయ రుద్రదేవుని క్రమ్మిరి. చాలసేపు ప్రతిపక్షుల దురంతములకుఁ బ్రతిక్రియఁ గావించి కావించి యలసి జాఱి యగ్నిహోత్రమునఁబడి యావీరుఁడు వీరమరణము నొందెను.

ఎంతయో ప్రయాసపడి యవనసైనికులు పురములోఁ బ్రవేశించిరి. ఆంధ్రవీరులు కోటగోడల మీఁదను బురుజుల

మీఁదను మేడలమీఁదను నిల్చి యవనదళములపై విచ్చలవిడిగ నాగ్నేయగుళికలఁ గ్రుమ్మరింపసాగిరి. పేరొందిన యాంధ్రవీరు లనేకులు కరవాలము లుభయహస్తములఁ గీలించి మాస్తుర బలములతోఁ దలపడి ఘోరసంగ్రామము గావించిరి. ఆనాఁడాంధ్రులు చూపిన యద్భుతవిక్రమమున కనపోతరా జాశ్చర్యము నొంది తానొక యున్నతాశ్వము నెక్కి సైనికుల కుచితధర్మము నెఱింగించుచుఁ బ్రతిపక్ష సైన్యముల నురుమాడించుచుండెను. ఆంధ్రులధాటి కాఁగలేక యవనసైన్యమంతయు రాతిపైఁబడిన గోళికాయలవలె తలకొక త్రోవను బాఱిపోయిరి. అనపోతనాయఁడు స్వయముగ మహమ్మదుషాహ నెదిరించి యాతనితోఁ జాలసేపు పోరాడెను. అనపోతనాయనిచే మరణముఁదప్పదని యాతఁడు నిశ్చయించుకొని ప్రాణముపై దీపిచే బాఱిపోయెను. ఆంధ్రసామ్రాజ్యమునకు విజయార్థ మురుదెంచి పరాభవము గడించినందులకు గుర్తుగ మహమ్మదుషాహ శరీరముపై ననపోతరాజన్యుఁడు రెండుమూఁడు బలమైనగాయములు చేసి పాఱిపోవువానిని వధించుట మగఁటిమి కాదని వెనుకకుమరలెను. మహమ్మదుషాహ చావఁగా మిగిలిన పదునైదు వందల సైనికులతోఁ దల ప్రాణముఁతోఁకబట్టగా గులుబరగపురమునకుఁ బరాభవ రూపమగు నభాగ్యదేవతతోఁ గూడఁ బ్రవేశించెను.

చెప్పరాని పరాభవముతోఁ గులుబరగఁ జేరియుమహమ్మదుషాహ మఱల నాంధ్రనగరమును ముట్టడింప బలంబుల

నాయితము చేయుచుండెను. కలుబరగ బహమనీవంశము నిర్మూలము గావింపకున్న నేసమయమున నేయపాయము కలుగునో యని యనపోతనాయఁడు చాలతడవు విచారించి ఢిల్లీ చక్రవర్తిగానున్న ఫిరోజీషాహకడ కొక రాయబారము పంపెను. రాయబారులు ఢిల్లీనగరమునకేఁగి ఫిరోజిషాహాను దర్శించి బహమనీరాజ్యము నంతమొందించి కలబరగ ఢిల్లీలోఁ గలుపుకొందురేని యనపోతభూపాలుఁడు మీకు సర్వబలములతో సహాయము రానున్నా" డనియు లేక మీ రుచితబలములఁ బంపుదురేని తనబలములతోఁగూడ ననపోతభూపాలుఁడు సంగరకార్యము నిర్వహించు' ననియు విన్నవించిరి. నవాబపుడు కుటుంబకలహములలో మగ్నుఁడై యుంటచేఁ గర్తవ్యశూన్యుఁడై రాయబారులకుఁ బ్రత్యుత్తరము నొసంగక ప్రకృతము తానా యుభయమార్గముల నంగీకరింపఁజాలఁడనియుఁ బరులకు సహాయముఁ గావింపఁ దగినంతబలము తనచెంత లేదనియుఁ దమ రాజులతోఁ దెలుపుమని మాత్రము చెప్పెను. రాయబారులు నిరుత్సాహముతో నాంధ్రనగరమునకేఁగి జరిగినయంశము నంతయు ననపోతభూపాలున కెఱింగించిరి.

అనపోతనాయఁడు ఢిల్లీనవాబుతో మంత్రాంగముల చేయుచున్న సంగతి గూఢచారులవలన మహమ్మదుషాహ యాలకించి కోపము నొందినవాఁడై యనపోతనాయని రాజ్యచ్యుతుని గావించుటయో యతనిచే నంతరించుటయో

కర్తవ్యమని యమితబల సమన్వితుండై యేకశిలానగరము నకు దాడివెడల యత్నించి తన యావద్బలమును రెండుగా విభజించి యందొక భాగమును "అజీము హుమాయూన్" అనువాని యాధిపత్యముతో విదర్భదేశమును ముట్టడింపం బంపి మిగిలిన సగము బలమునకు సరదరుఖానుని యధ్యక్షుని గావించి యాతనివెంటనే తాను స్వయముగా నోరుగంటికిం బయనమయ్యెను. ఈసమయమున మునుపటివలెనే సయఫీ యుద్దీనుగోరియను సైన్యాదికముల స్వల్పముగా నుంచుకొని కలుబరగ దుర్గముం గాపాడుచుండెను. మహమ్మదీయబలము కొంతకాలమునకు ఒరంగల్లు చేరెను.

యవనబలము లాకస్మికముగ నోరుగల్లు ప్రవేశించు వఱకచట తగినంతమంది సైనికులు లేకుండిరి. ఒకపద్మ నాయక వీరుఁడు మాత్రము ద్వారమును గొలఁదిబలముతో గాచుకొనియుండెను. సైనికులందఱు ననపోతనాయని వెంటఁ గొండవీటిరెడ్డి రాజులఁ బ్రతిఘటించుటకై ధరణికోట ప్రాంతముల కేఁగియుండిరి. మహమ్మదీయుల స్వల్పబలముతో నున్న యేకశిలానగరము నవలీలభేదించి యేయాటంకము లేకుండ లోనఁ బ్రవేశించిరి. మహమ్మదీయులు రాజ్యమునఁ బ్రవేశించి యనేక దురంతములఁ గావించిరి. వేగులవా రీయుదంతము నంతయు ధరణికోటకేఁగి యనపోతనాయని కెఱింగించిరి. వెంటనే యనపోతనాయఁడులికిపడి రెడ్డివారితో నెటులో సంధిగావించుకొని యేకశిలానగరము ప్రవేశించెను.

మహమ్మదీయ సైన్యము విజయ సూచకముగాఁ గోటలో గుడారములో విడిసియుండిరి. ప్రతిఘటించినచో విజయ మసాధ్యమని సంగరమర్మజ్ఞుఁడగు ననపోతనాయునికి స్ఫురించెను. అదిగాక రెడ్డివారితోఁ జాలకాల మెడతెగకుండఁ బోరాడుటచే నాంధ్రసైన్యమంతయు భిన్నభిన్నమైయుండెను. మహమ్మదీయ బలమంతయుఁ జెక్కు చెదరక కోటలో స్థిరవాసము నేర్పఱచుకొని యేకశిలానగర రాజ్యమును మ్రింగివేయ వలయునని బయలుపందిరులు వేయుచుండెను. దైవము కూడ వారల పక్షముననె యున్నట్టుల ననపోతనాయుని కశుభసూచకము లనేకములు గోచరించెను.

పుట్టినదాదిగ ననపోతరా జపజయము నొందినవాఁడు కాఁడు. ఆకాలమునఁ గల యాంధ్రరాజన్యులలో నాతఁడె పైచేయిగ నుండెను. అనపోతనాయఁ డొక సేనానాయకుని కుమారుఁడను నంశము మాపాఠకులు మఱచియుండరు. తన బాహుబలము, శక్తిసామర్థ్యములు, బలసాహసములు వ్యయముగావించి యాతఁడు నిరాటంకముగ నాంధ్రదేశములోని చాలభాగమును తన ఛత్రచ్ఛాయక్రిందకుఁ జేర్చికొనెను. ఇుక్కువోని పరాక్రమముగల యనపోతరాజన్యుఁడు తనసైన్యమునకు విచారించి కొందఱు రాయబారులను మహమ్మదుషాహా యొద్దకుఁబంపెను. అనపోతనాయఁడు రాయబారములకు వచ్చినదెచాలునని మహమ్మదుషాహా సంతోషించి తనదుర్బలస్థితిఁ దలంచుకొని గోలకొండ

ప్రాంతముల నొసంగినచో వెనుక కేగెదనని వర్తమాన మంపెను. కాలపరిస్థితులను గాఢముగ యోజించి చేయునది లేక కట్టకడ కనపోతభూపాలుఁడు కొంత ద్రవ్యము, గోలకొండదుర్గము, దానికి సంబంధించిన గ్రామములు మహమ్మదుషాహ కొసంగ నంగీకరించెను. మధ్యవర్తులు చెప్పిన సరిహద్దులు వెంటనే యేర్పాటుచేసికొని సంధిరూపకముగ నొసంగిన యపరిమిత ధనమునుగొని గోలకొండ రాజ్యముతోఁ దృప్తిపడి మహమ్మదుషాహ గృహముచేరెను. అనపోతనాయఁడు తన జీవితకాలములో నొందిన పరాజయ మిదియొకటియె యని చెప్పవచ్చును. అనపోతనాయని విక్రమజీవితము వెల్లడించు పద్యములుకొన్ని యాంధ్రజనులు పఠించుచున్నారు. చరిత్రజిజ్ఞాసువుల యభిరుచి నుద్దేశించి యాపద్యములలో ముఖ్యములగు వానిని గొన్నింటి నీక్రింద నుదాహరించి యీ శూరవర్యుని విక్రమజీవిత గ్రంథము ముగించు చున్నారము.

ఉ. ఆలములోన సింగవసుధాధిప నందనుఁ డన్నపోతభూ
పాలకమౌళి కోడి యనిఁ జారిన వైరుల నాలభంగినే
తోలునుగాని చంపఁడఁట దోసమటంచును నౌర రాయగో
పాలున కుర్విలోనఁ బశువర్గముఁ గాచుట సాజమేకదా!

మ చిరకాల వ్రతశీలుఁడై నరుఁడు కాశీతీర్థ నిర్మగ్నుఁడై
స్థిగలీలన్ వృషభంబునెక్కి రజతాద్రిం జెందిముక్కంటియా
టకుదే సింగయ యన్నపోత విభుభాహా ఖడ్గనిర్మగ్నుఁడై
యరివీరుండు గజంబునెక్కి సురరాజౌ టద్భుతంబెన్నఁగన్.